RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

17 వ వసంతంలోకి దిగ్విజయంగా

అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను..

తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణపత్రిక" కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 8919586239

కరీంనగర్ | సంపుటి : 17 | సంచిక : 32 | ఎడిటర్ : బి. వెంకటేశం | ఆదివారం, మే,18, 2025 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-



అల్బేనియా దేశాధినేత స్వాగతానికి..

## ఇటలీ ప్రధాని ఫిదా

ఢిల్లీ,: ఐరోపా రాజకీయ కమ్యూనిటీ సదస్సు అల్బేనియా రాజధాని టిరానాలో జరిగింది. ఈ సమావేశానికి యూరోపియన్ యూనియన్ దేశాల నేతలు హాజరయ్యారు. ఈ క్రమంలో ఓ ఆసక్తికరమైన సంఘటన చోటుచేసుకుంది. ఈ సదస్సుకు విచ్చేసిన ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీకి అల్బేనియా దేశాధినేత ఎడీ రమా మోకాలిపై కూర్చుని ఆహ్వానించారు. మెలోనీ కారు దిగి వస్తుంటే ఎడీ మోకాలిపై కూర్చుని చేతులు జోడించి నమస్కారం చెబుతూ స్వాగతం పలికారు. ఈ ఆత్మీయ ఆహ్వానానికి మెలోనీ ఫిదా అయ్యారు. ప్రస్తుతం వీరి వీడియో నెట్టింట తెగ చక్కర్లు కొట్టింది.కాగా ఈ ఏడాది జనవరిలో మెలోనీ పుట్టినరోజు నాడు ఓ సదస్సులో కలిసిన ఎడీ.. ఆమెకు మోకాలిపై కూర్చుని స్కార్ఫ్‌ను కానుకగా ఇచ్చి ఆమెకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన సంగతి తెలిసిందే.



ఆర్థిక క్రమ శిక్షణ ఆడబిడ్డల

# స్వంతం...

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్, మే,17, తెలంగాణ పత్రిక: దేశంలో రూ.16 లక్షల కోట్లు కార్పొరేట్ కంపెనీలకు అప్పు ఇస్తే ఎగ్గొట్టి దేశం విడిచి వెళ్లారని, కానీ ఆడబిడ్డలకు అప్పు ఇస్తే.. ఒక్క రూపాయి ఎగ్గొట్టకుండా వడ్డీతో సహా చెల్లిస్తున్నారని అన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ఆర్థిక క్రమశిక్షణ తమ ఆడబిడ్డల సొంతం అని అన్నారు. ఫిల్మ్ నగర్ లోని జెఆర్సీ కన్వెన్షన్ సెంటర్ లో ఇవాళ జరిగిన వి హబ్ విమెన్? యాక్సిలరేషన్ ప్రోగ్రాంలో ముఖ్యమంత్రి పాల్గొని ప్రసంగించారు. ఇప్పటికే వెయ్యి మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి వ్యాపారాన్ని మహిళలకు అప్పగిం చామని అంటూ వారు సమర్ధవంతంగా నిర్వహిస్తే అవసర మైతే మరో వెయ్యి మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి వ్యాపారాన్ని అందించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు.



ఆపరేషన్ సిందూర్ ను లాడెన్ ఉదంతంతో పోల్చిన

## ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్

- ఆపరేషన్ సిందూర్‌పై ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్ సంచలన వ్యాఖ్యలు
- ఉగ్రవాదంపై భారత్ చేపట్టిన అత్యంత సునిశితమైన దాడిగా వెల్లడి
- ఉగ్ర స్థావరాలే లక్ష్యంగా కచ్చితమైన దాడులని స్పష్టం

ఢిల్లీ,:పహల్గామ్‌లో ఇటీవల జరిగిన ఘోర ఉగ్రదాడి అనంతరం భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'పై ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఉగ్రవాదంపై భారత్ జరిపిన అత్యంత తీవ్రతతో కూడిన, కచ్చితమైన సరిహద్దు దాడి ఇదని ఆయన అభివర్ణించారు. ఈ ఆపరేషన్‌ను, అమెరికా దళాలు అల్ ఖైదా అధినేత ఒసామా బిన్ లాడెన్‌ను మట్టుబెట్టిన ఘటనతో పోల్చారు. ఉగ్రవాద నిర్మూలనలో భారత్ ఒక కొత్త ప్రపంచ ప్రమాణాన్ని నెలకొల్పిందని ఉద్ఘాటించారు.



అమెరికా సుప్రీంకోర్టు తీర్పును

## ఖండించిన ట్రంప్..!

వాషింగ్టన్: వెనెజులా నుంచి అమెరికా కు వలసొచ్చిన వారి బహిష్కరణకు సంబంధించిన కేసులో అక్కడి సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఖండించారు. దేశంలో అక్రమంగా ఉంటున్న వెనెజులా గ్యాంగ్‌ను బహిష్కరించడం కోసం ట్రంప్ చేస్తున్న ప్రయత్నాలకు సుప్రీంకోర్టు అడ్డుతగలడంపై ఆయన తీవ్రంగా స్పందించారు. ఈ మేరకు ఆయన తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ట్రూత్ సోషల్ ' వేదికగా ఒక పోస్టు పెట్టారు. 'మన దేశంలోకి అక్రమంగా వచ్చిన వాళ్లను బలవంతంగా పంపడాన్ని అనుమతించబోమని సుప్రీంకోర్టు ఇప్పుడే తీర్పు చెప్పింది. వలసొచ్చిన వాళ్లలో అనేకమంది హంతకులు, మాదకద్రవ్యాల వ్యాపారులు, నేరస్థులు ఉన్నారు. సుప్రీం తీర్పు నేపథ్యంలో వారిని చట్టబద్ధంగా దేశం నుంచి పంపించేందుకు చాలా సంవత్సరాలు పడుతుంది. ఈలోగా వాళ్లు దేశంలో అనేక నేరాలకు పాల్పడుతారు. ఇది అమెరికన్లకు హాని చేస్తుంది. కోర్టు తీర్పు మరింత మంది నేరస్థులు మన దేశంలోకి అక్రమంగా ప్రవేశించడాన్ని ప్రోత్సహిస్తుంది.

ఆర్టీసీ బస్సులో ప్రయాణించిన

## మంత్రి పొన్నం, మేయర్ విజయలక్ష్మి



- పంజాగుట్ట నుంచి లక్డీకాపూల్ వరకు ప్రయాణించిన మంత్రి, మేయర్
- సాధారణ ప్రయాణికుల మాదిరే టికెట్ తీసుకుని ప్రయాణం
- మహిళా ప్రయాణికులతో ఆత్మీయంగా మాట్లాడిన నేతలు

హైదరాబాద్, మే,17, తెలంగాణ పత్రిక: హైదరాబాద్ నగరం లో ప్రజలతో నేరుగా మమేకమై, వారి అభిప్రాయాలు తెలుసుకునేందుకు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వినూత్న రీతిలో ఆర్టీసీ సిటీ బస్సులో ప్రయాణించారు. ఈ కార్యక్ర మంలో ఆయనతో పాటు నగర మే యర్ గద్వాల విజయలక్ష్మి, రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్ కూడా పాల్గొన్నారు. సాధారణ ప్రయా ణికుల్లాగే టికెట్ తీసుకుని పంజాగుట్ట నుంచి లక్డీకాపూల్ వరకు వారు బస్సు లో ప్రయాణించారు. ఈ ప్రయాణం లో మంత్రి పొన్నం ప్రభాకర్, ఇతర నేతలు బస్సులోని ప్రయాణికులతో, ముఖ్యంగా మహిళలతో ఆత్మీయంగా మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠా త్మకంగా అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు అందిస్తు న్న ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం గురించి ప్రస్తావించారు. ఉద్యోగాలకు వెళ్లే మహిళలు, ఇతర అవసరాల కోసం ప్రయాణించే వారు ఈ పథకం ద్వారా ఎంతో లబ్ధి పొందుతున్నారని మంత్రి గుర్తుచేశారు. ఈ పథకం వల్ల తమకు ప్రతినెలా గణనీయంగా డబ్బు ఆదా అవుతోందని, ఇది తమ కుటుంబ ఆర్థిక పరిస్థితులకు ఎంతగానో ఉపయోగపడుతోందని పలువురు మహిళలు మంత్రికి వివరించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా తమ ప్రభుత్వం మహిళా సంక్షేమానికి పెద్ద పీట వేస్తోందని మంత్రి ఈ సంద ర్భంగా ప్రయాణికులకు తెలిపారు.



బ్రిటిష్ పార్లమెంట్ హౌస్‌లో ప్రపంచ కల్చరల్ డైవర్సీటీ

## దినోత్సవ వేడుకలు

లండన్ : ప్రపంచ సాంస్కృతిక వైవిధ్య దినోత్సవం సందర్బంగా లండన్ పార్లమెంట్ హాలులో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు.. రోహాంప్టన్ విశ్వవిద్యాలయానికి ఛాన్సలర్‌గా ఉన్న బారో నెస్ వర్మ ఆధ్వర్యంలో హౌస్ ఆఫ్ లార్డ్స్‌లో ఈ వేడుకలు జరిపారు.. ఈ కార్యక్రమానికి చిలీ, బెలిజ్, జపాన్ దేశాలకు చెందిన దౌత్యవేత్త లు, హైకమిషనర్లు హాజరయ్యారు., ఈ సందర్బంగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. భారతీయ కళారూపాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా తెలుగు మూలానికి చెందిన యువ కళాకారులు ప్రార్థన నృత్యం, మోహినీఅట్టం, కరగట్టం, మిథిలా, జిజియా నృత్యం, గోవా సాంగ్స్ తో అలరించారు..




ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్ పోలీసులను చూస్తే

## గర్వంగా ఉంది

హైదరాబాద్, మే,17, తెలంగాణ పత్రిక: హైదరాబాద్ పోలీసులకు అంతర్జాతీయస్థాయిలో గుర్తింపు లభించడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. మాదక ద్రవ్యాల నియంత్రణలో తెలంగాణ పోలీస్ నెంబర్‌లో నిలవడం గర్వంగా ఉందన్నారు. డ్రగ్‌ఫ్రీ తెలంగాణ కోసం తన కలలను సాకారం చేస్తున్న పోలీసులకు ఎప్పుడు మద్దతుగా ఉంటానని స్పష్టం చేశారు. ఈ మేరకు సోషల్ మీడియాలో ఎక్స్‌లో ముఖ్యమంత్రి రేవంత్ పోస్ట్ చేశారు. రేవంత్ ట్వీట్ ఇదే..:వివిధ రంగాల్లో ప్రపంచానికి తెలంగాణ రోల్ మోడల్ గాఉండాలన్నది నా ఆకాంక్ష. మాదకద్రవ్యాల నియంత్రణలో 138 దేశాలతో పోటీ పడి ఈ రోజు తెలంగాణ పోలీస్ ప్రపంచంలో నెంబర్ వన్ స్థానాన్ని సాధించడం గర్వంగా ఉంది.



నేడు జేఈఈ అడ్వాన్స్‌డ్

## పరీక్ష

వాచ్‌లు, హ్యాండ్‌బ్యాగ్‌లు, పర్సులపై నిషేధం

హైదరాబాద్, మే,17, తెలంగాణ పత్రిక: ఐఐటీల్లో ప్రవేశాలకు నిర్వహించే జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్ష నేడు ఆదివారం నిర్వహించనున్నారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) ఆధ్వర్యంలో జాతీయ స్థాయిలో నిర్వహించే ఈ పరీక్షకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పేపర్–1, మధ్యాహ్నం 2:30 గంటల నుంచి సాయంత్రం 5:30 గంటల వరకు పేపర్–2 పరీక్ష నిర్వ హించనున్నారు. ఈ పరీక్షకు డిజిట ల్ వాచ్‌లే కాకుండా అనలాగ్ వాచ్ లు, హ్యాండ్‌బ్యాగ్‌లు, పర్సులను కూడా అనుమతించరు. విద్యార్థులు చెప్పులు, శాండిల్స్ మాత్రమే ధరిం చాలి. ఉంగరాలు, చెవిపోగులు, ముక్కుపుల్లలు, చైన్లు, నెక్లెస్‌లు, పెండెంట్‌లు, బ్యాడ్జీలు, హెయిర్ పిన్నులను ధరించొద్దు. విద్యార్థులు అడ్మిట్‌కార్డుతోపాటు ఒరిజినల్ ఐడీ ప్రూఫ్‌ను వెంట తీసుకెళ్లాలి.



గూఢచారుల

## గుట్టురట్టు..

యూట్యూబర్ జ్యోతి సహా పాక్‌కు సమాచారం చేరవేస్తున్న ఆరుగురు భారతీయులు అరెస్ట్

ఢిల్లీ,: పహల్గాం ఉగ్రదాడితో అధికారులు అప్రమత్తమయ్యారు. జమ్ము కశ్మీర్ సహా సరిహద్దు రాష్ట్రాల్లో ఉగ్రవాదుల కోసం వేట కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో కీలక సమాచారాన్ని పాక్ అధికారులతో పంచుకుంటున్న హర్యానాకు చెందిన ఓ యూట్యూబర్ సహా ఆరుగురు భారతీయుల్ని అధికారులు తాజాగా అరెస్ట్ చేశారు. పాకిస్థాన్‌కు సున్నితమైన సమాచారాన్ని చేరవేస్తున్నారన్న ఆరోపణలతో హర్యానాకు చెందిన ట్రావెల్ వ్లాగర్ జ్యోతి మల్హోత్రా సహా ఆరుగురు భారతీయులను అరెస్ట్ చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ నెట్ వర్క్ హర్యానా, పంజాబ్ అంతటా విస్తరించినట్లు గుర్తించారు.




2017 నాటి కేసు.. మంత్రి శ్రీధర్ బాబుపై

## కేసు కొట్టివేత

- కాళేశ్వరం భూ సేకరణ వివాదం కేసులో మంత్రి శ్రీధర్‌బాబుకు ఊరట
- శ్రీధర్‌బాబు సహా 13 మందిపై నమోదైన కేసును కొట్టివేసిన నాంపల్లి కోర్టు

హైదరాబాద్, మే,17, తెలంగాణ పత్రిక:తెలంగాణ రాష్ట్ర మంత్రి శ్రీధర్‌బాబుకు కాళేశ్వరం ప్రాజెక్టు భూసేకరణకు సంబంధించిన వివాదంలో నాంపల్లి కోర్టులో ఊరట లభించింది. ఆయనతో పాటు మరో 12 మంది కాంగ్రెస్ నాయకులపై 2017లో నమోదైన కేసును న్యాయస్థానం కొట్టివేసింది. ఈ తీర్పు వెలువడిన అనంతరం మంత్రి శ్రీధర్‌బాబు మీడియాతో మాట్లాడుతూ, ఇది రైతుల విజయమని, చివరికి న్యాయమే గెలిచిందని సంతోషం వ్యక్తం చేశారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే విద్యార్థులకు స్కాలర్షిప్ ఇవ్వాలి

### -బిజెవైఎం నాయకులు బన్నే శివమోడీ



ఇబ్రహీంపట్నం మే 17 (తెలంగాణ పత్రిక):-కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 2 సంవత్సరాలు కావొస్తున్న ఇప్పటివరకు విద్యార్థులకు స్కాలర్షిప్ లు ఇవ్వలేదు అని బిజెవైఎం నాయకులు బన్నే శివమోడీ అన్నారు. ఈ సంధర్భంగా శివ మోడీ మాట్లాడుతూ గత ప్రభుత్వం కూడ విద్యార్థులకు స్కాలర్షిప్ లు ఇవ్వకుండా విద్యార్థులను ఇబ్బందులు పెట్టిందని ఈ ప్రభుత్వం కూడ ఇప్పటివరకు స్కాలర్షిప్ లు రాక విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు. వెంటనే విద్యార్థులకు స్కాలర్షిప్ లు ఇవ్వకుంటే రానున్న రోజుల్లో బి జె వై ఎం ఆధ్వర్యంలో విద్యార్థుల కోసం ఎం చేయడానికైనా వెనుకాడబోమని బన్నే శివ మోడీ అన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



ఇబ్రహీంపట్నం మే 17 (తెలంగాణ పత్రిక):-ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని పోల్కంపల్లి గ్రామానికి చెందిన పంది అజయ్ కి టీపీసీసీ సభ్యులు,ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి సహకారంతో తెలంగాణ రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సిఫార్సుతో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును శనివారం లబ్ధిదారుడికి 23000/- రూపాయల చెక్కును అందజేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో ధనరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంపెల్లి రాముకు నివాళు లర్పించిన ఎమ్మెల్యే మట్టా



తల్లాడ, మే 17 (తెలంగాణ పత్రిక):తల్లాడ మండలం, నారాయణపురం గ్రామ మాజీ ఎంపీపీ కీ.శే లు కాంపెల్లి రాము కొన్ని నెలలు క్రితం కరెంట్ షాక్ తో మృతి చెందగా విద్యుత్ శాఖ వారి సహకారం తో శనివారం మృతుని కుటుంబ సభ్యులకు 5 లక్షలు రూపాయలు విలువ గల చెక్కును సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, ఎలక్ట్రికల్ డిఈ రాములు నాయక్ అందజేశారు. ఈ సందర్భంగా రాము చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమం లో తల్లాడ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్, కల్లూరు ఎఎంసి చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, తల్లాడ మండలం, నారాయణ పురం గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు..

## ఉప్పల్ మిని శిల్పారామం లో ఆకట్టుకున్న పేరని నృత్యం,




మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మే 17 ( తెలంగాణ పత్రిక):ఉప్పల్ మినీ శిల్పారామం లో సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం శ్రీ చంద్ర కళా నిలయం పేరిణి ఆంధ్ర నాట్యం గురువు సంతోష్ పెరుమాండ్ల వారి శిష్య బృందం చే ప్రదర్శింప చేసారు. శ్లోకం, పుష్పాంజలి, దేవి కైవారం, నారాయణతే నమో, నమో, మూషిక వాహన, ఇదిగో భద్రాద్రి , తిల్లాన, మహా గణపతిమ్, కొండలలో నెలకొన్న, సంధ్య తాండవం, ముద్దుగారే యశోద, సాహిత్య పల్లవి, దశావతరములు అంశాలను కృతిక రెడ్డి, మనోజ్ఞ, వైష్ణవి, అక్షర, ప్రవస్తి,సంజన, హరిణి, మధుప్రియ, రశ్మిత, దీక్షిత్ , అమృతవల్లి, నందిత, భువన, గ్రీష్మ శ్రీ, అమూల్య, సుహాని మొదలైన వారు %ళి%ప్రదర్శించి మెప్పించారు.




## మద్యం సేవించి వాహనాలు

# నడిపితే జరిమాన, జైలు తప్పదు

### - ప్రమాదాల నివారణే లక్ష్యంగా ప్రతి రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు. - మద్యం సేవించి వాహనం నడిపి కేసులు నమోదు. - డ్రైవింగ్ లైసెన్స్ రద్దుకు సిపార్సు. - జిల్లా ఎస్పీ డివి శ్రీనివాస రావు



కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక):జిల్లా వ్యాప్తంగా గడిచిన నాలుగు నెలల్లో జిల్లాలోని పోలీస్ స్టేషన్ లలో మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన 1785 మంది పై కేసులు నమోదు, వారి కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించి కోర్ట్ ద్వారా 646 మందికి, మొత్తం గా 9,33,331 రూపాయల జరిమానాలు విధించడం జరిగిందనీ జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఇంకా 1139 కేసులు పెండింగ్ లో ఉన్నవి. మద్యం సేవించి వాహనం నడిపి ప్రమాదాలకు కారణం అయితే అట్టి వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని, జిల్లాలో ప్రతి పోలీస్ స్టేషన్ పరి ధిలో ప్రతి రోజూ డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లు, వాహన తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని, తరచు డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తూ పట్టుబడిన వ్యక్తుల యొక్క డ్రైవింగ్ లైసెన్స్ తీసుకొని ఆ యొక్క లైసెన్స్ రద్దుకు సంబంధిత రవాణా శాఖ అధికారులకు సిఫారసు చేయడం జరుగుతుందన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా క్రమం తప్పకుండా డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలను నిర్వహించడంతో పాటు, ట్రాఫిక్ నిబంధనలు,రోడ్డు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అలాగే మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుపడితే వారి తల్లిదండ్రులకు బాధ్యత వహించాలని హెచ్చరించారు. వాహనదారులు,రోడ్డు నియమాలు పాటిస్తూ పోలీస్ వారికి సహకరించాలని కోరారు. తాగి వాహనాలు నడపవద్దని తద్వారా జరిగే ప్రమాదాలను కుటుంబ ఆర్థిక పరిస్థితులు చితికిపోయే అంశాలపై పోలీస్ శాఖ వారు కౌన్సిలింగ్ ద్వారా వివరించడం జరుగుతుంది. పట్టుబడిన వారిని వారి కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహిస్తూ కోర్టులో హాజరు చేయడం జరుగుతుంది. మద్యం సేవించి మొదటిసారి పట్టుబడిన రెండవసారి పట్టుబడిన మద్యం మోతాదులను బట్టి తప్పనిసరిగా శిక్షలు విధించబడతాయి. ట్రాఫిక్ నియంత్రణపైన,మద్యం తాగి వాహనాలు నడిపేవారిపైన కఠినంగా వ్యవహరించడమే కాకుండా వారికి నిరంతరం కౌన్సిలింగ్‌లు ఇవ్వడం, సూచనలు చేయడం అంతే కాక పాఠశాలలకు, కళాశాలలకువిద్యార్థులతో మమేకమై పాటించాల్సిన నియమాలు వివరించడం వంటి కార్యక్రమాలు జిల్లా పోలీస్ శాఖ చేపట్టడం జరుగుతుందన్నారు.

## పలుగడ్డ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సం చేసిన మాజీ జెడ్పిటిసి తీగల తిరుమల గౌడ్ మండల అధ్యక్షులు అనంతరెడ్డి...



మే 17. కామారెడ్డి జిల్లా న్యూస్: కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలో పలుగడ్డ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నమని నరేష్ ప్రవీణ్ లు తెలిపారు. క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవం దోమకొండ మాజీ జడ్పిటిసి తీగల తిరుమల గౌడ్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు అనంతరెడ్డి ప్రధాన కార్యదర్శి అబ్రబోయిన స్వామి మాజీ ఎంపీటీసీ నల్లపు శ్రీనివాస్ డైరెక్టర్ గోపాల్ రెడ్డి నిమ్మ బాల్రాజ్ చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేశారు. క్రికెట్ టోర్నమెంట్ తీగల తిరుమల్ గౌడ్ అనంతరెడ్డి శ్రీనివాస్, స్వామి బ్యాటింగ్ చేశారు. మాట్లాడుతూ టోర్నమెంట్ మండలంలో ఉన్న యువకులకు మాత్రమే వర్తించునని తెలిపారు . ఇట్టి మొదటి బహుమతి 5555/- రెండో బహుమతి 3333/- ప్రైజ్ డిస్ట్రిబ్యూషన్ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అబ్రబోయిన సిద్ధ రాములు మర్రి శేఖర్ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మదన్ మోహన్

# ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు



కామారెడ్డి ,మే 17 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గం లింగంపేట్ మండల కేంద్రంలోని గల భయంపల్లి గ్రామానికి చెందిన తాజా మాజీ సర్పంచ్ పచ్చింటి. సాయిలు, చింతల సాయిలు, గుట్టమీద సాయిలు ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు కాంగ్రెస్ పార్టీ కండువ కప్పి పార్టీలోకి స్వాగతించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా ఎల్లారెడ్డి నియోజకవర్గంలో జరగని అభివృద్ధి మదన్ మోహన్ గారు గెలిచిన 16 నెలల్లో చేసి చూపించారు అని అన్నారు. గ్రామంలో ప్రభుత్వ పథకాలు, సీసీ రోడ్లు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వంటి ఎన్నో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. ప్రభుత్వ అధికారులు ప్రజల ఇంటికి వచ్చి సమస్యలు తీరుస్తున్నారు. ఈ అభివృద్ధికి ఆకర్షితులై ఎమ్మెల్యే మదన్ మోహన్ గారు చేస్తున్న అభివృద్ధిలో భాగం అవ్వాలని కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో లింగంపేట మండల కాంగ్రెస్ అధ్యక్షులు, మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## రాయికోడ్ ఎంఈఓ బాధ్యతలు

# స్వీకరణ టి మానేయ బాధ్యతలు




తెలంగాణ పత్రిక ప్రతినిధి బాబురావు మే 17 రాయికోడ్ మండలంలో నూతన మండల విద్యాశాఖ అధికారి ఎంఈఓ టి. మానేయ బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమం రాయికోడు మండలంలోని విద్యాశాఖ కార్యాలయంలో అట్టహాసంగా జరిగింది. టి మానయ్య జడ్.పి. హెచ్.ఎస్ సింగ్తం యొక్క జిహెచ్ఎం గా, ఉంటూ, తాత్కాలిక పేస్ ఏర్పాటలో భాగంగా ఎంఈఓ బాధ్యతలను చేపట్టారు. ఈ బాధ్యతల స్వీకరణ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ కర్చల్ జిహెచ్ఎం నర్సింలు, జడ్.పి. హెచ్.ఎస్ రాయికోడు హెచ్ఎం, ఖైరతా అలీ, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం శ్రీనివాస్, ఉపాధ్యాయులు నర్సింలు, మరియు జనార్ధన్, ఎంఆర్పి సిబ్బంది మోహన్, కంప్యూటర్ ఆపరేటర్ అనిల్ హాజర్రై, నూతన ఎం ఈ ఓ కి శుభాకాంక్షలు తెలిపారు . ఈ సందర్భంగా టీ మానేయ మాట్లాడుతూ, రాయకోడు మండలం లో విద్యా ప్రమాణాలను మరింత ఉన్నంతగా నిలపడానికి, విద్యార్థుల అభ్యాసన ఫలితాలను మెరుగుపరచడానికి మరియు విద్యా కార్యక్రమాల సువార్తమంతమైన అమలకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యాశాఖ సిబ్బంది నూతన ఎంఈఓ నాయకత్వంలో మండల విద్యా వ్యవస్థ మరింత పటిష్టంగా ముందుకు సాగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. విద్యాశాఖ కార్యాలయం సంగారెడ్డి జిల్లా.

## వ్యవసాయ వ్యర్థాలను తిరిగి నేలకు చేర్చడమే ఉత్తమమైన పద్ధతి - కంచం అనీల్





కమలాపూర్ తెలంగాణ పత్రిక ప్రతినిధి (మే 17)బీసీఐ నవ క్రాంతి ఆధ్వర్యం లో కమలాపూర్ మండలం, పంగిడిపల్లి గ్రామంలో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా క్షేత్ర సహాయకులు కంచం అనీల్ కుమార్ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ పంట చేతికి రాగానే రైతులు మరో పంట సాగు చేసే పనుల్లో బిజీ అవుతారనీ అయితే భవిష్యత్ నష్టాలను వేయకుండా రైతులు వరి పంట పూర్త య్యాక గ్రాసాన్ని పశువులు ఉన్న రైతులు మాత్రమే నిలువ చేసుకుంటుండగా మిగతా రైతులు మాత్రం పొలంలో కాల్చేస్తున్నారనీ అన్నారు. ఇంకా మొక్కజొన్న రైతు లు పూర్తిగా పంట పొలంలోనే దహనం చేస్తు న్నారు. పంటల వ్యర్థాలకు నిప్పుపెట్టకూడదని అన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

నంగునూరు, మే 17 (తెలంగాణ పత్రిక):విద్యుత్ ఉప కేంద్రంలో మరమ్మతు పనులతో పాటు తీగల కింద విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగిస్తున్న చెట్ల కొమ్మలను తొలగించే పనులను ఆదివారం సిద్దిపేట జిల్లా నంగునూరు మండలంలో చేపడుతున్నట్లు టీజీఎస్పీడీసీఎల్ అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ సుధాకర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఇందు కోసం ఆదివారం ఉదయం ఎనిమిది గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు నంగునూరు 33 కేవీ ఫీడర్ పైన ఎల్ సీ ఇస్తామన్నారు. దీనివల్ల నంగునూరు, రామచంద్రా పురం, హుస్సేన్ నగర్, అక్కెనపల్లి, సిద్ధన్నపేట, నాగరాజుపల్లి గ్రామాలకు ఉదయం ఎనిమిది గంటల నుంచి మధ్యాహ్నం పన్నెండు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిచిపోతుందని తెలిపారు. విద్యుత్ వినియోగదారులు, రైతులు విద్యుత్ మరమ్మతు పనులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## జూలై 9కి దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె వాయిదా



కొండపాక, మే 17, (తెలంగాణ పత్రిక):మే 20న జరగాల్సిన సార్వత్రిక సమ్మె జులై 9 నాటికి వాయిదా పడిందని కేంద్ర కార్మిక సంఘాలు నిర్ణయించాయి. దేశంలోని పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని,మే 20న జరగాల్సిన సార్వత్రిక సమ్మె వాయిదా పడిందని అమ్ముల బాల్ నర్సయ్య శనివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. దేశం ఇంత తీవ్రమైన పరిస్థితిని ఎదుర్కొంటుందని ఈ సమయంలో సమ్మెకు పోవడం సరైనది కాదని కేంద్ర కార్మిక సంఘాలు ఫెడరేషన్లు అసోసియేషన్ నిర్ణయించాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం 4 లేబర్ కోడ్ల అమలను దూకుడుగా ముందుకు తీసుకెళ్తుందని విమర్శించారు. పని గంటను పెంచుతుందని కార్మిక సంఘాల హక్కులను కాల రాస్తున్నారని విమర్శించారు. కేంద్ర కార్మిక సంఘాల నేతలు 9న సార్వత్రిక సమ్మెను నిర్వహించాలని నిర్ణయించినట్టు పేర్కొన్నారు. దీనిపై యజమానులు అధికారులకు అవసరమైన సమాచారం ఇవ్వాలని సూచించారు. మే 20న పని ప్రదేశం స్థానిక జిల్లా స్థాయిలో సమీకరణలు జరగాలని సూచించారు. ప్రజల్లో సమ్మె ప్రచారాలను కొనసాగించాలని పేర్కొన్నారు, కార్మికులు, ఉద్యోగులు తీసుకున్న ఆలోచన ప్రకారం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికైనా కార్మిక కర్షక ఉద్యోగుల గురించి ఆలోచన చేయాలి కోరారు. ఈనెల 20న జరగాల్సిన సమ్మె వాయిదా పడిన ట్లు కార్మిక ఉద్యోగ కర్షక వర్గం గమనంలో పెట్టుకొని జూలై 9 జరిగే సమ్మె కోసం ముందస్తు సమీకరణ చేసుకోవాలని పిలుపునిచ్చారు.

## నూతన ఎమ్మార్వో గా హేమలత బాధ్యతలు స్వీకరణ



తెలంగాణ పత్రిక,వేములపల్లి మే 17:వేములపల్లి ఎమ్మార్వో గా బాధ్యతలు నిర్వహించిన పుష్పలత కలెక్టరేట్ బదిలీ అయ్యారు. వారి స్థానంలో కలెక్టరేట్ లో సెక్షన్ అధికారిగా విధులు నిర్వహిస్తున్న హేమలత బదిలీపై వేములపల్లి ఎమ్మార్వో గా శనివారం బాధ్యతలు నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గతంలో 2005 నుండి 2008 వరకు వేములపల్లి మండల ఆర్.ఐ గా విధులు నిర్వహించారు. మండల పరిధిలోని భూములపై పూర్తి అవగాహన ఉందని అన్నారు. ప్రజా సమస్యలను సత్వర పరిష్కారమే లక్ష్యంగా ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటానని భూభారతి చట్టంతో భూ సమస్యలు లేకుండా రైతులకు మేలు చేసే విధంగా,మండల ప్రజలకు మెరుగైన సేవలందిస్తానని తెలిపారు.

## జూకల్ గ్రామంలో నూతన కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడిగా పోలోజు సంతోష్



చిట్యాల, తెలంగాణ పత్రిక: మండలంలోని జూకల్ గ్రామంలో భూపాల్ పల్లి నియోజకవర్గం అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మరియు చిట్యాల మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గూట్ల తిరుపతి ఆదేశాల మేరకు నూతన గ్రామ కాంగ్రెస్ పార్టీ కమిటీని గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు అందరూ కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కమిటీ నియామకంలో భాగంగా గ్రామ కమిటీ అధ్యక్షుడిగా పోలోజు సంతోష్ ప్రధాన కార్యదర్శిగా ముస్కె నాగరాజ్ వర్కింగ్ ప్రెసిడెంట్ బుస్స రవి ఉపాధ్యక్షుడిగా బోయిన్ రవి మేకల ఐలయం సహాయ కార్యదర్శిగా కురుమిళ్ళ ప్రసాద్ కోశాధికారిగా బయగాని రాజు కార్యవర్గ సభ్యులుగా నల్ల ధర్మారెడ్డి బ యగాని రమేష్ మంగళంపల్లి శ్రీనివాస్ ములుగురి రమేష్ ఆవంచ సదానందం యలమాద్రి భద్రయ్య రాములు డబ్బాల మహేందర్ బ యాగాని సదానందం నూనె సురేందర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామములోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షాలతో నష్టపోతున్న రైతన్నలు

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి మే 17 (తెలంగాణ పత్రిక)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్నపురెడ్డిపల్లి మండలం అబ్బుగూడెం గ్రామంలో రైతులు ఆందోళనకు దిగారు, తాము కష్టించి పండించిన ధాన్యం వర్షాలకు తడిసి ముద్దయి పోతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు,ఇంత జరుగుతున్న అధికారులు పరిశీలనకు రాకపోవడం దారుణమని వాపోయారు గిట్టుబాటు ధర ఇవ్వకపోగా బోనస్ లాంటివి అయితే అడ్రస్ లేకుండా పోయాయని మనోవేదనకు గురవుతున్నారు, వర్షాలు వచ్చే సమయంలో రైతులకు సలహాలు సూచనలు ఇవ్వాల్సిన అధికారులు కార్యాలయాలకు పరిమితం అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు,

# సంపాదకీయం

## ఇబ్బందుల్లో నల్ల సముద్ర నౌకా ఒప్పందం?

నల్ల సముద్ర ప్రాంతంలో నౌకల స్వేచ్ఛా రవాణా, ఇంధన వ్యవస్థలపై అమెరికా, రష్యా, ఉక్రెయిన్ మధ్య కుదిరిన ఒప్పందం ఇబ్బందుల్లో పడిందా అంటే వస్తున్న వార్తలు దాన్నే సూచిస్తున్నాయి. పరస్పరం ఇంధన వ్యవస్థల మీద దాడులు చేసుకోకూడదనేది ఇంధన వ్యవస్థలపై పరస్పరం దాడులు జరుపుకున్నాయా లేదా అన్నదాన్ని పక్కన పెడితే మిగిలిన దాడులు యథాప్రకారం కొనసాగుతూనే ఉన్నాయి.ఇదిలా ఉండగా ఉక్రెయిన్‌లో శాంతికి సుముఖంగా ఉన్న కూటమి పేరుతో గురువారం నాడు పారిస్‌లో సమావేశమైన దేశాల వైఖరి ఏమిటన్నది తెలియాల్సి ఉంది. రష్యా కొత్త డిమాండ్లను ముందుకు తెచ్చిందని, ఉక్రెయిన్ ప్రతిపాదించిన 30 రోజుల కాల్పుల విరమణ గురించి స్పందించలేదని సమావేశం జరగక ముందే ఫ్రెంచి అధ్యక్షుడు మక్రాన్ ధ్వజమెత్తాడు. ఉక్రెయిన్‌కు మరో రెండు బిలియన్ల యూరోల మిలటరీ సహాయాన్ని ఫ్రాన్సు ప్రకటించింది. ఆయుధాలను వేగంగా తరలించటానికి నిర్ణయించింది. ఇది అగ్నికి ఆజ్యం పోసే వ్యవహారం తప్ప మరొకటి కాదు. బ్రిటన్, ఫ్రాన్సు దేశాల చొరవతో జరుగుతున్న పారిస్ సమావేశం ఉక్రెయిన్‌లో శాంతి స్థాపక దళాల ఏర్పాటు గురించి చర్చించనుంది. అక్కడ నాటో దళాలకు అలాంటి పాత్రను అంగీకరించేది లేదని రష్యా ముందుగానే స్పష్టం చేసింది. తాజా దాడులను ఉటంకిస్తూ మాస్కో వైపు నుంచి నిజమైన శాంతికి ప్రయత్నాలు లేవని, అందువలన కొత్త ఆంక్షలు అమలు జరపాలని పారిస్ సమావేశానికి వెళ్లే ముందు జెలెన్స్కీ చెప్పాడు. ఉక్రెయిన్‌లో యుద్ధం ముగిసిన వెంటనే రష్యాతో పశ్చిమ దేశాల సంబంధాలు సాధారణ స్థితికి రావటానికి దశాబ్దాలు పడుతుందని, ఎందుకంటే విశ్వాసం లేకపోవటమే అన్న నాటో ప్రధాన కార్యదర్శి మార్క్ రూటే వ్యాఖ్య పరిస్థితి సంక్లిష్టతను వెల్లడిస్తున్నది. అలాంటి ఐరోపా దేశాలు అమెరికా మాటలను నమ్మి పుతిన్‌తో రాజీకి వస్తాయా అన్నది మిలియన్ డాలర్ల ప్రశ్న. ఈ పూర్వ రంగంలో పారిస్ సమావేశం పరిస్థితిని సమీక్షించటం తప్ప వెంటనే నూతన కార్యాచరణను చేపట్టే అవకాశాలు పరిమితం.ఇదిలా ఉండగా ఉక్రెయిన్ పోరులో రష్యా అతి పెద్ద భాగస్వామిగా ఉన్న చైనా వైఖరి మార్చుకుంటున్నట్లు కొంత మంది ఊహాగానాలతో మీడియా వార్తలను నింపుతున్నారు.దీనిలో ప్రధాన అంశం. దీన్ని ఉల్లంఘించినట్లు రెండు దేశాలు బుధవారం నాడు పరస్పరం ఆరోపించుకున్నప్పటికీ అమెరికా రంగంలోకి దిగితే పరిస్థితి చక్కపడవచ్చు. అయితే తమ వ్యవసాయ, ఎరువుల ఎగుమతి లావాదేవీలకు సంబంధించి తమ రిజర్వు, వ్యవసాయ బ్యాంకులు, ద్రవ్య సంస్థల మీద ఉన్న ఆంక్షలను ఎత్తివేస్తేనే తమ వైపు నుంచి ఒప్పందం అమలు జరుగుతుందని అంటూనే మార్చి 18 నుంచి తాము ఎలాంటి దాడులు చేయలేదని రష్యా అంటోంది. అదంతా నిజం కాదు, ఆ రోజు నుంచి ఇప్పటికి ఎనిమిది ఇంధన వసతులపై దాడి చేసినట్లు ఉక్రెయిన్ ప్రత్యారోపణ చేయగా క్రిమియా లోని గ్యాస్ నిల్వలతో సహా తమ పైప్‌లైన్ల మీద జెలెన్స్కీ సేనలు దాడి చేసినట్లు పుతిన్ యంత్రాంగం ప్రకటించింది. మధ్యవర్తిగా ఉన్న అమెరికా వైపు నుంచి ఇది రాసిన సమయానికి ఎలాంటి స్పందన, ప్రకటన వెలువడలేదు. ఈ ఒప్పందంతో ఐరోపా యూనియన్‌కు ఎలాంటి ప్రమేయం, పాత్ర లేదు. రష్యా సైనిక చర్యకు ప్రతిగా అమెరికాతో పాటు ఐరోపా దేశాలు కూడా ఆంక్షలు అమలు జరుపుతున్నాయి. బేషరతుగా ఉక్రెయిన్ నుంచి పుతిన్ సేనలు వైదొలిగితేనే తాము వాటి ఎత్తివేత గురించి ఆలోచిస్తామని ఐరోపా యూనియన్ ఇప్పటికే ప్రకటించింది. దీని గురించి అమెరికా నుంచి ఎలాంటి ప్రతిపాదన వెలువడలేదు. అందువలన ఏం జరుగుతుంది, ఒప్పందం ఎలా అమలు జరుగుతుందనేది ఎవరూ చెప్పలేని స్థితి. ఇంధన వ్యవస్థలపై పరస్పరం దాడులు జరుపుకున్నాయా లేదా అన్నదాన్ని పక్కన పెడితే మిగిలిన దాడులు యథాప్రకారం కొనసాగుతూనే ఉన్నాయి.ఇదిలా ఉండగా ఉక్రెయిన్‌లో శాంతికి సుముఖంగా ఉన్న కూటమి పేరుతో గురువారం నాడు పారిస్‌లో సమావేశమైన దేశాల వైఖరి ఏమిటన్నది తెలియాల్సి ఉంది. రష్యా కొత్త డిమాండ్లను ముందుకు తెచ్చిందని, ఉక్రెయిన్ ప్రతిపాదించిన 30 రోజుల కాల్పుల విరమణ గురించి స్పందించలేదని సమావేశం జరగక ముందే ఫ్రెంచి అధ్యక్షుడు మక్రాన్ ధ్వజమెత్తాడు. ఉక్రెయిన్‌కు మరో రెండు బిలియన్ల యూరోల మిలటరీ సహాయాన్ని ఫ్రాన్సు ప్రకటించింది. ఆయుధాలను వేగంగా తరలించటానికి నిర్ణయించింది. ఇది అగ్నికి ఆజ్యం పోసే వ్యవహారం తప్ప మరొకటి కాదు. బ్రిటన్, ఫ్రాన్సు దేశాల చొరవతో జరుగుతున్న పారిస్ సమావేశం ఉక్రెయిన్‌లో శాంతి స్థాపక దళాల ఏర్పాటు గురించి చర్చించనుంది. అక్కడ నాటో దళాలకు అలాంటి పాత్రను అంగీకరించేది లేదని రష్యా ముందుగానే స్పష్టం చేసింది. తాజా దాడులను ఉటంకిస్తూ మాస్కో వైపు నుంచి నిజమైన శాంతికి ప్రయత్నాలు లేవని, అందువలన కొత్త ఆంక్షలు అమలు జరపాలని పారిస్ సమావేశానికి వెళ్లే ముందు జెలెన్స్కీ చెప్పాడు. ఉక్రెయిన్‌లో యుద్ధం ముగిసిన వెంటనే రష్యాతో పశ్చిమ దేశాల సంబంధాలు సాధారణ స్థితికి రావటానికి దశాబ్దాలు పడుతుందని, ఎందుకంటే విశ్వాసం లేకపోవటమే అన్న నాటో ప్రధాన కార్యదర్శి మార్క్ రూటే వ్యాఖ్య పరిస్థితి సంక్లిష్టతను వెల్లడిస్తున్నది. అలాంటి ఐరోపా దేశాలు అమెరికా మాటలను నమ్మి పుతిన్‌తో రాజీకి వస్తాయా అన్నది మిలియన్ డాలర్ల ప్రశ్న. ఈ పూర్వ రంగంలో పారిస్ సమావేశం పరిస్థితిని సమీక్షించటం తప్ప వెంటనే నూతన కార్యాచరణను చేపట్టే అవకాశాలు పరిమితం.ఇదిలా ఉండగా ఉక్రెయిన్ పోరులో రష్యా అతి పెద్ద భాగస్వామిగా ఉన్న చైనా వైఖరి మార్చుకుంటున్నట్లు కొంత మంది ఊహాగానాలతో మీడియా వార్తలను నింపుతున్నారు. భారత్, చైనా తటస్థంగా ఉన్నాయి తప్ప రష్యాకు మద్దతు ఇచ్చాయనటమే పెద్ద వక్రీకరణ. రాజకీయాల్లో ఏమైనా జరగవచ్చు. అమెరికా–రష్యా రాజీపడి దగ్గరైతే ఐరోపా దేశాలు చైనాకు దగ్గర కావచ్చని గతంలోనే జోశ్యాలు వెలువడ్డాయి. ఉక్రెయిన్‌లో శాంతిస్థాపనకు పశ్చిమ దేశాల దళాలను నియోగించాలన్న ప్రతిపాదనకు చైనా మద్దతు తెలిపినట్లు చెప్పటానికి ఆధారాలేమిటో తెలియదు. ఈ సంక్షోభం త్వరగా పరిష్కారం కావాలని చైనా గతంలోనే బహిరంగంగా ప్రకటించింది తప్ప ఎవరికీ మద్దతు ఇవ్వలేదు, ఖండించనూ లేదు. అయితే పశ్చిమదేశాల ఆంక్షలను ఖాతరు చేయకుండా రష్యా నుంచి చమురు, ఇతర ఉత్పత్తులను దిగుమతి చేసుకున్నది, అదే భారత్ కూడా చేసింది. శాంతి స్థాపక వ్యవహారాల చొరవలో తమ ప్రమేయం గురించి సీ జిన్‌పింగ్ వాకబు చేస్తున్నట్లు జర్మన్ పత్రిక ఒకటి రాసిన ఆధారం ఐరోపా వ్యవహారాల్లో చైనా ప్రమేయా నికి అమెరికా అంగీకరిస్తుందా? దాని అనుయాయులుగా ఉన్న పశ్చిమ ఐరోపా ధనిక దేశాలు సరేనంటాయా? ఇప్పటికైతే ఊహాజనితమే, ప్రపంచ రాజకీయ చిత్రపటమే మారిపోతుంది !

# మహిళల భద్రతా, మాదక ద్రవ్యాల దుర్వినియోగం మరియు పోక్సో అత్యాచార చట్టాలపై ఉపాధ్యాయులకు అవగాహన కల్పిస్తూ శిక్షణను ఇచ్చిన సంగారెడ్డి జిల్లా షీ-టీమ్స్, యస్-న్యాబ్ మరియు భరోసా సిబ్బంది

## మహిళలు మౌనాన్ని వీడి నిర్భయంగా ఫిర్యాదు చేయండి, ఫిర్యాది వివరాలు గోప్యంగా ఉంచబడతాయి.. : జిల్లా ఎస్పీ శ్రీ పరితోష్ పంకజ్ ఐపిఎస్

సంగారెడ్డి కాంసెన్సీ (తెలంగాణ పత్రిక )మే 17:ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. జిల్లాలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు, పోక్సో అత్యాచార చట్టాల గురించి, యువత చెడు అలవాట్లకు కారణమైన మాదక ద్రవ్యాల దుర్వినియోగంపై వివిధ పాఠశాలకు చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయిని, ఉపాధ్యాలయులకు ఈ రోజు తేది: 17.05.2025 నాడు సెయింట్ ఆర్నాల్డ్ ఉన్నత పాఠశాల, సంగారెడ్డి నందు అవగాహన, శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని ఎస్పీ అన్నారు. షీ–టీమ్స్: మహిళల, బాలికల భద్రతకై షీ–టీం బృందాలు స్కూల్స్, కళాశాలలు, బస్ స్టాండ్ తదితర ప్రజలు రద్దీగా ఉండే ప్రాంతాలలో నిరంతరం నిఘా వేస్తూ ఆకతాయిలకు చెక్ పెట్టడం జరుగుతుందని అన్నారు. మహిళలు మౌనాన్ని వీడి నిర్భయంగా ఫిర్యాదు చేయాలని, ఫిర్యాదు చేసేలా పిల్లలను ప్రోత్సహించాలని టీచర్స్ కు సూచనలు చేశారు. మహిళలు ఎలాంటి వేదింపులకు గురైన వెంటనే జిల్లా షీ– టీం నెంబర్ 8712656772 కు కాల్ చేసి గాని వాట్స్ యాప్ ద్వారా గాని సమాచారం అందించాలని అన్నారు. భరోసా: 18 సంవత్సరాలోపు బాల,బాలికల పై జరిగే లైంగిక వేధింపులను పోక్సో కేసులు గా పరిగణించడం జరుగుతుందని, పోక్సో, అత్యాచార కేసులలో భరోసా సిబ్బంది కేసు నమోదు మొదలుకొని బాధితురాలికి వెన్నంటి ఉంటూ వారిలో ధైర్యాన్ని నింపుతూ.. మెడికో లీగల్ సేవాలను అందించడం జరుగుతుంది అన్నారు. పిల్లల సెల్ ఫోన్ లకు భానిసలై ఇన్స్టాగ్రామ్, ఫేస్బుక్, వాట్స్ వంటి సామాజిక మాధ్యమాల ద్వారా అపరిచితులతో పరిచయాలు ఏర్పడి పోక్సో అత్యాచారం వంటి కేసులకు దారితీసే అవకాశం ఉంటుందని, పిల్లల ఫోన్ వినియోగంపై నిఘా వుంచాలని, పోర్న్ సైట్ లకు దూరంగా ఉండేలా చూడాలని, పిల్లలతో





పాటు వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించే విధంగా చూడాలని అన్నారు. యస్–న్యాబ్ (సంగారెడ్డి – నార్కోటిక్ అనాలసిస్ బ్రాంచ్): జిల్లాలో మాదక ద్రవ్యాల నిర్మూలకు యస్–న్యాబ్ ను ఏర్పాటు చేసి, జిల్లా వ్యాప్తంగా విస్తృత స్థాయిలో దాడులు నిర్వహిస్తూ.. గంజాయి సాగు, అక్రమ రవాణాపై ఉక్కు పాదం మోపడం జరుగుతుంది అన్నారు. ముఖ్యంగా యువత మాదక ద్రవ్యాలకు అలవాటి పడి వారి జీవితాలను పాడు చేసుకుంటున్నారని, వారు చెడు మార్గాలను అనుసరించకుండా బాల్యం నుండే మంచి మార్గంలో నడపాలని సూచించారు. తరుచూ పిల్లల అలవాట్లు, వారి స్నేహితులు వారు నివాసం ఉండే ప్రాంతాలను నిఘా ఉంచాలని, పిల్లలు మాదకద్రవ్యాలకు అలవాటు పడినట్లు గుర్తించినట్లైతే యస్–న్యాబ్ నెంబర్ 8712656777 కు కాల్ చేసి సమాచారం అందించవలసిందిగా సూచిస్తూ.. పిల్లల పట్ల పిల్లల తల్లిదండ్రులు ఉండాలని, మార్పులను ఎలా గుర్తించాలని తల్లిదండ్రులకు అవగాహన కల్పించే విధంగా ఉపాధ్యాయులకు శిక్షణను ఇవ్వడం జరిగిందన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో షీ–టీమ్స్, యస్–న్యాబ్ మరియు భరోసా సిబ్బంది ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులను అవగాహన కల్పిస్తూ శిక్షణను ఇవ్వడం జరిగింది.

## ఇందిరమ్మ ఇండ్లను అర్హులైన

# నిరుపేదలకు కేటాయించాలి

## సిపిఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో, గూడూరు తహసిల్దార్ కు మెమోరండం అందజేత

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం :– మే 17. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):– మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్లను అర్హులైన నిరుపేదలకు కేటాయించాలని, నిరుపేదలకు కేటాయించే ఇందిరమ్మ ఇండ్లలో రాజకీయ నాయకుల జోక్యం లేకుండా కేటాయించాలని, సిపిఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు గజ్జి లింగన్న ఆధ్వర్యంలో, స్థానిక గూడూరు మండల తహసిల్దార్ కె. రాజేశ్వర్ రావు కు మెమోరండాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గజ్జి లింగన్న మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పారదర్శకమైన ప్రజాపాలన అందిస్తామని చెప్పి, ఇందిరమ్మ ఇండ్లను నిరుపేదలకు ఇస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం, ఈ పథకాన్ని కాంగ్రెస్ పథకంగా మార్చేసిందన్నారు. గ్రామాల్లో ఇందిరమ్మ కమిటీలను వేసి, ఎలాంటి నియమాలను పాటించకుండా గ్రామ పంచాయితీలలో గ్రామసభలు నిర్వహించకుండానే, ఇష్టారాజ్యంగా ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులు చేస్తున్నారన్నారు. గ్రామసభల్లో అర్హులైనా లబ్ధిదారుల పేర్లు చదివి. ఫైనల్ లిస్టుల్లో వారి పేర్లులేకుండా, గుట్టు చప్పుడు కాకుండా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల పేర్లు రాయించుకుని, ఎమ్మెల్యే, ఇంచార్జ్ మంత్రుల సిఫారసులతో లిస్టు ఫైనల్ చేయిస్తున్నారన్నారు. ఇందిమ్మ ఇండ్ల ఎంపికలో భారీగా అవినీతి చోటు చేసుకుంటున్నదని, కాంగ్రెస్ పార్టీ ఏకపక్షంగా ఎంపిక చేసిన ఇందిరమ్మా ఇండ్లను రద్దు చేసి, నిరుపేదలైన ఇండ్లులేని వారికి పారదర్శకంగా ప్రమాణాలను పాటించి, అర్హులైన వారికి




కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నామని అన్నారు. ఇందిరమ్మ కమిటీలను రద్దుచేసి, ఇండ్ల ఎంపిక భాద్యతను అధికారులకు అప్పగించాలని, ఇందిరమ్మ ఇండ్ల పంపిణీలలో ఎలాంటి షరతులు లేకుండా, లబ్ధిదారులందరికీ పథకం వర్తించే విధంగా, ముఖ్యంగా వయస్సు ఎక్కువ పేరుతో లబ్ధిదారుల జాబితా నుండి పేర్లను తొలగించడం వెంటనే ఆపాలని, ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం అని తెలిపారు. సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు కొట్టెం అచ్చన్న, పెనక భరత్, ఇడంపాక శ్రీశైలం, కొట్టెం వజ్జన్న, అడ్డూరి వెంకన్న, కాదబోయిన నర్సయ్య, బోస్, రజిత, సతీష్, ఆదినారాయణ, యోగి, వెనకన్న, తదితరులు పాల్గొన్నారు.

## గరిడేపల్లి మండల రైతులు

# మరియు ప్రజలకి ముఖ్య సమాచారం

### చలికంటి నరేష్ సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గరిడేపల్లి

గరిడేపల్లి: మే17 (తెలంగాణ పత్రిక) :గరిడేపల్లి మండల పరిధిలో ఉన్న అన్ని గ్రామాలకు తెలియజేస్తూ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ చలికంటి నరేష్ మాట్లాడుతూ...వ్యవసాయ బావులు, పొలాల వద్ద మోటార్లు వదిలి ఉంచకండి. ఇటీవల మోటార్లు మరియు ఇతర విలువైన సామాగ్రి దొంగతనానికి గురవుతున్న సందర్భాలు పెరుగుతున్నాయి. రైతులు తమ వ్యవసాయ మోటార్లను ఇంటికి తీసుకెళ్లి భద్రంగా ఉంచుకోవాలి. ఇంకా, గ్రామాలలో కూడా దొంగతనాల ప్రమాదం ఉన్నందున ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి. ఎవరైనా కుటుంబ బంధువుల వద్దకు లేదా ఇతర ప్రాంతాలకు ప్రయాణించాలనుకుంటే, దయచేసి ముందు స్థానిక పోలీస్ స్టేషన్‌ను సమాచారం ఇవ్వగలరు. అలాగే, గ్రామంలో అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే, వెంటనే డయల్ 100 నెంబర్ కు




లేదా గరిడేపల్లి పోలీస్ స్టేషన్‌కు సమాచారం తెలియచేయండి. ఈ చర్యలు మీరే మొదట తీసుకుంటే, మన గ్రామంలో శాంతి భద్రతలు కాపాడుకోవచ్చు. పోలీసులు ప్రజలకు సహకారంతోనే సమర్థవంతంగా పనిచేయగలుగుతారు అన్ని అన్నారు.

## కొత్తగూడెం వైన్ షాపులపై పన్నుల శాఖ సహాయ కమిషనర్ వారి కార్యాలయంలో ఫిర్యాదు

### సామాజిక కార్యకర్త బండి విజయభాస్కర్

కొత్తగూడెం టౌన్ మార్చి 17 ( తెలంగాణ పత్రిక) వినియోగదారులకు ఇవ్వవలసిన నగదు బిల్లు మరియు వారి హక్కుగా ఉన్న డిజిటల్ పేమెంట్ సౌకర్యాలను కల్పించకుండా దోడ్డి దారిన అక్రమంగా సంపాదిస్తున్న కొత్తగూడెం వైన్ షాపులపై చర్యలు తీసుకోవాలని పన్నుల శాఖ సహాయ కమిషనర్ వారి కార్యాలయంలో ఫిర్యాదు చేసిన కొత్తగూడెం సామాజిక కార్యకర్త బండి విజయభాస్కర్ కొత్తగూడెం ప్రాంతంలో ఉన్నటువంటి వైన్ షాపుల యజమానులు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ అనేక రకాలుగా మద్యం ప్రియులను అనేక రకాలుగాఇబ్బందులు పాలు చేస్తున్నారని, ముఖ్యంగా కొనుగోలుదారుడు కి మద్యం విక్రయదారుడు వైన్ షాపులలో నగదుబిల్లు ఇవ్వడం లేదని, తద్వారా అసలు ఎంత సరుకు అమ్మింది ఎంత ఆదాయం వచ్చింది. వచ్చిన ఆదాయానికి సరైన పన్ను చెల్లించకుండా పన్ను ఎగవేతకు మార్గంగా నగదు బిల్లు ఇవ్వకపోవడం సాధనంగా మారిందని తద్వారా నల్లధనం కోటానుకోట్లు పోగేసుకుంటూ అసలు అమ్మకాలను ఆదాయాన్ని దాచడం ద్వారా ప్రభుత్వానికి కూడా రావాల్సినటువంటి ఆదాయ పన్ను రాకపోవడం వల్ల ఇటు ప్రభుత్వానికి కూడా నష్టం జరుగుతుందని. అదేవిధంగా అసలు అమ్మకాలు అసలు లాభాలు తెలియాలంటే మారిన ఈ పరిస్థితుల్లో ఈ డిజిటల్ యుగంలో డిజిటల్ సేవలు వినియోగదారుడికి అందుబాటులో



Chunchupalli,
Date : 16/05/2025.

To,
The Commercial Tax Officer,
Bhadradri Kothagudem District,
Telangana.

Subject: Complaint Against Wine Shops for Evasion of Billing and Non-Provision of Digital Payment Facilities – Request. Reg.

Respected Sir,

I, Bandi Vijay Bhaskar, resident of Ram Nagar, Chunchupalli Mandal, Bhadradri Kothagudem District, do hereby submit this formal complaint for your kind attention and immediate necessary action.

It has come to my notice, and is a matter of grave concern, that several wine shops operating within the jurisdiction of Kothagudem Constituency are willfully and systematically evading statutory obligations under the Telangana State Goods and Services Tax Act, 2017. These outlets are engaging in the following unlawful practices:

1. Failure to Issue Sale Bills/Invoices:

Upon purchase of liquor, customers are not being provided with sale invoices or bills, which is a direct violation of Section 31 of the CGST/SGST Act, which mandates issuance of tax invoices for every supply of goods.

2. Non-Provision of Digital Payment Facilities:

Most of these establishments are not offering digital payment options such as UPI, credit/debit cards, or online wallets, in contravention of various government directives promoting cashless transactions and financial transparency.

These practices not only constitute tax evasion but also adversely impact the state's legitimate revenue generation. The deliberate suppression of turnover and unrecorded sales not only violate fiscal statutes but also amount to fraudulent conduct under the law.

I respectfully urge your office to initiate a thorough inspection and verification of the functioning of wine shops in the said constituency. Strict penal action may be taken under relevant provisions of the GST Act, including but not limited to Sections 122, 123, and 132, against those found guilty of non-compliance.

Ensuring mandatory billing and digital payment provisions will not only uphold the rule of law but will also serve the public interest by increasing transparency and curbing black-market practices.

I request that this matter be treated with utmost urgency and seriousness.

Thanking You,

16 MAY 2025

Yours faithfully,
B. V. Bhaskar
Bandi Vijay Bhaskar
Place: Ram Nagar,
Chunchupalli Mandal
Cell : 7013851158


ఉండవలసిన అవసరం ఉందని అందులో భాగంగా ప్రతి వైన్ షాపులో ఫోన్ పే ,గూగుల్ పే ,పేటియం ,డెబిట్ కార్డ్ లాంటి డిజిటల్ లావాదేవీల సౌకర్యాలను ఏర్పాటు చేయకుండా నగదు లావాదేవీలను మాత్రమే ప్రోత్సహిస్తూ నల్లధనాన్ని పోగేస్తూ ఇటు మద్యం ప్రియులను ప్రభుత్వాలను మోసం చేస్తున్నారని కాబట్టి వీరిపై తక్షణమే చర్య తీసుకోవాలని వాణిజ్య పనుల శాఖ సహాయక కమిషనర్ కొత్తగూడెం కార్యాలయంలో సామాజిక కార్యకర్త బండి విజయభాస్కర్ రాతపూర్వకంగా ఫిర్యాదు చేయడం జరిగింది.

## నూతన దంపతులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే డాక్టర్ మట్టా



కల్లూరు, మే 17 (తెలంగాణ పత్రిక)కల్లూరు మండలం, లక్ష్మి పురం రాళ్ళ బంజర్ గ్రామం లో భూక్యా పంతులు, అలివేలు కుమారుడు వరుడు చి. బద్రు, వధువు చి. ప్రియాంక వివాహ వేడుకలో డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పాల్గోని నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమం లో కల్లూరు ఎఎంసి చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, సీనియర్ నాయకులు పసుమర్తి చంద్రరావు,కల్లూరు మండలం, కల్లూరు పట్టణం, లక్ష్మి పురం గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు..

## మామిళ్ళపల్లి కృష్ణయ్య కు నివాళు లర్పించిన మట్టా దయానంద్



సత్తుపల్లి, మే 17 (తెలంగాణ పత్రిక):హైదరాబాద్ లో గచ్చిబౌలి ఏఐజీ హాస్పటల్ నందు సత్తుపల్లి మండలం, కిష్టారం గ్రామానికి చెందిన మామిళ్ళపల్లి కృష్ణయ్య మరణించగా వారి పార్థివదేహాన్ని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ సందర్శించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మండలం కాంగ్రెస్ నాయకులు దొడ్డా శ్రీనివాసరావు, ఇమ్మనేని ప్రసాదరావు పాల్గొన్నారు.

## బండారి రాజిరెడ్డి గారి బాటలో నడుస్తా

### ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మే 17 ( తెలంగాణ పత్రిక): నిబద్ధత కలిగిన నాయకుడు తన సోదరుడు ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి ని కోల్పోవడం బాధాకరం అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం రామంతాపూర్ డివిజన్ పరిధిలోని గాంధీ విగ్రహం వద్ద గాంధీ నగర్ లో వివిధ పార్టీల నాయకులు కుల సంఘాల నేతల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దివంగత మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి సంతాప సభ లో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తన సోదరుడు దివంగత నేత బండారి రాజిరెడ్డి ఆశయ సాధన కోసం అందరూ కృషి చేయాలని ఆయన చూపిన మార్గంలో ముందుకు సాగాలని సూచించారు. ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి ఆయన చేసిన సేవలు మరువలేనివి అని ఆయన అన్నారు. తను కూడా తన సోదరుని బాటలో నడుస్తూ ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ నేతలు రాజిరెడ్డి అభిమానులు పాల్గొన్నారు.



# జిల్లా సమగ్ర అభివృద్ధికి అన్ని రకాల రవాణా వ్యవస్థలు అవసరం..

- నల్ల బంగారంతో రాష్ట్రానికే వెలుగులు జిమ్మిన జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా... - గిరిజన జిల్లాను అభివృద్ధిలో నవ కాంతులతో ముందుకు తీసుకువెళ్తాం.. - గోదావరి నదిపై నావిగేషన్ అధ్యయనం చేపట్టాలి...-రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత మంత్రి తుమ్మల నాగేశ్వరరావు




భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్ 17 మే ( తెలంగాణ పత్రిక): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమగ్ర అభివృద్ధికి రోడ్డు, రైల్వే, ఎయిర్ మరియు జల రవాణా వ్యవస్థలు అవసరమని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార మరియు చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లో పలు విద్యుత్ ఉప కేంద్రాలు మరియు కార్యాలయాల శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. అనంతరం ఐడిఓసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ గిరిజన ప్రాంతం మరియు దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాద్రి రామాలయం అభివృద్ధికి రామాలయం చుట్టూ జాతీయ రహదారులను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. కొత్తగూడెం నుండి కౌతాలంపూర్, కొత్తగూడెం నుండి హైదరాబాద్ వయా ఇల్లందు రహదారుల నిర్మాణం జరుగుతుందని అలాగే పోలవరం, సమ్మక్క సారక్క, అన్నారం, సుందెల్ల మరియు కాళేశ్వరం రిజర్వాయర్లు పూర్తి అయినవి కాబట్టి నావిగేషన్ అధ్యాయనం చేపట్టి జల రవాణా కు ప్రణాళికలు చేపట్టాలని ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మల్లు ని కోరారు. జిల్లాలో ఎయిర్పోర్ట్ కోసం గతంలో సూచించిన స్థలం ఎయిర్పోర్ట్ ఆఫ్ ఇండియా కొన్ని కారణాల వలన అనుమతులు లభించలేదని, ఎయిర్పోర్ట్ నిర్మాణం కొరకు త్వరలోనే మళ్లీ అధ్యయనం చేపడతామని తెలిపారు. గిరిజన జిల్లా అయినటువంటి జిల్లాలో నల్ల బంగారంతో రాష్ట్రానికే వెలుగులు జిమ్మిన జిల్లా లో అభివృద్ధి ఆగకుండా మారిన సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా ప్రజలకి ఏది అవసరమో వాటిని అందించడంలో ప్రభుత్వం ముందు ఉంటుందని మంత్రి తెలిపారు. సీతారామ ప్రాజెక్ట్ సంబంధించి అన్ని నియోజకవర్గాల్లో శాసనసభ్యులు తమ పరిధిలో కెనాల్ నిర్మాణానికి భూమి సేకరణకు చర్యలు చేపట్టాలన్నారు. ఆర్థికపరమైన కష్టాలు ఉన్నప్పటికీ భవిష్యత్తులో ఆదాయాన్ని పెంచుకొని ఈ రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా ఉండే విధంగా అభివృద్ధి చేస్తూ ఈ గిరిజన జిల్లాను నవ కాంతులతో మెరిసే విధంగా అభివృద్ధిలో ముందుకు తీసుకువెళ్లడమే మా ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తెలిపారు. ఉమ్మడి జిల్లాలోని రైతులు, రైతు కూలీలు, కార్మికులు మరియు ఉద్యోగులు వారి అభివృద్ధికి మా ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. భవిష్యత్తులో విద్యుత్కు ఎటువంటి లోటు లేకుండా నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యంగా ప్రతి నియోజకవర్గానికి మూడు నుంచి 6 విద్యుత్ ఉప కేంద్రాలు నిర్మించడమే లక్ష్యంగా ఈరోజు జిల్లాలో ఈ శంకుస్థాపనలు చేపట్టమని మంత్రి తెలిపారు. పామాయిల్ తోటలకు లోవెల్టేజీ సమస్యలు రాకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. అడవి స్థానంలో ఆయిల్ ఫామ్ సాగు చేపడుతున్నారని జిల్లా కలెక్టర్ ప్రోత్సాహంతో గిరిజనులు పోడు భూమిలో ఎక్కడైతే నీటి సౌకర్యం లేదో అక్కడ వెదురు పెంపకం ద్వారా ఆదాయం గడించి గిరిజనులు ఆర్థిక అభివృద్ధి చెందుతున్నారని అదేవిధంగా ఆయిల్ ఫామ్ సాగులో అంతర్పంటగా మునగ సాగు చేపడుతూ కలెక్టర్ సారధ్యంలో రైతులు అభివృద్ధి చెందుతున్నారు అన్నారు. ఒక మాట చెప్పగానే దానిపై అధ్యయనం చేసి, పరిశీలించి దానికి కావలసిన అన్ని ప్రణాళికలు సిద్ధం చేసి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా కేంద్ర ప్రభుత్వానికి పంపించి అనుమతులు తీసుకుంటున్న డైనమిక్ కలెక్టర్ ఉండటం ఈ గిరిజన ప్రాంతం అదృష్టం అని మంత్రి కొనియాడారు. ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ కొరకు జిల్లా కలెక్టర్ ప్రతిపాదించిన వెంటనే ముఖ్యమంత్రి ఆమోదం తెలిపారని ప్రపంచవ్యాప్తంగా మన జిల్లా విద్యార్థులు రాణిస్తారని మంత్రి ఆకాంక్షించారు. త్వరలోనే ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ పనులు ప్రారంభిస్తామని తెలిపారు.

## సమన్వయంతో పనిచేసి

# సంపూర్ణ అక్షరాస్యత సాధించాలి

-తగిరెడ్డి దేశిరెడ్డి, మండల విద్యాశాఖ అధికారి - నిరక్షరాస్యులైన వయోజనులను చదవించాలి - బడి మానేసిన వారిని సార్వత్రిక పాఠశాలలో చేర్పించాలి - ఎస్.ఎస్.సి. పూర్తిచేసి చదువు మానేసిన వారిని సార్వత్రిక పాఠశాలలో ఇంటర్ చదవించాలి - బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలి



నంగునూరు, మే 17 (తెలంగాణ పత్రిక):సంపూర్ణ అక్షరాస్యత సాధించడం కోసం స్వయం సహాయక బృందాలు, విద్యాశాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి ఉల్లాస్, సార్వత్రిక పాఠశాల, బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నంగునూరు మండల విద్యాశాఖ అధికారి తగిరెడ్డి సూచించారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండల పరిషత్ సమావేశ మందిరంలో శనివారం ఉల్లాస్, సార్వత్రిక పాఠశాల, బడిబాట కార్యక్రమాలపై మండల పరిధిలోని స్వయం సహాయక బృందాల వీవోలు, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఉన్నత పాఠశాలల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు గొట్టిపర్తి రామస్వామి గౌడ్, దాసరి సుధాకర్, టి.కనకయ్య, పద్మ, ఐకెపి ఏపీఎం మహిపాల్ పాల్గొని ప్రధానోపాధ్యాయులు, వీవోలకు సంపూర్ణ అక్షరాస్యతపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి దేశి రెడ్డి మాట్లాడుతూ వివిధ గ్రామాలలో వయోజనులైన నిరక్షరాస్యలను వివోలు గుర్తించాలని చెప్పారు. ఉల్లాస్ పథకం కింద వారిని అక్షరాస్యులుగా మార్చేందుకు కృషి చేయాలని సూచించారు. ఇందుకోసం ఆయా గ్రామాల పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమన్వయం చేసుకొని వివో నాయకులు వాలంటీర్లను ఎంపిక చేసి నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తయారు చేసి సంపూర్ణ అక్షరాస్యత వైపు అడుగులు వేయాలని కోరారు. ఆయా గ్రామాలలో మధ్యలో చదువు మానేసిన వారిని గుర్తించాలన్నారు. మధ్యలో బడి మానేసిన వారు పాఠశాల వయసు గ్రూపు వారైతే వారి వయసుకు అనుగుణంగా ఎనిమిదవ తరగతి వరకు ఆయా తరగతుల్లో చేర్పించాలని సూచించారు. పాఠశాల వయసు కంటే ఎక్కువ వయసు వారిని సార్వత్రిక పాఠశాలలో పదో తరగతిలో చేర్పించి, ప్రతి వారం సార్వత్రిక పాఠశాల అధ్యయన కేంద్రంలో తరగతులకు హాజరై తర్వాత పరీక్షలు రాసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పదవ తరగతి పూర్తి చేసి చదువు మానేసిన వారిని గుర్తించి సార్వత్రిక పాఠశాల ద్వారా ఇంటర్ చదవించాలన్నారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా బడి ఈడు పిల్లలను గుర్తించి స్థానిక ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలో విషయ నిపుణులు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు విద్యను బోధించడమే కాక, విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, స్కూల్ డ్రెస్సులు అందిస్తారని తెలిపారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనం కూడా అందిస్తారని వివరించారు. దీనిని దృష్టిలో ఉంచుకొని తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి శుక్రవారం గ్రామంలో తల్లిదండ్రుల సమావేశం నిర్వహించి ప్రభుత్వ పాఠశాలల ఆవశ్యకతను తెలియజేయాలని సూచించారు. ఈ సమావేశంలో క్లస్టర్ రిసోర్స్ పర్సన్లు దాసరి పెంటయ్య, సి.హెచ్. మోహన్ బాబు, రేణుక, మండల పరిధిలోని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఆయా గ్రామాల వీవోలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో

# కొత్త కోర్సులకు అడ్మిషన్లు ప్రారంభం

### ప్రిన్సిపల్ వి విజయలక్ష్మి



గంభీరావుపేట తెలంగాణ పత్రిక మే 17 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అప్రెంటిస్ ఎం బెడెడ్ డిగ్రీ ప్రోగ్రాం ఆధ్వర్యంలో బీకాం విద్యార్థులకు బిఎఫ్ఎస్ఐ కోర్సును ప్రవేశపెడుతున్నట్టు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వి. విజయలక్ష్మి తెలియజేశారు అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కళాశాల విద్యా కమిషనర్ హైదరాబాద్ వారు శాంక్షన్ చేసిన ఈ కోర్సు ను 3 సంవత్సరాలు డిగ్రీ ప్రోగ్రాం ఉంటుందని రెండు సంవత్సరాలు పాటు థియరీ విద్యను ఆరు నెలలు లేదా ఒక సంవత్సరం పాటు స్టైఫండ్ ఇస్తూ అప్రెంటిస్ ను పూర్తి చేయవలసి ఉంటుంది ఈ కోర్సును పూర్తిగా అభ్యసించిన వారికి ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉంటాయని నైపుణ్యాభివృద్ధిని పెంపొందించుకొని వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసే కోర్సుగా అభివర్ణించారు కళాశాల గురించి ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పీఎం ఉషాలో ఈ కళాశాల ఎంపికైనందుకు సంతోషిస్తున్నామని ఈ కళాశాలలో అధునాతన సైన్స్ ల్యాబ్స్, కంప్యూటర్ ల్యాబ్, వర్చువల్ డిజిటల్ బోర్డ్, స్మార్ట్ తరగతి గదులు, ఆధునిక విధానంలో బోధన జరుగుతుందని, అర్హులైన ప్రతి ఒక్కరికి స్కాలర్షిప్ మంజూరు చేస్తామని తెలిపారు పీజీ ప్రవేశాలకు కోచింగ్,టాస్క్ ద్వారా పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ,ఎన్ఎస్ఎస్. విభాగం ద్వారా సేవా దృక్పథం , మహిళా సాధికారత విభాగం ద్వారా సర్టిఫికెట్ కోర్సులు, నిరంతరం జాబు మేళాలు నిర్వహిస్తూ, ప్రముఖ కంపెనీల ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని తెలుపుతూ ఇంటర్మీడియట్ పాసైన ప్రతి ఒక్క విద్యార్థిని విద్యార్థులు ఈ కళాశాలలో అడ్మిషన్ తీసుకొని తమ ఉజ్వల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాల్సిందిగా కోరారు. దోస్త్ లో తప్పొప్పులను సరిదిద్దుటకు హయ్యర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ హైదరాబాదు వారి అనుమతితో వోలంటరి హెల్ప్ లైన్ సెంటర్ ప్రారంభమవుతుందని తెలిపారు.దోస్త్ ద్వారా బిఏ,బీకాం, బీఎస్సీ ఫిజికల్ సైన్స్,బిఎస్సి లైఫ్ సైన్స్,ఎసిడిపి, బీకాం లో బి ఎఫ్ ఎస్ ఐ తదితర కోర్సులలో అడ్మిషన్లు పొంది సఫలీకృతులు కావాలని కోరారు

# బీసీ హక్కుల సాధనకై మేధావులు, విద్యావంతులు, బీసీ ఉద్యమాలు ఎగసిపడేలాగ కృషి చేయాలి

## పొలాస నరేందర్ అధ్యక్షులు బీసీ సాధికారిత సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా



వేములవాడ, మే,17, తెలంగాణ పత్రిక.వేములవాడ పట్టణంలో బీసీ సాధికారిత సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ. జనాభా దామాషా ప్రకారంగా బీసీలకు అన్ని రంగాలలో సంపూర్ణ న్యాయం జరుగుటకు,ప్రభుత్వాలపై ఒత్తిడి చేయుటకు గాను, బీసీల్లో అవగాహన, ఐక్యతను,చైతన్యాన్ని కాల్పించుటకై,బీసీల హక్కుల సాధనకై, బీసీ ఉద్యమాలు ఎగసి పడేలాగా బీసీ విద్యావంతులు,మేధావులు, సామాజిక వేత్తలు,ప్రొఫెసర్లు కళాకారులు విస్తృతంగా కృషి చేయాలని పొలాస నరేందర్ విజ్ఞప్తి చేశారు. బీసీ సంఘాలు గత కొన్ని దశాబ్దాల నుండి కోరుతూ పలు ఉద్యమాలను చేపట్టగా ,రాష్ట్ర ప్రభుత్వం కులగణన సర్వే నిర్వహించి ,మొత్తం బీసీలను,ముస్లిం బీసీలను కలిపి 56.33 శాతమని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం జరిగిందని అంతే కాకుండా స్థానిక సంస్థల ఎన్నికల్లో, విద్య , ఉపాధి,ఉద్యోగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ గవర్నర్ గారి ఆమోదంతో రెండు బిల్లులను కేంద్ర ప్రభుత్వ ఆమోదం కొరకు రాష్ట్ర ప్రభుత్వం పంపించిన బిల్లుల ఆమోదంతో పాటుగా,కేంద్ర ప్రభుత్వం కులగణనను సకాలంలో పూర్తి చేయుటకుగాను, శాస్త్రీయంగా,పారదర్శకంగా,చట్టబద్ధంగా కులగణన జరిగేలాగ రాష్ట్ర వ్యాప్తంగా,దేశవ్యాప్తంగా బీసీ సంఘాల నేతలు,మేధావులు,సామాజిక వేత్తలు, ప్రొఫెసర్లు,కళాకారులు విస్తృతంగా కృషి చేయాల్సిన అవసరం ఎంతైన ఉన్నదని పొలాస నరేందర్ అన్నారు.అంతేకాకుండా బీసీలకు చెందిన ఫీజు రీయింబర్స్ మెంట్ పథకం బకాయిల చెల్లింపులో జాప్యం జరుగుతుండడంతో , లక్షల మంది బీసీ పేద విద్యార్థుల భవితవ్యం ప్రమాదంలో పడుచుండేనని, బకాయిలు వేల కోట్లల్లో ఉండడం వల్ల విద్యార్థులు వారి తల్లిదండ్రులు,కళాశాలల యాజమాన్యాలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారని,తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం బకాయిలు చెల్లించాల్సిన అవసరం ఎంతైన ఉన్నదనీ,అలాగే మహాత్మా జ్యోతిభా పూలే విదేశీ విద్యా నిధి పథకం ద్వార ప్రతి ఏటా 300 మంది విద్యార్థులను మెరిట్ ఆధారంగా ఎంపిక చేసి వారికి సుమారు ఇరవై లక్షల వరకు ఆర్థిక సహాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందించడం జరుగుచుండేనని,రాష్ట్ర బీసీ జనాభాను దృష్టిలో ఉంచుకొని మహాత్మా జ్యోతిభా పూలే విదేశీ విద్యా నిధి పథకం కోటాను 300 నుండి 1000 మంది బీసీ విద్యార్థులకు లబ్ధి జరిగేలా కోటాను పెంచాల్సిన అవసరం ఉన్నందున వెంటనే రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోనుటకు గాను ప్రభుత్వంపై బీసీ సంఘాలు ఒత్తిడి చేయాలని నరేందర్ అన్నారు.దేశ వ్యాప్తంగా కులగణన సర్వే ,శాస్త్రీయంగా, చేపట్టి జనాభా ప్రాతిపదికన చట్ట సభల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని, కేంద్ర ప్రభుత్వంలో బీసీ సంక్షేమము కొరకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ,వాటి అమలుకై బీసీ సంఘాలు ఉద్యమించాల్సిన అవసరం ఉందని అట్టి సమయం ఆసన్నమైందని బీసీ సంఘాలకు నరేందర్ విజిప్తి చేశారు.ఈ విధంగా ఇంకా ఎన్నో బీసీలకు జనాభా దామాషా ప్రకారం చెందాల్సిన రాజ్యాంగ ఫలాలు,స్వాతంత్ర్య ఫలాలు సిద్ధించడం లేదని,ఇన్నాళ్లుగా నివురుగప్పిన నిప్పులా ఉన్న బీసీ వర్గాలు బీసీ హక్కుల సాధన కోసం రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలపై పెద్ద ఎత్తున ఒత్తిడి చేయాలని, సంపూర్ణంగా ఫలితాలు దక్కేంత వరకు విశ్రమించకూడదని నరేందర్ బీసీ వర్గాలను కోరారు.

# శిశు మందిర్ లో సీబీఎస్ఈ అమలు భేష్

- పూర్వ విద్యార్థులూ, దాతలారా.... శిశుమందిర్ కు సహకరించండి- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్- కరీంనగర్ శ్రీ సరస్వతి శిశు మందిర్ ను సందర్శించిన కేంద్ర మంత్రి



కరీంనగర్ తెలంగాణ పత్రిక మే 17:కరీంనగర్ లోని సరస్వతి శిశు మందిర్ లో ఈ విద్యా సంవత్సరం నుండి సీబీఎస్ఈ విధానాన్ని అమలు చేయడంపట్ల కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. మానవీయ విలువలను పెంపొదిస్తూ దేశ భవిష్యత్ కోసం నవ తరాన్ని తయారు చేయడంలో సరస్వతి శిశు మందిర్ ఎంతో కీలక పాత్ర పోషిస్తున్నాయని కొనియాడారు. శిశు మందిర్ లో చదువుకోవడంవల్లే తాను ఈ స్థాయికి చేరుకుని ప్రజలకు సేవ చేయగలుగుతున్నానని చెప్పారు. శనివారం కేంద్ర మంత్రి బండి సంజయ్ కరీంనగర్ లోని శ్రీ సరస్వతి శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా శిశు మందిర్ నూతన భవన నిర్మాణ పనులను, తరగతి గదులను సందర్శించారు. భవన నిర్మాణ పనుల వివరాలను అడిగి తెలుసుకోవడంతోపాటు పనుల పురోగతిపట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ ఈ స్కూల్ భవిష్యత్ తరాలకు, విద్యా ప్రగతికి నూతన దిశగా మార్గనిర్దేశం చేస్తుందన్న విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ విద్యా సంవత్సరం నుండి సి బి ఎస్ ఈ ప్రారంభించడం సంతోషదాయకమని పేర్కొన్నారు. "శిశుమందిరాలు సమాజ పరిరక్షణలో, మానవీయ విలువల పెంపొందింపులో, దేశ భవిష్యత్ కోసం విలువైన కొత్త తరాన్ని తయారు చేయడంలో ఎంతో కీలక పాత్ర పోషిస్తున్నాయి. నేను ఈ స్థాయిలో ఈ దేశానికి సేవ చేసే స్థాయికి చేరుకోవడానికి శిశుమందిర్ విద్యే పునాదిగా నిలిచింది. శిశుమందిర్ లో చదువుకోవడం నా అదృష్టంగా భావిస్తున్నాను," అని తెలిపారు. శ్రీ సరస్వతి శిశు మందిర్ నూతన భవన నిర్మాణానికి తన వంతుగా ఆర్థిక సహాయ సహకారాలు తప్పకుండా అందిస్తానని హామీ ఇచ్చారు. విద్యార్థుల ఉత్తమ భవిష్యత్తు కోసం తాను ఎల్లప్పుడూ తోడుగా ఉంటానని భరోసా ఇచ్చారు. అట్లాగే శిశు మందిర్ పూర్వ విద్యార్థులంతా శిశు మందిర్ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని, తగిన ఆర్థిక సహాయ సహకారాలు అందించాలని కోరారు. వీరితోపాటు తరగతి గదిలోనే దేశ భవిష్యత్తు రూపుదిద్దుకుంటుందనే విశ్వసించే జాతీయవాదులు, దాతలందరూ సరస్వతి శిశు మందిర్ కు ఆర్థికంగా సహాయ సహకారాలు అందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాధవరం కాంతారావు, అజితేష్ (బిల్డర్), ఇంజినీర్ రాఘవ కృష్ణ, సమితి అధ్యక్షులు డాక్టర్ చక్రవర్తుల రమణాచారి, కార్యదర్శి ఎలగందుల సత్యనారాయణ, పాఠశాల కార్యదర్శి ఇంజనీర్ కోల అన్నారెడ్డి, విభాగ్ కార్యదర్శి మేచినేని దేవేందర్ రావు, పాక సత్యనారాయణ, గోనె భూమయ్య, దావులూరి మురళీధర్, గట్టు శ్రీనివాస్, గుగ్గిలపు రమేష్, డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్, రాపర్తి శ్రీనివాస్, డాక్టర్ నాళ్ల సత్య విద్యాసాగర్, సీఏ నిరంజనాచారి, పులాల శ్యామ్, మూల ప్రభాకర్ రెడ్డి ఆచార్యుల బృందం ఈ కార్యక్రమానికి హాజరై విలువైన సూచనలు చేశారని పాఠశాల ప్రిన్సిపాల్ సముద్రాల రాజమౌళి తెలిపారు.

# హిందూ ఏక్తా యాత్ర విజయవంతం చేయాలి

## - రామంచ మహేందర్ రెడ్డి, బిజెపి మండల అధ్యక్షులు



హుస్నాబాద్ ప్రతినిధి, మే 17 (తెలంగాణ పత్రిక):ఈనెల 22న ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో జరిగే హిందూ ఏక్తాయాత్రను విజయవంతం చేయాలని అక్కన్నపేట మండల బిజెపి అధ్యక్షులు రామంచ మహేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. అనంతరం హిందూ ఏక్తా యాత్ర పోస్టర్ ను ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో యువజన సంఘాల అభిమానులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని హిందువులు ఐకమత్యంగా ఉంటే బంగ్లాదేశ్ లో పాకిస్తాన్ లో జరిగినటువంటి అరాచకాలను మొదట్లోనే ఖండించిన వాళ్ళం అవుతామని, కావున హిందువులంతా ఏకం కావాల్సిందిగా విజ్ఞప్తిచేస్తున్నామని అన్నారు. మండల శాఖ అధ్యక్షులు రామంచ మహేందర్రెడ్డి అసెంబ్లీ కో కన్వీనర్ వేణుగోపాల్ రావు,మండల ప్రధాన కార్యదర్శి మడక రవికుమార్, మోహన్ నాయక్, గుగులోతు తిరుపతి నాయక్ , జంగాపల్లి శ్రీనివాస్, బానోతు అనిల్, లావుడ్య సురేష్ రైనా, లకుపతి నాయక్, సంతోష్ నాయక్ , కనకయ్య స్వప్న సిరికొండ జగదీశ్వర చారి, తిరుపతి నాయక్ పాల్గొన్నారు.

## దళిత ఎంపీని అవమానించిన

# అధికారులపై చర్యలు తీసుకోవాలి

- రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ కు పిర్యాదు.- డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్



దుబ్బాక ప్రతినిధి, మే17(తెలంగాణ పత్రిక):సరస్వతి పుష్కరాలలో పెద్దపల్లి ఎస్సీ ఎంపి వంశీకృష్ణ ను అహ్వానించకుండా కుల వివిక్ష, పాటించి అంటరానితనం పాటించిన వారిపై చర్యలు తీసుకోవాలని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ దేవాదాయ శాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలని శనివారం రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యకు పిర్యాదు చెయ్యడం జరిగిందన్నారు. అహ్వాన పత్రికలలో ఎంపి ఫోటో పెట్టకపోవడం, అహ్వానించకపోవడం తగదన్నారు. ఎంటని అందోళన వ్యక్తం చేశారు. దేవదాయ శాఖ అధికారుల పై ఎస్సీ ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం కింద కేసు నమోదు చెయాలన్నారు.పిర్యాదుకు స్పందించిన చైర్మన్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి నొటిస్ జారి చేశారని శంకర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయవాది దివాకర్ పూలే, వివిధ సంఘాల నాయకులు బిట్ల వెంకటేశ్వర్లు, రాజు వస్తాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఏపీకే ఫైల్స్, తెలియని వెబ్సైట్లతో జాగ్రత్తగా ఉండాలి

**- అప్రమత్తతో సైబర్ నేరాల బారిన పడకుండా అడ్డుకోగలం-ఈవారం జిల్లా వ్యాప్తంగా 15 సైబర్ ఫిర్యాదుల స్వీకరణ- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్**

తెలంగాణ పత్రిక–బోథ్ ఆర్సీ–మే 17 :- ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్స్, ఏపీకే ఫైల్స్, నకిలీ వెబ్సైట్స్, స్టాక్ మార్కెట్ ఫ్రాడ్ లాంటి నూతన పద్ధతులను వినియోగిస్తున్న సైబర్ క్రైమ్ నేరగాళ్లు మోసపోయామని తెలిసిన వెంటనే జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సంప్రదించాలి. ప్రస్తుత సమాజంలో సైబర్ నేరగాళ్లు నూతన పద్ధతులను ఉపయోగించి ప్రజలను మోసగిస్తున్న సందర్భంలో ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ ప్రజలందరికీ అవగాహన అప్రమత్తతతోనే సైబర్ నేరాలను అడ్డుకోగలమని తెలియజేశారు. ప్రస్తుతం వాట్సాప్ నందు టెలిగ్రామ్ నందు సోషల్ మీడియాలలో ఏపీకే ఫైల్స్ రావడం వాటి ద్వారా మొబైల్ కంట్రోల్ సైబర్ నేరగాళ్ల చేతుల్లోకి వెళ్లడం లాంటి సంభవిస్తుందని వాటిని అడ్డుకోవడానికి అప్రమత్తత ప్రధానాస్త్రంగా ఉంటుందని తెలిపారు. ఒకవేళ మోసగాళ్ల చేత మోసపోయినట్లయితే వెంటనే (గోల్డెన్ హవర్) లో జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930కి లేదా సైబర్ క్రైమ్ వెబ్సైట్ నందు ఫిర్యాదు చేయడం మొదటి కర్తవ్యం గా వ్యవహరిస్తుందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఈ వారం రోజులకు గాను 15 ఫిర్యాదులు అందాయని తెలిపారు అందులో ముఖ్యంగా సైబర్ క్రైమ్ నేరస్తులు వినియోగిస్తున్న నూతన పద్ధతులు ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్, లోన్ ఫ్రాడ్, యూపీఐ ఫ్రాడ్, ఏపీకే ఫైల్స్, నకిలీ వెబ్సైట్లు, స్టాక్ మార్కెట్ ఫ్రాడ్ లాంటిది జరుగుతున్న నేపథ్యంలో ప్రజలందరూ ముఖ్యంగా యువత మాయమాటలకు నమ్మి మోసపోకుండా ఉండాలని తెలిపారు. సైబర్ క్రైమ్ నేరగాళ్లు వినియోగిస్తున్న పద్ధతిని తెలియజేస్తూ ఇన్వెస్ట్మెంట్ రాడ్లు ముఖ్యంగా డబ్బులను వారి సొంత వెబ్సైట్ ల నందు ఇన్వెస్ట్మెంట్ చేసిన దానికన్నా ఎక్కువగా చూపిస్తారని ఒకవేళ డబ్బులను తీయాలి అనుకుంటే రాకుండా ఉంటాయని ఉదాహరణను తెలియజేశారు. ఆదిలాబాద్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక వ్యక్తి కి వాట్సప్ ద్వారా బిజినెస్ చేస్తూ, ఇన్వెస్ట్మెంట్ చేస్తూ డబ్బులు ఆర్జించవచ్చు అని తెలిపి టెలిగ్రామ్ ద్వారా



బాధితునికి ఒక లింకును పంపగా అతను హోటల్స్ కు రేటింగ్స్ ఇవ్వాలి అని తెలియజేశారని, దానికి నమ్మి దాదాపు 40 వేల రూపాయలు బాధితుడు యూపీఐ ద్వారా చెల్లించడం జరిగిందని తెలిపారు. బేల మండలంలోని ఒక వ్యక్తికి, జనంలో ప్రజాదారణ పొందిన ఒక ప్రైవేటు వ్యక్తి పేరు పై నుండి మీకు ఆర్థిక సహాయం చేస్తామని చెప్పి బాధితుని వద్ద నుండి అకౌంట్ కు సంబంధించిన వివరాలను తీసుకొని బాధితుని వద్ద నుండి 21 వేల రూపాయలను సైబర్ నేరగాళ్లు తస్కరించడం జరిగింది. అదేవిధంగా ఆదిలాబాద్ రూరల్ పరిధిలో సామాజిక మాధ్యమంలోని ఇంస్టాగ్రామ్ లో ఒక ఫేక్ అకౌంట్ ని క్రియేట్ చేసి ఆ వ్యక్తి పేరు పై కుటుంబ సభ్యులకు,మిత్రులకు శ్రేయోభిలాషులకు వీడియో కాల్స్ మరియు మెసేజ్ లు చేస్తూ వేధించడం జరుగుతుందని ఫిర్యాదుతో ఇంస్టాగ్రామ్ కు జిల్లా పోలీసుల తరఫున ఫేక్ అకౌంట్ ను తీసివేయాలని నివేదికను సమర్పించడం జరిగింది. జైనథ్ మండలంలోని ఒక వ్యక్తికి ముద్ర ఫైనాన్స్ ద్వారా లోన్ వచ్చిందంటూ వీడియో కాల్ ద్వారా ఫోన్ చేసి బాధితుడు కొంత డబ్బులను ముందుగా కట్టాలని తెలియజేస్తూ అతని వద్ద నుండి దాదాపు 22150/- రూపాయలను అతని వద్ద నుండి తస్కరించడం జరిగిందని తెలిపారు.

# విత్తనాలు కొరత లేకుండా చూడాలి

**ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్**

సత్తుపల్లి, మే 17, (తెలంగాణ పత్రిక)ఖరీఫ్ పంట వస్తున్న సందర్భంగా ముందు జాగ్రత్తగా ఉండి రైతు అన్నల పంటలకు విత్తనాలు కొరత లేకుండా అందించాలని సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పేర్కొన్నారు. సత్తుపల్లి పట్టణంలో సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో శుక్రవారం ఖరీఫ్ పంట దృష్ట్యా సత్తుపల్లి నియోజకవర్గం అగ్రికల్చర్ ఏడిడి ఆధ్వర్యంలో సత్తుపల్లి నియోజకవర్గం 5 మండలాల ఏవో లతో, ఎఈవో లతో, సొసైటీ సీఈవో లతో ఎమ్మెల్యే రాగమయి దయానంద్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఖరీఫ్ పంట సాగుకు రైతు అన్నలకు విత్తనాలు కొరత లేకుండా చూడాలి అని , నకిలీ విత్తనాలు ద్వారా రైతు సోదరులు నష్ట పోకుండా చూడాలి అని , నకిలీ విత్తనాలు అమ్మిన వారిపై కఠిన శిక్షలు ఉంటాయి అని, సత్తుపల్లి నియోజకవర్గం లో అన్ని పెర్టీ లైజర్స్ షాప్స్ ను అధికారులు తనిఖీ చేయాలనీ ఈసారి రుతుపవనాలు ముందుగానే వస్తున్నాయి.. వర్షాలు మంచిగా వస్తాయి అని వాతావరణ శాఖ సమాచారం.. అని గ్రామాల్లో రైతు సోదరులకు నిత్యం అందుబాటులో ఉండండి. అని రైతు వేదికల్లో రైతు సోదరులకు ఎప్పటికప్పుడు ఆధునిక వ్యవసాయ రంగం గురించి తెలియజేయ్యండి అని రైతు ల భూమి సారం బట్టి వారికీ తగిన వ్యవసాయ పంట అందించండి. అని కల్తీ పురుగు మందులు లేకుండా చుడండి అని కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ప్రభుత్వం అని రైతు సంక్షేమ ప్రభుత్వం అని జీనుగు విత్తనాలను మార్కెట్ లో తప్పుదోవ పట్టించకండి అని



అన్నారు. తెలంగాణ రాష్ట్ర మంత్రి రేవంత్ రెడ్డి , తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు ఆధ్వర్యంలో వ్యవసాయ రంగం లో రైతన్నలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు.. రాష్ట్ర మంత్రివర్యులు బట్టి , తుమ్మల , పొంగులేటి ఆధ్వర్యంలో సత్తుపల్లి నియోజకవర్గం లో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయి అని ఎమ్మెల్యే తెలిపారు. .రైతు భీమా, రైతు బందు, వరిపంట క్వింటా కు 500 రూపాయలు బోనస్, రైతు పంటకు 24 గంటల ఉచిత కరెంటు ఇవ్వన్నీ కాంగ్రెస్ ప్రభుత్వం లో రైతు సంక్షేమం కోసం నిరంతరం గా కొనసాగుతూనే ఉంటాయి... వరి కొనుగోలు కేంద్రం లో ఆఖరి గింజ వరకు కాంగ్రెస్ ప్రభుత్వం రైతు నుండి కొంటూనే ఉంటుంది. ఈ కార్యక్రమం ఎఎంసి చైర్మన్ దోమ ఆనంద్ బాబు, కల్లూరు ఎఎంసి చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, అగ్రికల్చర్ ఏడి, సత్తుపల్లి, వేంసూరు, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ ఏవో లు, ఏఈవో లు, సొసైటీ సీఈవో లు మరియు సీనియర్ నాయకులు చల్లగుళ్ల నరసింహ రావు పాల్గొన్నారు...

# స్టోరేజ్ వాటర్ డ్రైనేజ్ వాటర్ తో దోమల సమస్య, స్పందించినయువ నాయకుడు పెరుమాండ్ల సురేష్

**- సమస్యను పరిష్కరించిన అధికారులు, ప్రత్యేకంగా గ్రామపంచాయతీ సెక్రటరీ కి వారి సిబ్బందికి వారు ధన్యవాదాలు తెలియజేశారు**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మే 17 ( తెలంగాణ పత్రిక ) తలకొండపల్లి మండల కేంద్రంలో నీ మొదటి వార్డులో అండర్ డ్రైనేజ్ స్టోరేజ్ మరియు దోమల బెడద సమస్య వల్ల కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకొని పలుమార్లు వినతి పత్రాలు సమర్పించిన లాభం లేదంటూ కాలనీవాసుల విజ్ఞప్తి మేరకు తనవంతుగా తలకొండపల్లి యువ నాయకుడు పెరుమండ్ల పెరుమండ్ల సురేష్ బీఈడీ చొరవ తీసుకొని వారి ఆరోగ్య భద్రతను దృష్టిలో పెట్టుకొని సంబంధిత గ్రామ పంచాయతీ అధికారి సెక్రటరీ కి అక్కడ ఉన్న సమస్యను సామాజిక మాధ్యం ద్వారా ఫోన్లో మాట్లాడి ఆ కాలనీవాసుల సమస్యను గుర్తించి వీలైనంత తొందరలో డ్రైనేజ్ స్టోరేజ్ దోమలు బెడద నుంచి విముక్తి చేయవలసిందిగా కోరుతూ దోమల బెడదను నివారించుటకై కావలసిన కావలసిన కెమికల్స్ స్ప్రే ను ఉపయోగించి పిచికారి చేయగలరని వారి దృష్టికి తీసుకపోవడంతో గ్రామపంచాయతీ సెక్రటరీ తక్షణమే సానుకూలంగా స్పందించి వీలైనంత తొందరలో ఆ యొక్క సమస్యను కెమికల్ స్ప్రే ద్వారా డ్రైనేజ్ స్టోరేజ్ దోమల బెడద సమస్యను నివారించుటకై కృషి చేస్తానంటూ తెలియజేసిన తదనంతరం



గ్రామపంచాయతీ సిబ్బంది స్టోరేజ్ లో కెమికల్ స్ప్రే దోమల స్ప్రేను పిచికారి చేస్తున్నందుకు ప్రత్యేకంగా గ్రామపంచాయతీ సెక్రటరీ కి వారి సిబ్బందికి ధన్యవాదాలు తెలియజేస్తూ.... గ్రామ ప్రజలు కూడా మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని బాధ్యతాయుతంగా ఉంటూ ఎలాంటి డెంగ్యూ మలేరియా వంటి అనారోగ్యాలు దరిచేరకుండా జాగ్రత్తలు వహిస్తూ ఆరోగ్యంగా ఉండాలని తలకొండపల్లి యువ నాయకుడు పెరుమాండ్ల సురేష్ కోరడం జరిగింది.

# పేదలకు ఇళ్ల స్థలాలు దక్కేవరకు పోరాటం

**- ఇందిరమ్మ ఇళ్లకు కొమరం భీం కాలనీ పేదలు అర్హులు కాదా? ప్రభుత్వానికి వీరి బాధలు పట్టవా ?-సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు -కొమరం భీం కాలనీవాసులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ప్రదర్శన ఎమ్మార్వో కార్యాలయం ఎదుట ధర్నా**

కొత్తగూడెం టౌన్ మే 17 ( తెలంగాణ పత్రిక) పేదలకు ఇళ్లు ఇళ్ల స్థలాలు దక్కేవరకు పోరాటం కొనసాగిస్తామని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు అన్నారు. కొమరం భీం కాలనీలో గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్న పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని స్థానిక కొమరం భీం కాలనీ నుండి చుంచుపల్లి ఎమ్మార్వో ఆఫీస్ వరకు ప్రదర్శన నిర్వహించి అనంతరం ఎమ్మార్వో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కొమరం భీం కాలనీలో గత ఏడు సంవత్సరాల నుండి ఇల్లు లేని పేదలు గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్నారని ప్రభుత్వాలు మారుతున్న వీరికి ఇళ్ల స్థలాలు మాత్రం ఇవ్వడం లేదని ఆయన ఆరోపించారు.ఎండా వాన చలిలో ఎన్ని ఇబ్బందులు వచ్చినా అక్కడే నివాసం ఉంటున్నారని అన్నారు.ఎన్నికలకు ముందు పేదలందరికీ ఇల్లు ఇళ్ల స్థలాలు పంపిణీ చేస్తామని హామీ ఇస్తూ గెలిచిన తర్వాత ఓడ దాటాక బోడ మల్లయ్య అన్న చందంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.ప్రభుత్వం తీసుకొచ్చిన ఇందిరమ్మ ఇళ్ల పథకం కొమరం భీం కాలనీ పేదలకు వర్తించదా? వారు పేదవారు కాదా అని ప్రశ్నించారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం అర్హులైన పేదలకు ఇళ్ల



స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.పేదలకు ఇళ్ల స్థలాలు దక్కేవరకు పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు.ఇళ్ల స్థలాలు దక్కేవరకు పేదలు ఐక్యంగా ఉద్యమించాలని,పేదల పోరాటానికి ఎర్రజండా ఎప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. అనంతరం సీనియర్ అసిస్టెంట్ కళావతికి ప్రజల వ్యక్తిగత దరఖాస్తులు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లిక్కి బాలరాజు రేపాకుల శ్రీనివాస్ జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్ నాయకులు డి వీరన్న బాలకృష్ణ రాములు రఘు రమ సంధ్య నాగదుర్గ రుహీనా రసూల్ నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన విద్య కావాలంటే ప్రభుత్వ పాఠశాలలో చదవాలి

సదాశివపేట,మే 17, (తెలంగాణ పత్రిక ):సదాశివపేట మండలం. ఈరోజు సదాశివపేట మండలంలోని ఆత్మకూర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు టీచర్స్ తో కలిసి మాలాపహాడ్ గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో 5వ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులను ఆత్మకూర్ ఉన్నత పాఠశాలలో చేర్పించాలని ఇంటింటికి వెళ్లి తెలపడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు. 5వ తరగతి చదివిన 8మంది విద్యార్థులను ఆత్మకూర్ ఉన్నత పాఠశాలకు పంపించాలని తల్లిదండ్రులకు తెలిపి పాఠశాలలో అందుబాటులో గల కంప్యూటర్ విద్య, ఉచిత పాఠ్య మరియు నోటు పుస్తకాలు, ఉచిత రెండు జతల యూనిఫాం లు, ఆర్ఓటివాటర్ ఫిల్టర్ ద్వారా మంచినీళ్లు, మంచి అనుభవం కలిగిన టీచర్స్ ఉన్నారని, నాణ్యమైన విద్య కావాలంటే ప్రభుత్వ బడులోనే చేర్పించాలని తెలుపగా విద్యార్థులను పాఠశాలలో చేర్పించేందుకు సమ్మతి తెలిపారని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో



ఆత్మకూర్ హై స్కూల్ ఉపాధ్యాయులు తాజుద్దీన్, సందీప్ కుమార్, శ్రీనివాస్ రావు, నరేందర్ రాజు, గోపాల్ , మాలాపహాడ్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు విజయరావు, పిటిఐ శంకర్, హజారుద్దీన్, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మోడీ లేకపోతే అంతా జీరోనే

**ఎన్డీఏ కూటమి యన్ సి పి రాష్ట్ర అధ్యక్షులు మద్దిశేటి సామేలు**



సత్తుపల్లి మే 17 (తెలంగాణ పత్రిక): దేశ రాజకీయాలలో అత్యంత కీలకమైన నిర్ణయాలు తీసుకోవడంలో, దేశ ప్రజల సంక్షేమం కోసం అసమ్మతి రాజకీయ పార్టీలను కూడగట్టి ఎన్డీఏ కూటమిగా ఏర్పడి దేశ రాజకీయాలల్లో కీలకమైన మార్పులతో తన రాజకీయ చాతుర్యాన్ని చాకచక్యంగా ప్రదర్శించి హ్యాట్రిక్ ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీ ఎన్నిక కావడం ఆయన మేధాశక్తికి నిదర్శనమని ఎన్డీఏ కూటమి యన్ సి పీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు,ఆంధ్రప్రదేశ్ ఇన్చార్జి మద్దిశెట్టి సామేలు అన్నారు. శనివారం ఆయన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ జూన్ 10వ తేదీన నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర రాజధాని హైదరాబాదులో భారీ బహిరంగ సభను నిర్వహించనుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ పవర్, రాజ్యసభ సభ్యురాలు పార్లమెంటరీ ఉమెన్స్ ఎంపవర్మెంట్ కమిటీ మెంబర్ సునైత్ర పవర్ హాజరుకానున్నట్లు తెలిపారు. ఎన్డీఏ కూటమిలో భాగంగా తెలుగు రాష్ట్రాల్లో యన్ సి పి కార్యకలాపాలను కొనసాగిస్తూ రాజకీయంగా ఎదిగేందుకు బహిరంగ సభతో తొలి అడుగు వేయనున్నట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో నరేంద్ర మోడీ నాయకత్వంలో ఎన్డీఏ కూటమి ద్వారా యన్ సి పీ తెలుగు రాష్ట్రాల్లో అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో తమ అభ్యర్థులను బరిలో దింపి తెలుగు రాష్ట్రాల్లో పాగా వెయ్యనున్నట్లు సూచనప్రాయంగా తెలియజేశారు. ఇప్పటి వరకు సంఘాల నాయకుడిగా ప్రజలకు సేవలు అందించిన తను యన్ సి పీ ద్వారా ప్రజలకు సేవలందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో పార్టీ అభివృద్ధి కోసం జిల్లా, మండల నాయకత్వాన్ని బలపరిచేందుకు అధ్యక్ష కార్యదర్శులను నియమిస్తున్నట్లు తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఇల్లెందు మండల అధ్యక్షులుగా కిన్నెర రామకృష్ణ, ఉపాధ్యక్షులుగా బానోత్ సుమన్, ప్రధాన కార్యదర్శిగా ధారావత్ బాలాజీ, టేకులపల్లి మండల అధ్యక్షులుగా పూనెం శ్రీను,అశ్వాపురం మండల అధ్యక్షులుగా గుంపెన మంగపతిరావు,బుర్గంపాడు మండల అధ్యక్షులుగా కుంజా నాగబాబు,పాల్వంచ మండల అధ్యక్షులుగా పర్స సతీష్, సత్తుపల్లి నియోజకవర్గ ఇన్చార్జిగా చెవుల నరేష్ లకు నియమాక పత్రాలను అందజేసినట్టు తెలిపారు. ఈ నియామకాలను ఎన్సీపీ పార్టీ జాతీయ అధ్యక్షులు మరియు మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ పవార్ కి, ఎన్సీపీ యూత్ జాతీయ అధ్యక్షులు ధీరజ్ శర్మకి, ఎన్సీపీ పార్టీ జాతీయ కార్యాలయం న్యూ ఢిల్లీ కి పంపడం జరుగుతుందని తెలిపారు.

# కార్యకర్తల ఏకాభిప్రాయంతోనే స్థానిక ఎన్నికలలో అభ్యర్థులకు టికెట్లు:ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



నర్సంపేట మే 17 (తెలంగాణ పత్రిక) నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ సంస్థాగత సన్నాహక ఎన్నికల సమావేశంముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి , పీసీసీ పరిశీలకులు, ఎమ్మెల్సీ అమీర్ అలీ ఖాన్, మేడి రవిచంద్ర, డీసీసీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలను శ్రమను పార్టీ గుర్తిస్తుందని, పార్టీ నాయకులు, కార్యకర్తల ఏకాభిప్రాయంతోనే స్థానిక సంస్థల ఎన్నికలలో అభ్యర్థులకు టికెట్లు అని ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి స్పష్టం చేశారు. ఎమ్మెల్సీ అమీర్ అలీ ఖాన్ మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే నర్సంపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలంగా , ఏకతాటిపై ఉందని అన్నారు. డీసీసీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ మాట్లాడుతూ వరంగల్ జిల్లాలో మాధవ రెడ్డి సీనియర్ నాయకులు అని వారికీ అధిష్ఠానం తగిన స్థానం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. పార్టీ పదవులు చేపట్టిన వారు కార్యకర్తలను సమన్వయం, నాయకులను సమన్వయం చేసుకొని మరింత మెరుగ్గా పని చేయాలని కోరారు. కార్యక్రమంలో పీసీసీ మెంబర్ సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, నర్సంపేట మార్కెట్ ఛైర్మెన్ పాలాయి శ్రీనివాస్, నెక్కొండ మార్కెట్ ఛైర్మెన్ రావుల హరీష్ రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు దేవేందర్ రావు, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు పార్వతమ్మ, నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జగన్ మోహన్ రెడ్డి, మండల అధ్యక్షులు బక్కి అశోక్, గోపాల్ నాయక్, హరిబాబు, పీఏసీఎస్ చైర్మెన్లు దామోదర్ రెడ్డి, రమణా రెడ్డి, నెక్కొండ పట్టణ అధ్యక్షుడు హరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

# అడ్డగోలుగా అటవీభూముల ఆక్రమణ

**- వందలాది జామాయిల్ చెట్ల నరికివేత - విషయం తెలిసిన పట్టించుకోని అటవీ శాఖ అధికారులు- అంతామాఇష్టం అంటున్న ఆక్రమణ దారులు**





మఠంపల్లి, మే 17(తెలంగాణ పత్రిక )సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం గుర్రంబోడు తండా సర్వే నెంబర్ 540 లో దక్కన్ సిమెంట్స్ వారు ఫారెస్ట్ శాఖ వారికి 108 ఎకరాల ప్రభుత్వభూమి ని ఇవ్వడం జరిగింది. ఇట్టి భూమి లో వందల జామాయిల్ చెట్లను పెంచడం జరిగింది. కానీ మండలంలోని మంచ్య తండా కు చెందిన కొందరు వ్యక్తులు సుమారు 30ఎకరాల మేరకు అక్రమంగా ఆక్రమించి అందులో ఉన్న వందలాది జామాయిల్ చెట్లను నరికి ఆయొక్క భూమి ని ఆక్రమించుకున్నారు. నిద్రవస్థలో ఉన్న అటవీ అధికారులు ఇప్పటి వరకు అటువైపు గా కన్నెత్తి చూసిన దాఖలాలు లేవనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి అటవీ భూములను ఆక్రమించి చెట్లను నరికిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో ప్రపంచ రక్తపోటు దినోత్సవం సందర్భంగా అవగాహన సదస్సు





కొత్తగూడెం టౌన్ మే 17 ( తెలంగాణ పత్రిక ) కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో 17.05.2025 ప్రపంచ రక్తపోటు దినోత్సవం సందర్భంగా అవగాహన సదస్సును సింగరేణి మెడికల్ %ౖ% హెల్త్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో కొత్తగూడెం ఏరియా జి.ఎం. ఎం.షాలేం రాజు అధ్యక్షతన కొత్తగూడెం ఏరియా రుద్రంపూర్ డిస్పెన్సరీ మెడికల్ ఆఫీసర్ ఎం పరశురాములు సమక్షంలో కొత్తగూడెం ఏరియాలోని జిఎం కార్యాలయ సిబ్బందికి డాక్టర్ డి . లలిత, హెల్త్ ఆఫీసర్, మెయిన్ హాస్పిటల్ తో అవగాహన సదస్సును ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం అని ప్రతి ఒక్కరు వారి వారి వ్యక్తిగత జీవితాలలో మంచి ఆరోగ్య అలవాట్లను అలవర్చుకోవాలని అన్నారు, అలాగే శారీరక శ్రమ అనగా వ్యాయామం తప్పనిసరిగా వారి వెసులుబాటును బట్టి ఉదయం, సాయంత్రం సమయాన్ని కేటాయించాలని తెలియజేశారు. ఈ సంవత్సరం యొక్క ప్రపంచ రక్తపోటు దినోత్సవం యొక్క ముఖ్య ఉద్దేశం " మీ రక్తపోటును ఖచ్చితంగా కొలవండి, దానిని నియంత్రించండి, ఎక్కువ కాలం జీవించండి ", అని అనగా ప్రతి ఒక్కరు వారి రక్తపోటుకు సంబంధించిన వివరాలను కచ్చితంగా తెలుసుకొని ఉండాలని అన్నారు.రక్తపోటు అనేది దీర్ఘకాలంగా మన శరీరంలో సంభవించే మార్పు అని, రక్తపోటుకు గుండెకు ప్రత్యేక సంబంధం ఉంటుంది అని, గుండెకు సంబంధించిన ప్రమాదాల కారకాలలో రక్తపోటు ప్రధానమైనదని, ఇది అత్యంత సాధారణమైన హృదయ సంబంధిత రోగాలను కలగజేస్తుందని, రక్తపోటు పెరిగితే గుండె, మెదడు, కిడ్నీలు మొదలైనవి చెడిపోయే అవకాశం ఎక్కువగా ఉంటుందని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా చాలామంది రక్తపోటుతో బాధపడుతున్నారని, వారికి రక్తపోటు పై అవగాహన సరిగా లేనందున దానిని అరికట్టుకొనుటలో విఫలమై ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు ప్రతి ఐదుగురిలో ఒకరికి మాత్రమే రక్తపోటు అదుపులో ఉంటుందని అన్నారు. అలాగే ఒక్కొక్కరికి ఒక్కోలా వారి రక్తపోటు ఉంటుంది, కొంతమందికి త్వరగారక్తపోటు అర్థమవుతుందని కొందరికి తొందరగా కాదు అని అందువలన రక్తపోటు పరీక్షను తరచుగా చేసుకుంటూ మంచి ఆహారపు అలవాట్లను పాటించాలని సూచించారు. అలాగే ఎవరికైనా రక్తపోటు ఉన్నట్లయితే తగు జాగ్రత్తలు ఆహారపు అలవాట్లను పాటించినట్లయితే రక్తపోటు నియంత్రణలో ఉంటుందని ప్రతి ఒక్కరూ వారి వారి వ్యక్తిగత జీవితాలలో తప్పనిసరిగా వారి ఆరోగ్యాల పట్ల అవగాహన కలిగి ఉండాలని ఈ సందర్భంగా కార్యాలయంలో పనిచేస్తూ, ఈ కార్యక్రమానికి హాజరైన ఉద్యోగులకు, అధికారులకు తెలియజేశారు. అనంతరం రక్తపోటు దినోత్సవ సందర్భంగా కొత్తగూడెం ఏరియా జిఎం చేతుల మీదుగా రక్తపోటు వివరాలకు సంబంధించిన పత్రాలను విడుదల చేసి హాజరైన ప్రతి ఒక్కరికి వాటిని అందించి రక్తపోటు నియంత్రణలో ఉంచుకోవాలని తెలియజేశారు. అలాగే హాజరైన ప్రతి ఒక్కరికి రక్తపోటు పరీక్షను నిర్వహించి రక్తపోటు ఉన్నవారికి తగు జాగ్రత్తలను, సూచనలను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా జిఎం ఎం. షాలేం రాజు తో పాటు కొత్తగూడెం ఏరియా ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్ ఎస్ఓటు జిఎం జీవీ కోటిరెడ్డి, ఏరియా ఇంజనీర్ కే.సూర్యనారాయణ రాజు, డిజిఎం (పర్సనల్) బి.శివ కేశవరావు, ఎస్ఓఎం ఎన్విరాన్మెంట్ తోట సత్యనారాయణ, ఇంచార్జ్ పర్చేస్ బి. మాధవ్, ఇంచార్జ్ క్వాలిటీ మదన్మోహన్, సీనియర్ పిఓలు మజ్జి మురళి, జి. సంఘమిత్ర, ఐటీ మేనేజర్ కే. శేషశ్రీ, మెడికల్ సూపరిడెంట్ డాక్టర్ ఎం.పరశురాములు, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ డి.లలిత, జిఎం ఆఫీస్ సిబ్బంది, మెడికల్ డిపార్ట్మెంట్ సిబ్బంది పాల్గొన్నారు.

## వదిలివేయబడిన వాహనాలను గుర్తించి 6 నెలల్లోగా తీసుకుపోవాలి

### కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర



కామారెడ్డి, మే 17,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి జిల్లాలో వివిధ ప్రాంతాలలో వదిలివేయబడ్డ లేదా పట్టబడిన వాహనాలను చట్టపరమైన ప్రక్రియలో భాగంగా జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో వేలం వేయడం జరుగుతుంది. ప్రస్తుతం 217 వాహనాల (211 టూవీలర్లు, 3 త్రీ వీలర్లు, 3 ఫోర్వీలర్లు) కామారెడ్డి జిల్లా పోలీస్%ఎ% కార్యాలయ ఆవరణలో భద్రపరచబడ్డాయి.వాహన యజమానులు తమ వాహనాన్ని గుర్తించి, సరైన ధ్రువపత్రాలతో పోలీస్ మోటార్ ట్రాన్స్పోర్ట్ అధికారి శ్రీ ఏ. నవీన్ కుమార్ ( 8712525970 / 8712686111) ను సంప్రదించి, ధ్రువపత్రాలను చూపించి వాహనాన్ని తీసుకువెళ్లాలని.యజమానులు వాహనాన్ని తిరిగి పొందేందుకు 6 నెలల గడువు కలదు. గడువు పూర్తి అయిన తర్వాత, వాహనాలు Abandoned /Unclaimed Unknown propertyగా పరిగణించబడి వేలం వేయడం జరుగుతుంది.వాహనాల పూర్తి వివరాలు కామారెడ్డి జిల్లా పోలీస్ శాఖ అధికారిక సోషల్ మీడియా ఖాతాల్లో పొందుపరచబడ్డాయి:Twitter: https://twitter.com/sp_kamareddy Facebook: https://www.facebook.com/sp.kamareddy1/ఈ అవకాశాన్ని వాహన యజమానులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ శ్రీ యం. రాజేష్ చంద్ర సూచించారు.

## భక్త మార్కండేయ స్వామి విగ్రహ ప్రతిష్టకు హాజరైన పరమేశ్వర్ రెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మే 17 ( తెలంగాణ పత్రిక ) ఉప్పల్ డివిజన్ లక్ష్మీనారాయణ కాలనీలోని శ్రీ అభయాంజనేయ స్వామి రామలింగేశ్వర సహిత సాయిబాబా దేవస్థానంలో శ్రీ భక్త మార్కండేయ స్వామి విగ్రహ స్థిర ప్రతిష్ఠ మహోత్సవం ఘనంగా జరిగింది. శనివారం జరిగిన స్వామివారి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవానికి ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ, కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులతో కలిసి పరమేశ్వర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో లక్ష్మీనారాయణ కాలనీ అధ్యక్షులు లుకాస్ ,కాలనీ పెద్దలు రమేష్ రెడ్డి,నాగేశ్వర్ రావు,ఆలయ కమిటీ అధ్యక్షులు నామని నాగరాజు, గౌరవ అధ్యక్షులు పొన్న యాదగిరి ప్రధాన కార్యదర్శి బాలసుబ్రమణ్యం, ఉపాధ్యక్షులు దూబ కృష్ణ, కోశాధికారి పోచం వేణు, ఆకారపు అరుణ్ ఉపేందర్ రెడ్డి ,సత్తి రెడ్డి సందీప్ భాస్కర్,బ్రహ్మచారి శ్రీధర్ ప్రసాద్ పల్లె రవి ప్రసాద్ దుర్గా ప్రసాద్ రాజ్యు గుప్తా రామ్ బ్రహ్మం, శ్రీహరి,సురేందర్ రెడ్డి మదర్ వలి పూర్ణచందర్ రెడ్డి కృష్ణ శ్రీను వారి లక్ష్మి పుష్ప ఉష ఝాన్సీ పుష్పవతితదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ ప్రభుత్వ దవాఖాన ( యు పి హెచ్ సి )ను సందర్శించిన బిజెపి నాయకులు

### సమస్యల ను అడిగి తెలుసుకున్న ఉప్పల్ డివిజన్ అధ్యక్షులు మార్నెని ఫణింద్ర



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మే 17 ( తెలంగాణ పత్రిక ) ఉప్పల్ ప్రభుత్వ ఆసుపత్రిని అర్బన్ ప్రైమరీ హెల్త్ కేర్ సెంటర్ ను ఉప్పల్ బిజెపి అధ్యక్షులు మార్నెని ఫణింద్ర నేతృత్వంలో డివిజన్ బిజెపి నాయకులు ఉప్పల్ యు పి హెచ్ సి సందర్శించి చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సౌజన్య రాణి ని కలిసి హెల్త్ సెంటర్ లోని సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు అనంతరం ఫణింద్ర మాట్లాడుతూ ఉప్పల్ డివిజన్ జనాభా సుమారు 85000 పైచిలుకు ఉంటుందని ఇంత జనాభా గల ఉప్పల్ కు ప్రైమరీ హెల్త్ సెంటర్ సరిపోదని అన్నారు కేవలం 20 వేల జనాభాకు మాత్రమే సరిపోతుందని అని అన్నారు అంతేకాకుండా పేరుకు మాత్రమే బస్తీ దావాఖానాలు ఏమాత్రం సౌకర్యాలు లేవని అన్నారు, ఇకనైనా ప్రభుత్వం బస్తీ దౌఖానాలు నిరంతర సేవలు అందేలా చూడాలని అన్నారు నేషనల్ హెల్త్ మిషన్ స్కీం కింద పేద మధ్యతరగతి కుటుంబాలకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జీ ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ భారత్ స్కీమ్ తెలంగాణ రాష్ట్రంలో ఈ రాష్ట్ర ప్రభుత్వం ఆచరణలో ఇంకా పెట్టలేదన్నారు ఉప్పల్ డివిజన్లో ఖచ్చితంగా వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి అవసరం ఉందని అవసరమైతే ఈ విషయంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ని మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ ను కలుస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు షామీర్పేట్ ధర్మారెడ్డి తీగ విఠల్ రావు మువిగొండ్ శ్రీధర్ గుప్తా పంజాల శ్రవణ్ గౌడ్ దువ్వాక రమేష్ తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ ఫకీర్ నర్సిరెడ్డి అడపు రమేష్ నామ శ్రవణ్ ఆకుల రిషికేష్ స్వామి గౌడ్ అనిల్ కుమార్ రాజు పాల్గొన్నారు

## నగరం లో తగ్గుతున్న పార్కుల సంఖ్య - కబ్జాలు జరుగుతున్న పట్టించుకోని వైనం

### - గ్రామ పంచాయతీ భూముల లిస్ట్ జాడ లేదు - సర్దార్ రవీందర్ సింగ్



కరీంనగర్ తెలంగాణ పత్రిక మే 17:కరీంనగర్ జిల్లాలో మాజీ మేయర్ , తెలంగాణ రాష్ట్ర సివిల్ సప్లయ్ కార్పొరేషన్ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ....- కరీంనగర్ నగరంలోని ఏర్పాటు చేసిన పార్కులు కబ్జాలు గురవుతున్నాయని గతంలో నగర వ్యాప్తంగా 42 పార్కులు ఉంటే ... ఇప్పుడు 35 పార్కులు మాత్రమే ఉన్నాయని పేర్కొన్నారు.కరీంనగర్ ప్రజాప్రతినిధులు కొత్త కార్యక్రమాన్ని కనుగొన్నారని .పార్కుల స్థలాలను క్లబ్ స్థలాలుగా మార్చేస్తున్నారని ఎద్దేవ చేశారు. మున్సిపల్ పరంగా కోట్ల రూపాయలు దోచుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఒక్కో క్లబ్ కు 3 కోట్ల వరకు వసూళ్లు పాల్పడటం సిగ్గుచేటనీ అన్నారు . క్రీడా స్ఫూర్తి పెంపొందించేందుకు పార్కులను మున్సిపల్ లో రిజిస్ట్రేషన్ చేసుకుంటే ... తాళం వేయడం ఏంటని ... అయ్య జాగీరా అంటూ ధ్వజమెత్తారు. పై గతంలో దోచుకున్న డబ్బు ప్రజలకు తిరిగివ్వాలని ... అవినీతికి పాల్పడ్డ కమిషనర్ పై క్రిమినల్ కేసులు పెట్టాలని అన్నారు. ఎల్ ఆర్ ఎస్ లో కూడా నగర ప్రజలపై భారీ శాతంలో డబ్బులు వసూలు చేస్తున్నారని సర్దార్ రవీందర్ సింగ్ అన్నారు.గ్రామపంచాయతీలో భూములు ఫుల్ ట్యాంక్ లెవెల్ లిస్ట్ ఎక్కడ ఉంది అంటూ ప్రశ్నించారు. లిస్ట్ తయారు చేయకపోవడంలో అధికారులు విఫలం అయ్యారని ... గ్రామపంచాయతీలో అనేక భూములు కబ్జాల గురవుతున్న కూడా పట్టించుకోవట్లేదని మండిపడ్డారు.ప్రభుత్వ భూముల్లో నగర పార్కుల్లో వేలకోట్ల కుంభకోణం జరుగుతుందని సర్దార్ రవీందర్ సింగ్ ఆరోపించారు. సుప్రీం కోర్టు ఇచ్చిన ఆదేశాలు కూడా పట్టించుకోకుండా ... మార్కెట్ స్థలాలను కబ్జా చేస్తున్నారని అన్నారు. నగరంలో మార్కెట్ ఉండగా ... నూతన మార్కెట్ ఏర్పాటు చేయడం ఏంటని ... దోపిడి వ్యవస్థకు చపట్లు కొడుతున్నారని పేర్కొన్నారు . శవాల పై కూడా రాజకీయాలు చేస్తున్నారని ... గతంలో నేను మేయర్ గా రాష్ట్ర సివిల్ సప్లయ్ కార్పొరేషన్ చైర్మన్ గా ఉన్నప్పుడు కుటుంబంలో పెద్దదిక్కు మృతి చెందితే దహన సంస్కారాలకు ఆర్థిక ఇబ్బందులు గురికావడం చూసి దేశంలోనే ఎక్కడలేని విధంగా కేవలం ఒక్క రూపాయికే అంత్యక్రియల కార్యక్రమం చేపట్టామన్నారు దాని మీద కూడా రాజకీయాలు చేస్తూ ... డబ్బుల వసూళ్లకు పాల్పడుతున్నారని ఆరోపించారు.

## యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో వేములవాడ నంది కమాన్ వద్ద మోది దిష్టి బొమ్మ దహనం



వేములవాడ, మే,17, తెలంగాణ పత్రిక:వేములవాడ అర్బన్ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో వేములవాడ నందికమాన్ వద్ద మోడీ దిష్టిబొమ్మ దహనం. కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ బీహార్ లోని దర్భాంగ్ పర్యటనలో పోలీసులు అడ్డుకోవడంతో పాటు అయిన పై రెండు ఎఫ్ఐఆర్లు నమోదు చేయడానికి నిరసిస్తూ వేములవాడ అర్బన్ మండల యూత్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రధాని మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మోడీ, నితీష్ కుమార్, లు రాహుల్ గాంధీకి ప్రజలలో పెరుగుతున్న ఆదరణ చూసి ఎంతగో షాక్ అయ్యారు. దీనికి స్పష్టమైన సంకేతం అన్నారు. నమోదు చేసినట్లు వచ్చిన నిధనితో వారు ఫలిత రాష్ట్రంలో బిజెపి ఎన్డీఏ రాజకీయ ప్రతి కారం కొనసాగుతుందని రుజువు చేస్తున్నాయని, ఎన్డీఏ తీరును నిరసిస్తూ యూత్ కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కొడగాని వెంకటేష్, వేములవాడ నియోజకవర్గ అధ్యక్షులు నేత నవీన్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగ మురళి మరియు లావుడియా శేఖర్, వేములవాడ నియోజకవర్గ మాజీ అధ్యక్షులు ధర్మపురి శ్రీనివాస్ వేములవాడ అర్బన్ మండల అధ్యక్షులు బిట్ల శ్రీనివాస్ సూపర్ దక్షిణ బొమ్మ తిరుపతి రూరల్ మండలం అధ్యక్షులు రోమాల ప్రవీణ్ సోషల్ మీడియా వర్లి ఇయర్ పాకాల వినయ్ గౌడ్ ఇర్ఫాన్ షేక్ గుండెల్లి నరేష్ రోహిత్ వినయ్ నార్ల సాయి మరియు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ని మర్యాదపూర్వకంగా కలిసినకాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు. ఎడవల్లి కృష్ణ



కొత్తగూడెం ఆర్ సి మే 17 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. పాల్వంచ మండల కేంద్రంలోని. స్థానిక కలెక్టరేట్ కార్యాలయంలో. తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు. మల్లు భట్టి విక్రమార్క ని. మర్యాదపూర్వకంగా కలిసి. పార్టీ ఈ జిల్లాలో జరుగుతున్న. పరిణామాలు. ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలో భాగంగా. పేద ప్రజలకు చెరువులో ఉన్నాయని. ఈ పథకాలు. బడుగు బలహీన వర్గాలకు ఆశాజనకంగా ఉన్నాయని. ఉపముఖ్యమంత్రి. మల్లు బట్టి విక్రమార్క కి వివరించడం జరిగింది. రాబోయే రోజుల్లో. కాంగ్రెస్ పార్టీ. ఏ పిలుపునిచ్చిన. పార్టీ శ్రేయస్సు కొరకై పని చేస్తానని. బట్టి విక్రమార్క నాయకత్వంలో. ఆరు గ్యారంటీలు ప్రజలకు చేరువేయడానికి ముందుండి నడిపిస్తానని. రేవంత్ రెడ్డి నాయకత్వంలో. ఈ జిల్లాను సస్య సేవలు చేసేందుకు. అన్ని విధాలుగా తోడ్పడుతానని. బట్టి హామీ ఇవ్వడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో. వైరా నియోజకవర్గ శాసనసభ్యులు. మాలోతు రాందాస్ నాయక్. ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎంపీ. రాము సహాయం రఘురాం రెడ్డి. జిల్లా నాయకులు ఏనుగుల అర్జున్ రావు. తదితరులు పాల్గొన్నారు.

## గద్దర్ అవార్డ్స్ ని అడ్డుకుంటాం తెలంగాణ సినిమా వేదిక (టి సి వి) హెచ్చరిక




మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మే 17 ( తెలంగాణ పత్రిక ) గద్దర్ ఫిలిం అవార్డులు తెలంగాణ సినిమాలకు ఇవ్వకపోతే అడ్డుకుంటామని తెలంగాణ సినిమా వేదిక రాష్ట్ర కమిటీ ప్రభుత్వానికి హెచ్చరించింది, చిక్కడపల్లి లో ఏర్పాటు చేసిన సమావేశంలో టిసివి రాష్ట్ర నేతలు హెచ్చరించారు, ఈ సందర్భంగా ప్రభువును రామ్ రెడ్డి టిసివి రాష్ట్ర గౌరవ సలహా దారుడు లారా రాష్ట్ర కన్వీనర్ మోహన్ బైరాగి టిసివి కన్వీనర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 11 సంవత్సరములు గడిచిన గడుస్తున్న మన సినిమా రంగంపై ఇంకా ఆంధ్ర సినిమా పెద్దల ఆధిపత్యం కొనసాగుతుంది పేరుకే తెలంగాణ ఫిలిం చాంబర్ గా ఉంది ఫిలిం అవార్డులు ఆంధ్ర ఫిలిం ఛాంబర్ నిర్వహించడం సిగ్గుచేటు అని తెలంగాణ రాష్ట్రంలో చిన్న సినిమాలకు థియేటర్లు దొరకడం లేదు థియేటర్ మాఫియాను నడుస్తుంది తెలంగాణ సినిమా రంగం ఎదుర్కొంటున్న అన్ని రకాల సమస్యలను పరిష్కరించాలని గద్దర్ ఫిలిం అవార్డులు తెలంగాణ సినిమాలకు ఇవ్వకపోతే గద్దర్ ఫిలిం అవార్డు కార్యక్రమాన్ని అడ్డుకుంటామని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో టిసివి నాయకులు రవి సాయి కుమార్ పాల్గొన్నారు

## వలిగొండలో ఫీల్డ్ అసిస్టెంట్ ను నియమించి కూలీలకు ఉపాధి హామీ పనులను కల్పించాలి...

### -వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్....



తెలంగాణ పత్రిక వలిగొండ మండలం మే 17. వలిగొండలో ఖాళీగా ఉన్న ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ పోస్టును వెంటనే భర్తీ చేసి పనులు లేక ఖాళీగా ఉంటున్న ఉపాధి కూలీలకు పనులు కల్పించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సిర్పంగి స్వామి డిమాండ్ చేశారు. శనివారం వలిగొండ గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఉపాధి పనులను ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ కూలీలతో నిరసన తెలియజేసి అనంతరం అందుబాటులో ఉన్న బిల్ కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. గతంలో ఫీల్డ్ అసిస్టెంట్ భర్తీ కోసం జిల్లా అధికారులు ఇచ్చిన ఆర్డర్ కాపీని అమలు చేస్తూ ఫీల్డ్ అసిస్టెంట్ ను నియమించి ఉపాధి కూలీలకు పనులు కల్పించాలని డిమాండ్ చేశారు. మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ఉపాధి పనులు చేపడుతున్న వలిగొండలో మాత్రం ఉపాధి పనులు కల్పించకపోవడంతో అనేకమంది పేదలు వ్యవసాయ కూలీలు ఎలాంటి పనులు లేక తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని వెంటనే వలిగొండలోని కూలీలకు ఉపాధి కల్పించే విధంగా పనులను ప్రారంభించాలని గతంలో పనులు చేసిన కూలీలకు రావాల్సిన పెండింగ్ బిల్లులు రాకపోవడంతో కూలీలు పోస్ట్ ఆఫీస్ మరియు మండల ఆఫీసు చుట్టూ తిరుగుతూ ఎవరిని అడిగినా అర్థం కాని పరిస్థితులు ఏర్పడ్డాయని వెంటనే జిల్లా స్థాయి అధికారులు స్పందించి కూలీలకు ఉపాధి పనులు కల్పించే విధంగా ఫీల్డ్ అసిస్టెంట్ ను నియమించే విధంగా తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో కూలీలందరిని సమీకరించి ఉపాధి హామీ మండల కార్యాలయం ముట్టడి నిర్వహిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో మాజీ గ్రామపంచాయతీ వార్డు సభ్యులు కూర శ్రీనివాస్ గర్దాసు నరసింహ, వ్యవసాయ కార్మిక సంఘం మండల ఉపాధ్యక్షులు కొండూరు సత్తయ్య, మండల నాయకులు ఆలకుంట్ల నరసింహ,వేముల లక్ష్మయ్య, కూలీలు దబ్బటి లక్ష్మి, కీర్తి జ్యోతి, కుక్కల జయమ్మ, రేగు మేడారమ్మ,నీలిగొండ జయమ్మ,ఊట్ల పుష్ప, దేశబోయిన ప్రమీల పాల్గొన్నారు

## నూతన దంపతులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే రాగమయి దయానంద్



తల్లాడ, మే 17 (తెలంగాణ పత్రిక)తల్లాడ మండలం, పాత మిట్టపల్లి గ్రామంలో, పాత మిట్టపల్లి కాలనీ లో పొట్రూ కృష్ణయ్య కుమారుడు వరుడు చి.నవీన్ వివాహ వేడుక కార్యక్రమంలో, పాత మిట్టపల్లి కాలనీ లో మాగంటి జమలయ్య కుమార్తె వధువు చి.అక్షయ వివాహ వేడుకలో సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పాల్గొని ఇరువురు కుటుంబాల నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమం లో తల్లాడ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్, కల్లూరు ఎఎంసి చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, తల్లాడ మండలం, మిట్టపల్లి, పాత మిట్టపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## కొత్తగూడెంలో పలు విద్యుత్ సబ్స్టేషన్లకు శంకుస్థాపన చేసిన ఉప ముఖ్యమంత్రి బట్టి, మంత్రి తుమ్మల



భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్ 17మే ( తెలంగాణ పత్రిక) పదేళ్లు ఫామ్ హౌస్ లో పడుకొని, ప్రజల సొమ్ము దుబారా చేసి ప్రస్తుతం రాష్ట్ర ఎదుగుదల చూడలేక అడ్డగోలుగా మాట్లాడే వారికి అభివృద్ధి తోనే సమాధానం చెబుతాం గిరిజనులు ఆత్మగౌరవంతో బతికేలా, అడవి నష్టపోకుండా ఉండేలా ఇందిరా సౌర జలవికాసాన్ని ప్రారంభిస్తున్నాం.. గిరిజనులపై ఒక్క రూపాయి భారం లేకుండా ఈ పథకం కోసం 12,500 కోట్లు ఖర్చు చేయబోతున్నాం ఉమ్మడి రాష్ట్ర చరిత్రలోనే లేనంత విద్యుత్ డిమాండ్ వచ్చినప్పటికీ చిన్న అంతరాయం లేకుండా రికార్డు స్థాయిలో విద్యుత్ సరఫరా చేశాము.. ఈ రాష్ట్రంలో కరెంటు తెచ్చిందే కాంగ్రెస్ కెసిఆర్ తెచ్చింది లేదు ..ఇచ్చింది లేదు ప్రాజెక్టుల నుంచి సాగునీటి కాలువలకు భూ సేకరణ చేస్తాం.. కాలువలు లేకుండా ప్రాజెక్టులు కట్టిన వృధా రాష్ట్రవ్యాప్తంగా సమగ్ర అభివృద్ధి కోసం ప్రజా ప్రభుత్వం రేవంత్ రెడ్డి నాయకత్వంలో పక్కా ప్రణాళికతో ముందుకు పోతోంది గోదావరి నదిపై నావిగేషన్ కు అధ్యయనం చేయిస్తాం అని వారు తెలిపారు

## కోర్కాల్ లో ఘనంగా సాగిన హనుమాన్ శోభాయాత్ర...



వీణవంక ప్రతినిధి, మే17( తెలంగాణ పత్రిక)వీణవంక మండలం కోర్కల్ గ్రామంలో శనివారం ఉదయం పురవీధుల గుండా హనుమాన్ శోభాయాత్ర నిర్వహించారు. ఈ హనుమాన్ శోభాయాత్రలో భారీ శ్రీరాముని, హనుమంతుని చిత్రపటాలతో పాటు, కోలాట బృందాలతో పాటు పలు వీధుల వద్ద హనుమాన్ కు సంబంధించిన విషయాలను వివరించారు. గ్రామాలలో ఉన్న హనుమాన్ మాలధారులతో పాటు హనుమాన్ భక్తులు ఈ హనుమాన్ శోభాయాత్రలో పాల్గొని విజయవంతం చేశారు.

## భారత సైనికుల గురించి పాట పాడిన చిన్నారి కృషిత రెడ్డిని అభినందిచిన ఏనుగు సుదర్శన్ రెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ మే 17 ( తెలంగాణ పత్రిక )పహల్గాం దాడి తర్వాత, ఆపరేషన్ సిందూర్ విజయవంతం అయిన సందర్భంగా మన జవానులను ఉద్దేశించి పాట పాడిన చిన్నారి, సింగార్ యాట సంద్య కూతురు కృషిత రెడ్డి ని అశిర్వదిస్తు, ఇలాంటి మంచి పాటలు భవిష్యత్తులో పాడాలని, అమ్మ సంధ్య లాగె మంచి గాయని గా ఎదగాలని శాలువాతో సత్కరించి అభినందించారు. తియని గోంతుకు మరింత తిపిని కలుపుతు స్వీట్ తినిపించిన ఏనుగు సుధర్శన్ రెడ్డి,కార్యక్రమంలో సత్యనారాయణ రెడ్డి, రుద్రారం శ్రీనివాస్ గౌడ్, సముద్రాల కృష్ణ, పసుపు లేటి బాబు, గుండె నరేష్, వంశీ తదితరులు పాల్గొన్నారు


## బానోత్.రంజిత్ నాయక్ ను పరామర్శించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్

(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా మే 17) ఎదులాపురం మున్సిపాలిటీ పరిధి లోని సత్యనారాయణపురం నందు ఇటీవల రోడ్ ప్రమాదం లో కాలు ఫ్రాక్చర్ అయిన %దీూచీూ% అడ్వైజరీ కమిటీ సభ్యులు బానోత్ రంజిత్ నాయక్ ను తన స్వగృహానికి వెళ్లి పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకున్న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్.వారితో పాటు పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ నాగార్జునపు ప్రద్యుమ్న చారి,మారెమ్మ తల్లి దేవాలయ కమిటీ డైరెక్టర్ బానోత్.భాస్కర్,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# పాల్వంచలో 800 మెగావాట్ల విద్యుత్ కేంద్రాన్ని మంజూరు చేయించండి

### -ఆర్థిక విద్యుత్ శాఖ మంత్రి బట్టికి కాంగ్రెస్ వినతి-రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల

కొత్తగూడెం ఆర్ సి మే 17 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.విద్యుత్ కేంద్రం నెలకొల్పడానికి అన్నీ వనరులు ఉన్న పాల్వంచ పట్టణంలో 800 మెగావాట్ల విద్యుత్ కేంద్రాన్ని మంజూరు చేయించాలని,రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్,చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు,,రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి, ఆర్థిక, విద్యుత్ శాఖాల మంత్రి మల్లు భట్టి విక్రమార్కను కోరారు. శనివారం పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించడానికి పాల్వంచ పర్యటనకు వచ్చిన,మల్లు భట్టి విక్రమార్క, ను పాల్వంచ కాంగ్రెస్ నాయకులు కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా,కొత్వాల, మాట్లాడుతూ గత 60 సం"రాలుగా కేటీపీస్,థర్మల్ పవర్ స్టేషన్ ఏ బి సి... యూనిట్లుగా కొనసాగేయని, కేంద్ర పర్యావరణ శాఖ ఏ,యూనిట్ ను కూల్చివేశారన్నారు. అట్టి యూనిట్ ను వేరే ప్రాంతానికి మంజూరు చేయటం జరిగిందన్నారు. పాల్వంచలో తిరిగి యూనిట్ ను నెలకొల్పటానికి నీరు, బొగ్గు, స్థలం వంటి వనరులు పుష్కలంగా ఉన్నాయన్నారు. తక్కువ రవాణా సౌకర్యం ఖర్చుతో విద్యుత్ ఉత్పత్తి జరుగుతుందన్నారు. వేరే ప్రాంతానికి కర్మాగారం పంపటం వలన వేలాది మందికి ఉపాధి అవకాశాలు కోల్పోయారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తదుపరి అయినా విద్యుత్ కేంద్రం పాల్వంచలో నెలకొల్పుతారనే ఆశతో యువత వుందనీ, పాల్వంచలో 800 మెగా వాట్ల విద్యుత్ కేంద్రాన్ని నెలకొలిపి, ప్రాంత ప్రజలను ఆదుకోవాలని,కొత్వాల, అన్నారు. పాల్వంచ పర్యటనకు వచ్చిన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కు, వ్యవసాయశాఖా మంత్రి తుమ్మల



నాగేశ్వరరావుకు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురామిరెడ్డి, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, వైరా శాసనసభ్యులు మాళోత్ రాందాస్ నాయక్, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటేల్, %భ్రా% రోహిత్ రాజులి లకు,కొత్వాల, నాయకత్వంలో కాంగ్రెస్ శ్రేణులు ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న,యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, కాంగ్రెస్ నాయకులు కాల్వ భాస్కర్ రావు, కనగాల నారాయణ, సాదంరామకృష్ణ, వై. వెంకటేశ్వర్లు, కాపర్తి వెంకటా చారి, కందుకూరి రాము, ఉండేటి శాంతి వర్ధన్, కాపా శ్రీను, పులి సత్యనారాయణ, మాలోత్ కోఠి నాయక్, ఉండేటి ధనయ్య, టి. రమేష్, చింతా నాగరాజు, వాసుమల్ల సుందర్ రావు, గంగిరెడ్డి భువన్ సుందర్ రెడ్డి, ఎస్.కె.చాంద్ పాషా, డిష్ నాగేశ్వరరావు, ఎస్.కె. భాషా. పాల్గొన్నారు.

# 200 రోజులు ఉపాధి పనులు కల్పించాలి ఉపాధి కార్మికులకు రోజు కూలి రూ"600/- ఇవ్వాలి

### వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గడ్డం స్వామి...

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి మే 17 (తెలంగాణ పత్రిక): 200 రోజులు ఉపాధి పనులు కల్పించాలని, ఉపాధి కూలీలకు రోజు కూలి 600 రూపాయలు ఇవ్వాలని, అర్హులైన కూలీలందరకు ఆత్మీయ భరోసా 12వేల రూపాయలు అందివ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గడ్డం స్వామి డిమాండ్ చేశారు.వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో బూర్గంపహాడ్ మండలంలో సారపాక గ్రామపంచాయతీ పరిధిలో ఉపాధి పని ప్రదేశాల పర్యటన చేయడం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు బత్తుల వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఉపాధి కూలీల సభలలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కాదని చట్టమని దాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత, అమలు చేసుకోవాల్సిన బాధ్యత మన పైనే ఉన్నదని అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ చట్టానికి నిధులు కోత పెడుతూ నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నిస్తుందని విమర్శించారు. ఉపాధి హామీ చట్టం ఎవరి దయాదాక్షణ్యాల వల్ల రాలేదని యూపీఏ ప్రభుత్వంపై ఆనాడు సిపిఎం వామపక్షాలు ఒత్తిడితో పాటు దేశవ్యాప్తంగా వ్యవసాయ కార్మికులు



వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన పోరాట ఫలితంగా సాధించుకున్నదని అన్నారు. ఈ చట్టాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరి మీద ఉందని అన్నారు.. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆత్మీయ భరోసా రూ"12000/- లు అర్హులైన వ్యవసాయ కార్మికులందరికీ భూమి లేని కుటుంబాలకు అందరికీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆత్మీయ భరోసా పేర్లు ప్రకటించినప్పటికీ నేటికీ అవి వారికి అందలేదని అన్నారు. రానున్న కాలంలో వ్యవసాయ కార్మికులు ఉపాధి కార్మికుల సమస్యలపై ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ ఉపాధి సభలలో 400 మంది కార్మికులు పాల్గొన్నారు.

# మండుటెండల్లో మైనర్లచేత తునికాకు పనులు 1000 తునికాకు కట్టలు తిప్పితే 20 రూపాయల కూలి



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- మే 17. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా, చిన్న పిల్లలు అనే దయ లేదు. కూలీ డబ్బులు మిగులుతాయనే కక్కుర్తిపడి, ఓ తునికాకు కాంట్రాక్టర్ చిన్నారులకు 20 రూపాయలు ఇస్తానని ఆశ చూపి, మండుటెండలో తునికాకు కల్లంలో పనులు చేయించడం మండలంలో చర్చనీయాశంగా మారింది. వివరాల్లోకి వెళితే.. మహబూబాబాద్ జిల్లా, గంగారం మండలం, పూనుగొండ్ల యూనిట్ దక్కించుకున్న కాంట్రాక్టర్. గంగారం మండలంలోని పునుగొండ్ల గ్రామం లో తునికాకు సేకరిస్తున్నాడు. గురువారం సాయంత్రం కురిసిన వర్షానికి కట్టలు తడిశాయి. వాటిని దులుపుకుంటూ తిప్పి పెట్టాల్సి ఉంటుంది. అందుకు పెద్దవారిని పనికి పిలిస్తే ఒక్కొక్కరికి కూలీ 400 రూపాయల నుండి 600 వరకు ఇవ్వాల్సి వస్తుందని గ్రహించిన కాంట్రాక్టర్. అది మిగిల్చుకోవాలనే కక్కుర్తి బుద్ధితో స్థానికంగా కనిపించిన చిన్నారులకు లేనిపోని ఆశలు కల్పించి, 1000 కట్టల తిప్పివేస్తే 20 రూపాయలు ఇస్తానని చెప్పి, మండుటెండలో పనులు చేయించుకుంటున్నాడు. ఈ విషయమై గంగారం, కొత్తగూడ మండలాలలో చర్చనీయాంశమై, ప్రజలు తండోపతండాలుగా చర్చించుకుంటున్నారు. కానీ ఇంతవరకు ప్రభుత్వ అధికారుల దృష్టికి రాకపోవడం, వచ్చిన దీనిపై దృష్టి సారించకపోవడంపై పలు అనుమానాలకు తావిస్తున్నది. ఇలాంటి కాంట్రాక్టర్లపై ప్రభుత్వ అధికారులు, బాల కార్మికుల చేత పనులు చేయించుకున్నందుకుగాను, సదరు కాంట్రాక్టర్ పై తక్షణమే చట్టరీత్య శిక్షించాలని, ఇలాంటి సమస్యలు మునుముందు పునావృతం కాకుండా చూడాలని, కొత్తగూడా, గంగారం మండలాల ప్రజలు హెచ్చరిస్తున్నారు

# రైతులకు నాణ్యమైన పత్తి విత్తనాలు అందుబాటులో ఉంచాలి

### తెలంగాణ పత్తి రైతుల సంఘం రాష్ట్ర కో కన్వీనర్ చెల్పూరి రాము.

హుజరాబాద్ మే 17 (తెలంగాణ పత్రిక):శనివారం రోజున జమ్మికుంటలో రాము మాట్లాడుతూ. ఈసారి రుతుపవనాలు ముందే వస్తుండటంతో రాష్ట్రంలోనూ వానలు ముందుగానే కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ చేసిన సూచనలను ఆసరాగా చేసుకుని. రాష్ట్రంలో నకిలీ కంపెనీలు డబ్బు సంపాదన ధ్యేయంగా కల్తీ విత్తనాలు తయారు చేస్తూ రైతుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న అన్నారు. కల్తీ విత్తనాలతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని వికారాబాద్ జిల్లా కొండగల్ మండలం అంగడి రాయచూరులో శుక్రవారం రోజున సుమారు 40 లక్షల విలువైన 20 కింటాల నకిలీ పత్తి విత్తనాలను పోలీసులు సాధనం చేసుకున్నారు అని



అన్నారు. అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా జిల్లాల వారీగా వ్యవసాయశాఖ, పోలీస్, మరియు టాస్క్ ఫోర్స్, అధికారులు దాడులు నిర్వహించాలని. రైతులకు నష్టం కలిగించే నకిలీ విత్తనాలు, ఎరువులు, క్రయ విక్రయాలు చేసే వ్యాపారుల పై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరుతున్నామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మరియు వ్యవసాయ శాఖ అధికారులు, జిల్లాల వారీగా వానకాలం సాగు విస్తీర్ణానికి రైతులకు సరిపడ నాణ్యమైన పత్తి విత్తనాలు, ఎరువులు, అందుబాటులో ఉంచాలని అన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వం నీ తెలంగాణ పత్తి రైతుల సంఘం డిమాండ్ చేస్తుంది అన్నారు.

# ఆల్ ఇండియా స్థాయిలో "అశ్రిత"కు ప్రతిష్టాత్మక అవార్డు

### దేశవ్యాప్తంగా 260 ఎన్జీఓల మధ్య ఎంపిక చేసిన ఉత్తమ స్వచ్ఛంద సంస్థగా గుర్తింపు

హైదరాబాద్, మే 17 (తెలంగాణ పత్రిక):చిన్నారుల హక్కుల కోసం అంకితభావంతో పనిచేస్తున్న ప్రముఖ స్వచ్ఛంద సంస్థ అశ్రిత యాక్సెస్ టు జస్టిస్: జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ దేశవ్యాప్తంగా గౌరవాన్ని పొందింది. దేశంలోని 260కి పైగా స్వచ్ఛంద సంస్థల మధ్య నిర్వహించిన సమీక్షలో ఉత్తమ ఎన్జీఓగా గుర్తింపు పొంది, ఆల్ ఇండియా స్థాయిలో ప్రతిష్టాత్మక అవార్డు అందుకుంది. ఈ సందర్భంగా అశ్రిత డైరెక్టర్ నాగరాజ,సంస్థ బృందానికి దేశం నలుమూలల నుంచి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. చిన్నారుల న్యాయ హక్కుల పరిరక్షణ, సాధికారత కోసం ఈ సంస్థ చేస్తున్న కృషికి ఇది నిదర్శనమని ప్రముఖులు పేర్కొన్నారు. అశ్రిత సంస్థ ఎన్నో సంవత్సరాలుగా శ్రామిక, అనాథ, హింసకు గురైన మరియు న్యాయం అవసరమైన చిన్నారులకు న్యాయ సహాయం అందిస్తూ సమాజంలో మార్పు తీసుకొస్తోంది.

ఈ అవార్డు వారి పని పట్ల ఉన్న నమ్మకానికి సాక్ష్యమని, భవిష్యత్తులో మరింత శక్తిగా పనిచేసే దిశగా ఇది ప్రేరణ కలిగిస్తుందని వారు తెలిపారు. చిన్నారుల కోసం న్యాయం అందించడంలో అశ్రిత చేస్తున్న సేవలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నాయి. ఈ పురస్కారం ద్వారా వారి సేవలు దేశవ్యాప్తంగా గుర్తింపు పొందటం అభినందనీయమని పలువురు అభిప్రాయపడ్డారు.

## నాచారంలో మాజీ శాసనసభ్యులు బండారి రాజిరెడ్డికి ఘన నివాళి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మే 17 ( తెలంగాణ పత్రిక ) బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయి జన్ శేకర్ ఆధ్వర్యంలో ఉప్పల్ తొలి శాసనసభ్యులు కీర్తిశేషులు బండారి రాజిరెడ్డికి నాచారంలోని ఏఎన్ఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో పెద్ద ఎత్తున సంతాప సభ ఏర్పాటు చేయడం జరిగింది. రాజకీయంగా నాకు ఓనమాలు నేర్పింది బండారి రాజిరెడ్డి అంటూ కన్నీటి పర్యంతమయ్యారు, సాయి జెన్ శేఖర్. నిజాయితీకి నిలువుటద్దం బండారి రాజిరెడ్డి అంటూ రాజి రెడ్డి ని గుర్తు చేసుకుంటూ వారిని స్మరించటం జరిగింది. ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తన సోదరుడు బండారి రాజారెడ్డి చూపిన బాటలోనే నడుస్తూ నియోజకవర్గ ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ నిజాయితీ గల పాలనా అందిస్తానని తెలియజేశారు . రాజకీయ నాయకులు ఎందరో పుడతారు పోతారు కానీ రాజిరెడ్డి జననం ఒక చరిత్ర మరణం కూడా చరిత్రని అని పలువురు కొనియాడారు. రాష్ట్ర చరిత్రలోనే ఏ నాయకునికి ఇంత పెద్ద ఎత్తున సంతాప సభలు ఏర్పాటు చేసిన దాఖలాలు లేవని గత వారం రోజులుగా ప్రతిరోజు రెండు మూడు కాలనీలలో సంతాప సభలు ఏర్పాటు చేయడం రాజిరెడ్డి కే దక్కిందన్నారు

## రాయల్ బెల్లం టీ ప్రారంభోత్సవం చేసిన. సిపిఐకొత్తగూడెం శాసనసభ్యులు. కూనంనేని





కొత్తగూడెం ఆర్ సి మే 17 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.కొత్తగూడెం:బస్టాండ్ సెంటర్ వద్ద ఎండీ,ఇస్మాయిల్ ఖాన్ అల్లుడు ఎండీ,పాష నూతన రాయల్ బెల్లం టి హోటల్ ఈరోజు కొత్తగూడెం శాసనసభ్యులు, కూనంనేని సాంబశివరావు, ముఖ్యఅతిథిగా పాల్గొని రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు, ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో,సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా, ఏ డబ్ల్యు ఎస్.అధ్యక్షులు ఎండీ,అమీర్ ఖాద్రి, ఎండి. బాబు జాన్ ఖాన్, ఎండీ,.జమాల్, రైల్వే ఇస్మాయిల్,, సిపిఐ నాయకులు, ముస్లిం మైనారిటీ నాయకులు, బస్టాండ్ కార్ ట్రావెల్స్ ఓనర్స్ అండ్ డ్రైవర్స్, ఆటో స్టాండ్ ఓనర్స్, స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## ఘట్కేసర్ గ్రామంలో బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవం, ముఖ్య అతిథులు ఈటల రాజేందర్, ఏనుగు సుదర్శన్ రెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మే 17 ( తెలంగాణ పత్రిక ) ఘట్కేసర్ గ్రామ నాభిశీల బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా విచ్చేసిన మల్కాజ్గిరి ఎంపీ శఈటల రాజేందర్ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏనుగు సుదర్శన్ రెడ్డి, ఈ కార్యక్రమం లో ఘట్కేసర్ మున్సిపల్ అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్ రెడ్డి ముఖ్య నాయకులు, కులసంఘాల నాయకులు పాల్గొన్నారు

## ఆదర్శ గ్రామము నుండి కొండగట్టుకు పాదయాత్ర

పరకాల నియోజకవర్గం మే 17 (తెలంగాణ పత్రిక) జాతీయ ఆదర్శ గ్రామమైన గంగదేవిపల్లి గ్రామం నుండి కొండగట్టు అంజన్న వరకు పాదయాత్ర మొదలుపెట్టిన పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఆంజన్న భక్తుడు కన్నె స్వామి గోనె వినయ్ కుమార్ రెడ్డి గోనె శరన్ తెజ 2 ఇద్దరు కన్నె స్వాములు గంగదేవిపల్లి గ్రామంలో శనివారం రోజు వరకు ఎవరు కూడా పాదయాత్ర చేయలేదు గంగదేవిపల్లి గ్రామ ప్రజలు అందరు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో పాడీ పంటలతో పిల్లపాపలతో చల్లగా ఉండాలని మనమందరం ఇలాంటి స్వాములు ఇంకా కొండాగట్టు అంజన్నకు భక్తులుగా కావాలని పాదయాత్ర తో కొండగట్టుకు ఆంజన్నస్వామి వద్దకు బయలుదేరి వెళ్లిన స్వాములు. ఈ కార్యక్రమంలో తాజామాజీ సర్పంచ్ గోనె మల్లారెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు



## వైభవంగా సాగిన పెద్దమ్మ తల్లి బోనాల పండగ...



వీణవంక ప్రతినిధి,మే17( తెలంగాణ పత్రిక) వీణవంక మండలం లోని బేతిగల్ గ్రామం లో బుధవారం నుండి శుక్రవారం వరకు ముదిరాజుల కుల దైవం పెద్దమ్మ తల్లి బోనాల పండుగ వైభవంగా జరిగింది. పెద్దమ్మ తల్లి ఉత్సవాలకు ముఖ్య అతిథిగా హుజురాబాద్ నియోజకవర్గ ఇంఛార్జి వొడిత ల ప్రణవ్ హాజరు కాగా ముదిరాజ్ కుల పెద్ద లు ఆయనను ఘనంగా సన్మానించారు. పెద్దమ్మ తల్లికి ప్రణవ్ బాబు ప్రత్యేక పూజలు జరిపారు.ముదిరాజులకు పెద్దమ్మఆశీస్సులు ండాలి.ముదిరాజు ల కుల దైవం పెద్దమ్మ తల్లి ఆశీస్సులు ముదిరాజుల కుండాలన్నరు. పెద్ద ఎత్తున్న జరుపుకున్న ముదిరాజు కులస్తులకు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కుల పెద్దలు చోప్పరి సారయ్య, ఉప్పర్వైన రవి, చొప్ప రీ సంపత్, ఇడుమాల శ్రీనివాస్,హరీష్,పుట్ట సంపత్ ,నర్సయ్య ,మొగిలి , నర్సయ్య తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ధోబిఘూట్ దగ్గర ఫస్ట్ ఫ్లోర్ సాంక్షన్ చేయించిన కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ మే 17 (తెలంగాణ పత్రిక) శనివారం రామంతపూర్ డివిజన్లోని ఆనంద నగర్ లో రామంతపూర్ రజక సేవా సంఘం ధోబి ఘాట్ దగ్గర ఫస్ట్ ఫ్లోర్ 32 లక్షలతో సాంక్షన్ చేయించడం జరిగింది. ఈ సందర్భంగా రామంతపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు మాట్లాడుతూ, రామంతపూర్ రజక సంఘం వారి అవసరాలకు అనుగుణంగా ఉంటుందని తెలిపారు, సందర్భంగా రజక సంఘం వారు కార్పొరేటర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది, కార్యక్రమంలో వర్క్ ఇన్స్పెక్టర్ మహేందర్, రామంతపూర్ రజక సంఘం అధ్యక్షులు బొడ్డుపల్లి దానయ్య, బొడ్డుపల్లి లింగం, బోసాని పవన్, జిత్తు, శంభు లింగం, తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఇంటర్మీడియట్ ప్రథమ ద్వితీయ సంవత్సర అడ్వాన్స్ సప్లమెంటరీ ఈనెల 22 నుండి ప్రారంభం:కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసులు



వెల్దుర్తి, మే 17, (తెలంగాణ పత్రిక):శ్రీమతి రాయరావు సరస్వతి మెమోరియల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల వెల్దుర్తి ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలు ఈనెల 22 నుండి 27 వరకు కొనసాగుతాయని కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసులు శనివారం తెలిపారు. కళాశాలలో ప్రథమ, ద్వితీయ సంవత్సరం సప్లమెంటరీ ఫీజు చెల్లించిన విద్యార్థిని విద్యార్థుల హాల్ టికెట్స్ రావడం జరిగింది అని అన్నారు. సప్లమెంటరీ కి హాజరయ్యే విద్యార్థులు సోమవారం 19 తారీఖన 10 : 30బీ నిమిషములకు కళాశాలకు వచ్చి హాల్ టికెట్ తీసుకోవాలని సూచించారు. సప్లమెంటరీ విద్యార్థులకు పరీక్ష తూప్రాన్ లో సెంటర్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రథమ సంవత్సర విద్యార్థులకు ఉదయం 9 నుండి 12 వరకు, ద్వితీయ సంవత్సర విద్యార్థులకు 12:30 నుండి 5:30 వరకు పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. విద్యార్థులు మంచిగా పరీక్షలు రాసి ఉత్తీర్ణత సాధించి కళాశాలకు పేరు తీసుకురావాలని సూచించారు.

## పద్మశాలి సంఘం భవనంలో ఉచిత మెగా వైద్య శిబిరం

గంగాధర (తెలంగాణ పత్రిక మే 17)గర్శకుర్తి గ్రామంలో కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి వారు పద్మశాలి సంఘం కులస్తులకు ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 120 మందికి డాక్టర్ సురేష్ వైద్య పరీక్షలు చేశారు , అవసరమైన వారికి షుగర్, బీపీ, 2డి ఎకో పరీక్షలు చేపట్టి రోగనిర్ధారణ చేశారు. ఈ సందర్భంగా మెడికవర్ ఆసుపత్రి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ మాట్లాడుతూ పద్మశాలి సంఘం కులస్తుల తో పాటు గ్రామ ప్రజలకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతోనే ఈ ఉచిత మెగా వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మెడికవర్ ఆసుపత్రిలో 24 గంటల పాటు అన్ని రకాల సూపర్ స్పెషాలిటీ సేవలు అందుబాటులో ఉంటాయని వెల్లడించారు. ఈ శిబిరంలో పద్మశాలి సంఘం అద్యక్షులు లక్ష్మీరాజం , ఆసుపత్రి మార్కెటింగ్ మేనేజర్ కోట కరుణాకర్, దాసరి చంద్రశేఖర్, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.





## వే బ్రిడ్జి కాటా అవకతవకలు నిర్వహించిన 26 మంది అరెస్ట్

### 16 లక్షల 58 వేల 947 రూపాయలు రికవరీ 18 ట్రాలీలు సీజ్

సుజాతనగర్ మండలం మే 17 (తెలంగాణ పత్రిక) సుజాతనగర్ మండలం సుజాతనగర్ సెంటర్ నందు నిర్వహిస్తున్న వే బ్రిడ్జి కాటా లో మోసాలను గుర్తించి నా పత్తి యార్డ్ సభ్యులు కొందరు వ్యక్తులు ప్రైవేట్ గా సుజాతనగర్ లో పత్తి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసుకొని వారి వద్దకు వచ్చే పత్తి మరియు ఇతర ఇతర సరుకును కొనుగోలు చేస్తూ ఉంటారు ఇదే క్రమంలో కొందరు వ్యక్తులు ప్రత్తిని వివిధ ప్రాంతాలకు వెళ్లి సేకరించి ఈ వే బ్రిడ్జి కాటా వద్ద ప్రతిరోజు క్రయవిక్రయాలు నిర్వహిస్తూ ఉంటారు ఈ విక్రయాల విషయంలో వే బ్రిడ్జి కాటా నిర్వాహకులు నియమించిన ఆపరేటర్లు అమ్మకం దారులతో జతకట్టి ప్రతిరోజు తెచ్చే ప్రత్తి లో కొంత వాటా నియమించిన ఆపరేటర్లకు ఇస్తూ మోసాలకు పాల్పడుతున్నారు ఈ తాతంగం గత మూడు నెలల నుంచి యధావిధిగా సాగుతూ వస్తుంది కొనుగోలు చేస్తున్న పత్తి యార్డు సభ్యులు కాటా పై ఉన్న రేటు తో డబ్బులు చెల్లిస్తూ ఉన్నారు తదన అనంతరం వారు ఆ ప్రతిని కాటావేగా అందులో లోపాలు కనబడుతూ వస్తూ ఉన్నది ఈ విషయాలపై వారు ఆరాధిస్తూ ప్రతిరోజు పత్తి తీసుకు వస్తున్న ఆటో ట్రాలీలను గమనిస్తూ ఉన్నారు అదే తరుణంలో ఈ మధ్య కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ట్రాలీలను ఆపి వాళ్ల పరిశీలించగా మోసం తేటతెల్లమైంది ఈ విషయం వెంటనే పోలీసులకు సమాచారం అందించగా పోలీసు వారు విచారణ చేసి పత్తి తీసుకు వస్తున్న 18 ట్రాలీలను యజమానులను డ్రైవర్లను విచారణ చేయగా వారు ఈ నిజాన్ని ఒప్పుకున్నారు ఆశ్చర్యపోయే విషయం బయటపడింది మూడు నెలల నుంచి ఈ తతంగం నడిపిస్తున్న ఈ ట్రాలీ లో పత్తి ఎమ్మె నిర్వాహకులు మొత్తం 26 మంది గా తేలింది వీరు ఈ మూడు నెలల నుంచి మోసాలకు పాల్పడుతూ 1658,947





రూపాయలు మోసం జరిగినట్టుగా గుర్తించారు ఈ మొత్తం డబ్బులను సుజాతనగర్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ మాలోత్ రమాదేవి డబ్బులు రికవరీ చేసి 18 ట్రాలీలను సిజ్ చేసి నిందితులను కోర్టు ముందు హాజరు పరిచారు డి.ఎస్.పి ఎస్.కె అబ్దుల్ రెహమాన్ సుజాతనగర్ పోలీస్ స్టేషన్ ఎస్సై మాలోతు రమాదేవి ని సిబ్బందిని అభినందించారు ఈ కార్యక్రమంలో సిఐ రాయల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు

## సిఎంఆర్ఎఫ్ నిధులపై విచారణ చేపట్టాలి

### బీజేపీ మండల అధ్యక్షుడు యాదగిరి మురళి

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:– మే 17. (తెలంగాణ పత్రిక):– మహబూబాబాద్ జిల్లా,స్థానిక కొత్తగూడ మండల కేంద్రంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో, భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు యాదగిరి మురళి మాట్లాడుతూ.. కొనాపురం గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ లో జరిగినటువంటి అవకతవకలపై వెంటనే సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. స్థానికంగా ఉన్నటువంటి కొందరు కాంగ్రెస్ నాయకులు, సీఎం సహాయ నిధికి సంబంధించిన చెక్కులను వేరే బినామీ పేర్లతో డ్రా చేయించి, వారికి ఎంతో కొంత ముట్టచెప్పి మిగతా డబ్బులు కాజేస్తున్నారని ఆరోపించారు. దీనిపై అధికారులు వెంటనే సమగ్ర విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే అవినీతికి కేరాఫ్ అడ్రస్ అని, ఇదే విషయాన్ని నిన్న గాక మొన్న మంత్రి కొండ సురేఖ వెల్లడించిన విషయాన్ని గుర్తుచేశారు. అంతే



కాకుండా దీనిపై స్థానిక మంత్రి సీతక్క వెంటనే స్పందించి, వారి యొక్క సచీలతను నిరూపించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శిలు తొటకూరి మధు, బోనాల ప్రవీణ్ చారి, గిరిజన మోర్చా వనబందు సెల్ రాష్ట్ర కన్వీనర్ బోడ నవీన్ నాయక్, శిరబోయిన యకయ్య, గూగులోతు స్వామి నాయక్, వజ్జా రవి తదితరులు పాల్గొన్నారు.

## వర్షాల వల్ల బొగ్గు ఉత్పత్తి కుంటు పడకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి

### -రోజుకు 2.2 లక్షల టన్నులబొగ్గు ఉత్పత్తి, 2.4 లక్షల టన్నుల బొగ్గు రవాణా జరపాలి- సమీక్ష సమావేశంలో చైర్మన్ మరియు ఎండీ శ్రీ ఎన్. బలరామ్.



కొత్తగూడెం టౌన్ మే 17( తెలంగాణ పత్రిక) వర్షాకాలం సమీపిస్తూన్న నేపథ్యంలో సింగరేణి సంస్థలో బొగ్గు ఉత్పత్తి, బొగ్గు రవాణా కుంటుపడకుండా తగు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సింగరేణి సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ శ్రీ ఎన్. బలరామ్ అన్ని ఏరియాలోని జనరల్ మేనేజర్లను కోరారు. శనివారం (17వ తేదీ) ఆయన కొత్తగూడెం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లు, డైరెక్టర్లతో ఉత్పత్తి పై ప్రత్యేక సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారీ వర్షాల వల్ల ఓపెన్ కాస్ట్ క్వారీలలో నీరు నిలిచి బొగ్గు ఉత్పత్తికి ఆటంకం ఏర్పడే అవకాశం ఉన్నందువల్ల ముందస్తుగా సంపులలోని నీటిని తొలగించడం కోసం తగినన్ని మోటారు పంపులను సమకూర్చుకొని సంసిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. గనులవారీగా ప్రత్యేక ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. రోజుకు కనీసం 2.2 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, 2.4 లక్షల టన్నుల బొగ్గు రవాణా సాధించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సంస్థ డైరెక్టర్ ఈ అండ్ ఎం. డి. సత్యనారాయణ రావు, డైరెక్టర్ ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్ మరియు పా శ్రీ కె. వెంకటేశ్వర్లు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూమెంట్ శ్రీ ఎస్ డి. ఎం సుభాని, డైరెక్టర్ సి పి పి శ్రీ మనోహర్ , జి.ఎం మార్కెటింగ్ శ్రీ ఎన్. వి రాజశేఖర్ రావు లతో పాటు అన్ని ఏరియాలోని జనరల్ మేనేజర్లు, కార్పొరేట్ లోని వివిధ విభాగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు మరణించిన కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

గంగాధర (తెలంగాణ పత్రిక మే 17) గంగాధర మండలం గర్శకుర్తి గ్రామం నివాసి కొండి శ్రీనివాస్ కొండగట్టుకు పాదయాత్ర వెళ్తుండగా రోడ్డు ప్రమాదంలో ఇస్లాంపూర్ వద్ద గురువారం రాత్రి 10 గంటల అతి వేగంతో బైక్ పై మద్యం సేవించి వెనక నుండి గుద్దడం వల్ల ఎగిరి చెట్ల పొదల్లో పడి చనిపోయాడు, వారి కుటుంబాన్ని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు, మరొక కుటుంబం దూస వెంకటేశం పద్మశాలి ఆర్థిక ఇబ్బందుల వల్ల దుబాయిలో ఆత్మహత్య చేసుకుని చనిపోయాడు వారి కుటుంబం ను కూడా పలకరించి తగిన ఆర్థిక సాయం అందించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు గుండ రాజేశం కార్యకర్తలు అన్నల్ దాస్ శ్రీనివాస్, చిప్ప చక్రపాణి, కొలిపక రాజు, ఎండి నజీర్, మెరుగు నారాయణ తదితరులు పాల్గొన్నారు



## ఎన్టీఆర్ విగ్రహా ఏర్పాటుకు సహకరించిన పోట్రు ప్రవీణ్ కు సన్మానం



కల్లూరు మే 17( తెలంగాణ పత్రిక): మండల పరిధిలోని యజ్ఞనారాయణపురం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు విగ్రహం ఏర్పాటుకి సహకరించిన యర్రబోయినపల్లి నివాసి పోట్రు లక్ష్మయ్య మెమోరియల్ అండ్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పోట్రు ప్రవీణ్ ని యజ్ఞ నారాయణపురం గ్రామానికి చెందిన యువకులు యర్రబోయినపల్లిలోని తన నివాస గృహంలో శాలువాతో సన్మానించి జ్ఞాపికను బహుకరించారు. ఎన్టీఆర్ విగ్రహ ఆవిష్కరణకు సహకరించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పార్టీలకు అతీతంగా ట్రస్టు ద్వారా ప్రజలకు అందిస్తున్న సేవలు, ప్రజల శ్రేయస్సే లక్ష్యంగా పనిచేస్తున్నందుకు అభినందించారు.అన్ని వర్గాల వారిని ఆదరిస్తూ,నిర్భయంగా, నిస్వార్థంగా పనిచేయడం గొప్ప విషయం అన్నారు.ఆయనలోని స్పష్టత, ధైర్యం, యథార్థ నాయకత్వానికి నిదర్శనమన్నారు. మాటలతో కాకుండా ఆపదొస్తే ఆదుకునేందుకు ముందు వరుసలో ఉండే ప్రవీణ్ లాంటి యువ నాయకులు సమాజానికి అవసరమని అన్నారు.

## హుస్నాబాద్ లో హనుమాన్ భక్తుల శోభాయాత్ర



హుస్నాబాద్ ప్రతినిధి మే 17 (తెలంగాణ పత్రిక)హుస్నాబాద్ పట్టణంలో శనివారం హనుమాన్ భక్తులు,హనుమాన్ మాలధారులు ఘనంగా శోభాయాత్ర నిర్వహించారు. హుస్నాబాద్ పాటి మీద హనుమాన్ దేవాలయం నుండి మాలధారులు పెద్ద ఎత్తున తరలివచ్చి హనుమాన్ ఉత్సవ విగ్రహాన్ని పురవీధుల గుండా ఊరేగిస్తూ నృత్యాలు చేస్తూ ఎంతో కనువిందుగా భక్తిని చాటుకున్నారు. హనుమాన్ భక్తులు ప్రతి సంవత్సరం ఈ విధంగా శోభాయాత్ర చేయడం హిందూ సాంప్రదాయం ప్రకారం ఎంతో గర్వంగా ఉందని శోభాయాత్రను ఉద్దేశించి హుస్నాబాద్ సింగిల్ బిండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య అన్నారు. హనుమాన్ దేవాలయంలోహనుమాన్ మాలదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించామని అన్నారు. ఈ శోభాయాత్ర హుస్నాబాద్ పట్టణంలోని మల్లె చెట్టు చౌరస్తా మరియు అకన్న పేట రోడ్డు అంబేద్కర్ చౌరస్తా వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ మాలధారులు మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శోభాయాత్రను విజయవంతం చేశారు.

## జమ్మికుంట టౌన్ సిఐగా బాధ్యతలు చేపట్టిన రామకృష్ణ గౌడ్.

### శుభాకాంక్షలు తెలిపిన మాజీ వైస్ చైర్మన్ కౌన్సిలర్లు.



హుజురాబాద్ మే 17 (తెలంగాణ పత్రిక) జమ్మికుంట పట్టణ సిఐగా బాధ్యతలు తీసుకున్న రామకృష్ణ ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐ రామకృష్ణ మాట్లాడుతూ. శాంతియుత పరిరక్షణలో ప్రతి ఒక్కరూ పోలీస్ శాఖకు సహకరించాలని ప్రజలందరూ ఎలాంటి అవాంఛనీయ కార్యక్రమాలకు పాల్పడకుండా రాగద్వేషాలు లేకుండా ఉండాలని ఎలాంటి సమస్య ఉన్న పోలీస్ స్టేషన్ కు వచ్చి కలవాలని మీ సమస్యల పరిష్కారానీ కోసం సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దేశిని స్వప్న కోటి మాజీ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తాజా మాజీ కౌన్సిలర్లు బొంగోని వీరన్న,మారపల్లి బిక్షపతి,దేశిని రాధ సధానందం,ఎలగంతుల సరూప శ్రీహరి,పిట్టల శ్వేత రమేష్, పొనగంటి సారంగం. కుదాడి రాజయ్య, గుల్లి పూలమ్మ మొగిలి, దిడ్డి రామ్మోహన్, రావికంటి రాజు, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటిని మర్యాదపూర్వకంగ కలిసిన మాజీ మున్సిపల్ చైర్మన్



మే 17 (తెలంగాణ పత్రిక) జగిత్యాల పట్టణం జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం కేంద్రంలో భూభారతి కొత్త రెవెన్యూ చట్టం అవగాహన సదస్సులో పాల్గొనేందుకు విచ్చేసిన రెవెన్యూ, గృహ నిర్మాణ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని జగిత్యాల జిల్లా కేంద్రంలో ఆర్%ఌ%బి గెస్ట్ హౌస్ లో శనివారం జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తో మర్యాద పూర్వకంగా కలిసిన జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, పార్టీ, యూత్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పెద్దమ్మ తల్లి జాతర

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి మే 17 (తెలంగాణ పత్రిక)చుంచుపల్లి మండల పరిధిలోని చుంచుపల్లి తండా లో పెద్దమ్మ తల్లి జాతర ను శనివారం ఘనంగా నిర్వహించారు. రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే ఈ జాతర సందర్భంగా అక్కడ పూజారులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. జాతర సందర్భంగా అడవి నుండి పెద్దగుట్ట నుండి సర్వల్ కర్రలను తీసుకొస్తారు. ఈ కర్రలు తేవడానికి రెండు రోజులుగా కమిటీ సభ్యులు ప్రత్యేక కార్యచరణ రూపొందిస్తారు. సాయంత్రము ఈ సర్వేలను తీసుకువచ్చి గుడి చుట్టూ మూడు ప్రదర్శనలు నిర్వహిస్తారు. ఈ ఊరేగింపులో అనేకమంది యువకులు గ్రామస్తులు భారీగా పాల్గొంటారు. ఈ జాతరలు ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఊరేగింపు అనంతరం ఆ కర్రలను కనులను నరికి మొక్కలు చేసి ఆదివారం ఉదయం తెల్లారి జామున. హెూమ గుండము నిర్మిస్తారు. అమ్మవారికి మేకపోతులు కోళ్లను బలిస్తారు.



# కాంగ్రెస్ పాలనలో కళావిహీనమైనా కరీంనగర్

## - అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లను కేటాయించాలి- కరీంనగర్ జిల్లాలో ఇప్పటివరకు ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డును మంజూరు చేయలేదు- రేషన్ కార్డులపై ప్రభుత్వం శ్వేత పత్రం విడుదల చేయాలి

కరీంనగర్ తెలంగాణ పత్రిక మే 17: బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకత్వం సూచన మేరకు ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన ప్రజా ప్రతినిధులతో కలిసి మాజీ మంత్రి కరీంనగర్ శాసనసభ్యులు గంగుల కమలాకర్ శనివారం రోజున జిల్లాలో నిలిచిపోయిన పనులను ప్రారంభించాల్సిందిగా జిల్లా కలెక్టర్ పమేల సత్పతిని వారి కార్యాలయంలో కలిసి వినతిపత్రం సమర్పించారు. అనంతరం పెండింగ్ పనులకు సంబంధించి తుది నివేదికను జిల్లా కలెక్టర్కు అందజేశారు. సమస్యలపై సుమారు అరగంట సేపు సమావేశమై వారికి సమస్యలను వివరించారు. అనంతరం మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల మాట్లాడుతూ..కరీంనగర్ సమస్యలపై ఇప్పటికే ఎన్నోసార్లు జిల్లా కలెక్టర్ వినతిపత్రాలను సమర్పించామని.. జిల్లా కలెక్టర్ ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయిన కూడా స్పందించే నాథుడే కరువయ్యాడన్నారు. ప్రభుత్వం సమస్యలను పరిష్కరించడంలో విఫలమైందని, జిల్లాకు ఎవరో ఇన్చార్జి మంత్రి ప్రజలకు తెలియడం లేదన్నారు. ఇప్పటివరకు అభివృద్ధి పైన అధికారులతో ఒక రివ్యూ సమావేశం నిర్వహించిన దాఖలు లేవన్నారు. బి ఆర్ ఎస్ పార్టీ ప్రభుత్వ హయాంలో..తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కు కరీంనగర్ జిల్లా ఇష్టమైన జిల్లా అని కరీంనగర్ జిల్లా అభివృద్ధి కోసం వేల కోట్ల రూపాయలు వెచ్చించి జిల్లాను అభివృద్ధి చేసిన విషయాన్ని గుర్తు చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో కళకళలాడిన కరీంనగర్... కాంగ్రెస్ పాలనలో కళావిహీనమైందన్నారు. కరీంనగర్ ప్రస్తుతం అభివృద్ధిలో కాకుండా అవినీతిలో ముందుదని విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలోనే కేటాయించిన నిధులతో అభివృద్ధి చేపట్టాలని కోరుతున్నామని, ఇదే ప్రభుత్వానికి చివరి హెచ్చరిక అని.. ప్రజా సమస్యలు పరిష్కరించకుంటే ప్రజల తరఫున ప్రభుత్వంపై ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. మాప్రభుత్వ హయాంలో కరీంనగర్ నగరంలో ఎక్కడ మట్టి రోడ్లు కనబడకుండా సిసి రోడ్లు నిర్మించామని గుర్తు చేశారు. సీఎం అస్యూరెన్స్ నిధుల కింద 55 రోడ్లకు నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించామని కానీ ఆపనులను ప్రస్తుతం ప్రభుత్వం నిలుపుదల చేసిందని మండిపడ్డారు. వాటి పనులను ప్రారంభించి పూర్తి చేయాల్సిందిగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గతంలో కరీంనగర్ పట్టణంలో ప్రతిరోజు మంచినీటి సరఫరాను చేపట్టామని, అదేవిధంగా 24గంటల నీటి సరఫరాను ప్రజలకు అందించే విధంగా చర్యలు తీసుకున్నామని కానీ ప్రస్తుతం గత ఆరు రోజులుగా కరీంనగర్ పట్టణంలోని రాంనగర్ ప్రాంతంలో మంచినీరు ఇవ్వడంలేదని.. మంచినీరు రావడంలేదని అధికారులను ప్రశ్నిస్తే మోటర్లు కాలిపోయాయని సమాధానం ఇచ్చారని, కనీసం ప్రజలకు త్రాగునీరు ఇవ్వడంలో కూడా ప్రభుత్వం విఫలమైందన్నారు. వెంటనే మోటార్లను మరమ్మత్తు చేసి ప్రజలకు తాగునీటికి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. డంపుయార్డు సమస్యను ఇప్పటివరకు పరిష్కరించలేదని, అదేవిధంగా నగరవ్యాప్తంగా ఏర్పాటు చేసినటువంటి వీధి దీపాలు వెలగడం లేదని, కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో కరీంనగర్ గుడ్డిదీపమైందన్నారు. కరీంనగర్ లోని కేబుల్ బ్రిడ్జి పైన ఏర్పాటు చేసినటువంటి డైనమిక్ లైటింగ్ వెలగడం లేదన్నారు. బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ హయాంలో కేబుల్ బ్రిడ్జి పైన వీకెండ్ మస్తీ నిర్వహించే వాళ్ళమని.. కానీ ఇప్పుడు బ్రిడ్జి పైన వీకెండ్ కుస్తీ జరుగుతుందన్నారు. జీవో నెంబర్7 ప్రకారం ప్రజా పాలనలో తీసుకున్న దరఖాస్తుల ఆధారంగా అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లను కేటాయించాలని, అనర్హులకు కేటాయిస్తే మాత్రం ఊరుకునే ప్రసక్తే లేదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అదేవిధంగా కరీంనగర్ జిల్లాలో ఇప్పటివరకు ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డును కూడా మంజూరు చేయలేదని, ఒకసారి ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకోమని, మీసేవలో ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని మరొకసారి చెప్పి ప్రజలను అయోమయానికి గురిచేశారే తప్ప ఇప్పటివరకు కరీంనగర్ జిల్లాలో ఒక్క రేషన్ కార్డు కూడా మంజూరు చేయలేదని రేషన్ కార్డుల పై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలనీ డిమాండ్ చేశారు.కేవలం కరీంనగర్ జిల్లాపై ప్రభుత్వం కక్ష సాధింపు ధోరణిని అలంబిస్తుందన్నారు. కరీంనగర్ నగరపాలక సంస్థలో చుట్టుపక్కల గ్రామాలను విలీనం చేశారని, కానీ వాటికి ఒక రూపాయి కూడ కేటాయించకుండా అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నాయని.. ఇప్పటికైనా ప్రత్యేక ప్యాకేజీ ఏర్పాటు చేసి విలీన గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కరీంనగర్ డంపింగ్ యార్డ్ ను తొలగిస్తానని కేంద్ర మంత్రి బండి సంజయ్ ఇచ్చిన హామీని వారికి గుర్తు చేశారు. ఇప్పటికే డంపింగ్ యార్డ్ నుండి పొగ వచ్చి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని డంపింగ్ యార్డ్ సమస్యను తీర్చాల్సిందిగా కేంద్ర మంత్రిని కోరారు. అనంతరం ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ.. హుజురాబాద్ నియోజకవర్గం లో బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేపట్టినటువంటి దళిత బంధు పథకం కింద తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ 1800 కోట్ల రూపాయలను కేటాయించారని ఇప్పటివరకు సుమారు 13 వేల కుటుంబాలకు.. దళిత బంధు వచ్చిందని ఇంకో ఐదువేల కుటుంబాలకు దళితబంధు పథకం మంజూరు కావాల్సి ఉందని, దానికి సంబంధించిన నిధులు వారి వారి అకౌంట్లో డబ్బులు ఉన్నాయని కానీ ప్రభుత్వం వాటిని సీజ్ చేసిందని, వాటిని రిలీజ్ చేసి.. వారికి దళిత బంధును మంజూరు చేయాల్సిందిగా కోరారు. ప్రభుత్వంపై నిరసన తెలిపిన దళితులపై, దళిత



మహిళలపై అక్రమంగా కేసులు పెట్టారని ఆ కేసులను ఎత్తివేసే దిశగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్కు విన్నవించినట్టు తెలిపారు. అదేవిధంగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పై పెద్ద కుంభకోణం జరుగుతుందని.. జీవో నెంబర్ ఏడు ప్రకారం లబ్ధిదారుల ఎంపిక జరగడంలేదని. అర్హులైన వారికి కాకుండా అనరుహులైన వారికి ఇందిరమ్మ ఇండ్లను కేటాయించడంపై, అదేవిధంగా ఒక్కొక్క ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తే 50,000 రూపాయలు లబ్ధిదారుల నుండి దండుకుంటున్నారని, ఆరోపించారు. వీటి పైన సమగ్ర విచారణ జరిపించాల్సిందిగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల వెంట హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జివి రామకృష్ణరావు, మాజీ ఎమ్మెల్యేలు రసమయి బాలకిషన్, సుంకే రవిశంకర్, మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, కరీంనగర్ బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్, కరీంనగర్ రూరల్ మండల శాఖ అధ్యక్షులు పెండ్యాల శ్యాంసుందర్ రెడ్డి, కరీంనగర్ పట్టణ బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గడ్డం ప్రశాంత్ రెడ్డి, జమ్మికుంట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రాజేశ్వర్ రావు,కరీంనగర్ జిల్లా పరిషత్ మాజీ కో అప్షన్ సభ్యులు జమలుద్దీన్ బిఆర్ఎస్ పార్టీ హుజురాబాద్ నగర అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్, కరీంనగర్ మాజీ కార్పొరేటర్లు జంగిలి సాగర్, హుజురాబాద్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు, పలువురు బిఆర్ఎస్ నాయకులు, పలువురు మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో టీజీఐఐసి ఈడి నిఖిల్ చతుర్వేది పర్యటన



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, మే 17 (తెలంగాణ పత్రిక): సిద్దిపేట జిల్లాలోని ములుగు, వర్గల్ మండలాల్లో టీజిఐఐసి ఈడి నిఖిల్ చక్రవర్తి శనివారం పర్యటించారు. వర్గల్ , ములుగు మండలాల్లోని ములుగు, పీర్లపల్లి, కొత్తూరు, వర్గల్ , తునికి బొల్లారం గ్రామాల్లో ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు కోసం స్థల పరిశీలన చేశారు. సుమారు వెయ్యి ఎకరాల్లో ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేయడానికి సన్నాహాలు చేస్తున్నట్లు టీజిఐఐసి ఈడి నిఖిల్ చక్రవర్తి తెలిపారు. ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు కోసం ఇప్పటి వరకు సేకరించిన భూమి వివరాలు, ఇంకా సేకరించాల్సిన భూమి ఎంత? సేకరించిన భూములకు సంబంధించి ఏమైనా వివాదాలు ఉన్నాయా అని ఈడి జిల్లా ఉన్నతాధికారులను క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఈడి నిఖిల్ చక్రవర్తి తో పాటు సిద్దిపేట అడిషనల్ కలెక్టర్ రెవిన్యూ అబ్దుల్ హమీద్, జీడిమెట్ల జోనల్ మేనేజర్ అనురాధా, టీజిఐఐసి డిజిఎం లు రామ్ దేవ్ , నాగరాజు , స్థానిక రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు

## అప్పుడే ఎండ అంతలోనే వాన రైతులు ఆందోళన



వెల్దుర్తి, మే 17, (తెలంగాణ పత్రిక):ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యం అకాల వర్షాలు అన్నదాతను ఆందోళనకు గురిచేస్తున్నాయి. కొనుగోలు కేంద్రం వద్ద ధాన్యం తడిసిపోయి రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రంతో పాటు మండల వ్యాప్తంగా శనివారం సాయంత్రం ఉరుములతో కూడినహొ వర్షానికి ధాన్యం రాశులు తడిసి ముద్దయి రైతులు ఏమి చేయలేని పరిస్థిత చెట్టుకోడు పుట్టపోడు పరుగులు తీశారు. ఈ ఏడాది యాసంగి సీజన్లో రైతుల పడ్డ కష్టం ఏనాడు ఎరుగమని ఆవేదన గురవుతున్నారు. అటు టాపర్ల ఖర్చు తడిసిన ధాన్యం ముఖ్యపోయి మొలకెత్తి తిరిగి ఆరబెట్టి లోపే మరలా వర్షం మరోసారి వ్యవసాయం చేయలేము అనే దుస్థితికి ప్రకృతి దిగజారుతుందని రైతులు దిగులు చెందుతున్నారు. ప్రభుత్వం స్పందించి రంగు మారిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి లారీలు వెనువటనే ఏర్పాటు చేసి ధాన్యాన్ని రైస్ మిల్లలకు తరలించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

## యంగ్ డైనమిక్ యువనేత దొంతి ఆవియుక్త్ రెడ్డి కి ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



నర్సంపేట మే 17 (తెలంగాణ పత్రిక) యంగ్ అండ్ డైనమిక్ యువనేత దొంతి ఆవియుక్త్ రెడ్డి ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లి శనివారం రోజు స్వదేశానికి తిరిగి వచ్చిన సందర్భంగా శంషాబాద్ లోని రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ నందు ఘన స్వాగతం పలికిన నర్సంపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

కరీంనగర్ టౌన్,మే17(తెలంగాణ పత్రిక):వివిధ కారణాలతో అనారోగ్యానికి గురై ఆర్థికంగా ఇబ్బందులు పడ్డవారిని ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆదుకుంటున్నామని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు.నగర కాంగ్రెస్ కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు నరేందర్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొంది ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి ముఖ్యమంత్రి సహాయనిధి ఆపద్బంధుగా ఉపయోగపడుతుందని అన్నారు.నగర కాంగ్రెస్ కార్యాలయంలో గతంలో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ ద్వారా ముఖ్యమంత్రి సహాయనిధితో పాటు తమ దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను పరిష్కరిస్తున్నామని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.సిఎంఆర్ఎఫ్ చెక్కులు పొందిన వారిలో మాచర్ల పద్మ,బాకారపు మాలతీ, చందా రేణుక,జయసుధ, జుబేదా బేగం,శామీన్ బేగం, తప్పట్ల నరేష్, వూకంటి ఆనంద్ రెడ్డి,గొడుగు మల్లయ్య తదితరులు ఉన్నారు.ఈ కార్యక్రమంలో గుండాటి శ్రీనివాస్ రెడ్డి, ఖలీల్,షెహన్వా,లక్కీరెడ్డి కిరణ్ రెడ్డి, అనిల్, జూపాక సుదర్శన్,రాజకుమార్, మీరజ్,మాసూమ్ ఖాన్,నదీమ్ తదితరులు పాల్గొన్నారు.



## దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జూన్ 9వ తేదీకి వాయిదా

### జిల్లా సిఐటియు కార్యదర్శి చంద్రశేఖర్

కామారెడ్డి, మే 17 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) దేశంలో నెలకొన్న ప్రత్యేక పరిస్థితుల దృష్టియా మే 20న జరగాల్సిన సార్వత్రిక సమ్మె జూలై 9 కి వాయిదా వేయబడిందని సిఐటియు కామారెడ్డి జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ తెలిపారు భారతదేశంలో ఈ దేశ కార్మికులకు కర్షకులకు రైతులకు వ్యవసాయ కూలీలకు ప్రమాదకరమైనటువంటి నాలుగు లేబర్ కోర్టులను వ్యతిరేకిస్తూ జాతీయస్థాయి ట్రేడ్ యూనియన్ సంఘాలు వ్యవసాయ కార్మిక సంఘం రైతు సంఘం ఈనెల 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు పిలుపునిచ్చి వేల సంఖ్యలో దేశ ప్రజలు ఎక్కడకక్కడ పాల్గొని విజయవంతం చేయాలని చెప్పడం జరిగింది కానీ భారతదేశంలో నెలకొన్నటువంటి కొన్ని ప్రత్యేక పరిస్థితుల వల్ల ఈనెల అంటే మే 24 జరగాల్సిన సార్వత్రిక సమ్మెను తాత్కాలికంగా వాయిదా వేస్తూ జులై 9 నాడు ఈ సమ్మెను జరపాలని నిర్ణయించడం జరిగింది కాబట్టి ఈ జిల్లాలో కార్మికులు రైతులు కర్షకులు ఈ విషయాన్ని గమనించి జూలై 9న జరిగే ఈ సార్వత్రిక సమ్మెలో తమరు



అందరూ పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేస్తూ మోడీ కార్మిక కర్షక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా నిరంతరం పోరాటాలు చేయాలని పిలుపునిస్తున్నాం సిఐటియు జిల్లా కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సిఐటియు జిల్లా నాయకులు ఎస్ వెంకట్ గౌడ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కొత్త నరసింహులు పాల్గొన్నారు,

## అకాల వర్షం...తడిసిన వరి ధాన్యం





పాలకుర్తి/తొర్రూరు(తెలంగాణ పత్రిక): అకాల వర్షానికి వరి ధాన్యం తడిసి ముద్దయింది. తొర్రూరు మండలంలోని అమ్మాపురం గ్రామంలో కొనుగోలు కేంద్రాల్లో రైతులు అమ్ముకోవడానికి అరబోసిన వరి ధాన్యం తడిసిపోయింది. దీంతో రైతులు కన్నీరుమున్నీరైయ్యారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంటలు చేతికొచ్చే సమయానికి మాయదారి వర్షం నిండాముంచ్చిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అకాల వర్షంతో కొనుగోలు కేంద్రాల్లో తడిసిన,రంగు మారిన ధాన్యాన్ని ప్రభుత్వం మద్దతు ధర చెల్లించాలని వేడుకుంటున్నారు. అయితే మండలంలో నాలుగైదు రోజులుగా చిదురు మొదురు చినుకులు కురుస్తుండడంతో..రైతులు ఆగమవుతున్నారు. కష్టించి పెట్టుబడులు పెట్టి పంట సాగు చేస్తే వర్షానికి తడిసి నష్టం వాటిల్లిందని రైతులు వాపోతున్నారు. వాతావరణం మేఘావృతమై చల్లటి గాలులు వీస్తుండడంతో..రైతులు దిక్కుతోచని పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్నారు.ధాన్యం రాశుల మీద టార్పాలిన కప్పిన..గాలి వస్తే ఎక్కడ లేచిపోతాయో, ధాన్యం ఎక్కడ తడిచిపోతుందోనన్న భయంతో కాలం వెళ్లదీస్తున్నారు.కొనుగోలు కేంద్రాల్లో ఓరి ధాన్యం పోసి 15 రోజులు అవుతున్నప్పటికీ ధాన్యం కొనుగోలు చేయకపోవడంతో రైతుల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రైతులు వరి ధాన్యం పండించడానికి పైసలు అప్పుగా తెచ్చి పెట్టుబడులు పెట్టి ఆగమవుతున్నామని, కొంత వరి పొలం నీళ్లు లేక ఎండిపోయి ఆగమైనప్పటికీ ఎంతో కొంత మేర చేతికొచ్చిన పంట పొలాన్ని వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో పోసినప్పటికీ ధాన్యం కొనుగోలు కాకపోవడంతో నష్టం వాటిల్లుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ధాన్యం కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు.ప్రభుత్వం తడిసిన వరి ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేసి తమను ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు. ధాన్యం కొనుగోలు చేయాలని కోరుతూ రైతులు రోడ్డెక్కారు. ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిరసనగా తమ పండ్లను తామే కాల్చేశారు. ధాన్యం పోసిన నెలలు గడుస్తున్నా, కొనుగోలు చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.మా ధాన్యం తడిసిపోయిన అధికారుల హడావుడి లేదు, ఇదే తీరంటే ధర్నాలు ముమ్మరం చేస్తాం అంటూ హెచ్చరించారు. తక్షణమే ధాన్యం కొనుగోలు చేపట్టకపోతే ఉద్యమం ముదిరిస్తామని రైతులు స్పష్టం చేస్తున్నారు. అధికారులు పట్టించుకోవడం లేదని ఆందోళనకు దిగారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ధాన్యం కొనుగోలు చేయాలని ఆవేదన వ్యక్తం చేశారు.

## శిఖం చెరువు భూమిని రక్షించాలి గ్రామస్తులు

దుబ్బాక ప్రతినిధి, మే17(తెలంగాణ పత్రిక):దుబ్బాక నియోజకవర్గం రాయపోల్ వీరారెడ్డిపల్లి చౌదరి చెరువు శిఖం భూమి కబ్జాకు పాల్పడుతూ విక్రయాలు చేస్తున్నారని రెవెన్యూ అధికారులు శిఖం భూమిని సర్వే చేసి కబ్జాదారుల నుంచి కాపాడాలని వీరారెడ్డిపల్లి గ్రామస్తులు అన్నారు. శనివారం రాయపోల్ మండలం వీరారెడ్డిపల్లి గ్రామంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని వీరారెడ్డి పల్లి గ్రామంలో చౌదరి చెరువు శిఖం భూమి 147 సర్వే నంబర్ లో గల భూమిని కొందరు వ్యక్తులు గత కొన్ని సంవత్సరాలుగా వ్యవసాయం చేసుకుంటూ తదనంతరం ప్రైవేట్ వ్యక్తులకు విక్రయించడం జరిగిందన్నారు. ఈ శిఖం భూమి విక్రయాన్ని గ్రామస్తులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. గ్రామంలో క్రీడా ప్రాంగణం, పల్లె ప్రకృతి వనం, అంగన్వాడి సొంత భవనం నిర్మించడానికి స్థలం లేకపోవడంతో నిర్మాణాలు చేపట్ట లేకపోయారు. పలుమార్లు రెవెన్యూ అధికారులకు విన్నవించిన స్పందించడం లేదన్నారు.



కావున రెవెన్యూ అధికారులు వెంటనే స్పందించి చౌదరి శిఖం చెరువు భూమిని రక్షించాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో వీరారెడ్డిపల్లి గ్రామస్తులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆలేరు నూతన సి.ఐ కొండల్ రావు ను సత్కరించిన పూల నాగయ్య



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి మే 17 ( తెలంగాణ పత్రిక):యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పోలీస్ స్టేషన్ కు నూతనంగా వచ్చేసిన సీ.ఐ కొండల రావు ను ఫ్రెండ్స్ క్లబ్ ఆలేరు పక్షాన క్లబ్ అధ్యక్షులు పూల నాగయ్య ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించడం జరిగింది.ఈ సన్మాన కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులైన పూల సూర్య కుమార్,చంద్రకుమార్,యాట సందీప్,వట్టపు మాధవ్,బోడ సందీప్ మరియు క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## ఇందిరా అనాధ వృద్ధాశ్రమంలో అన్నదానం



మునగాల – ప్రతినిధి, మే 17 (తెలంగాణ పత్రిక )వివాహ వార్షికోత్సవం సందర్భంగా వాసవి క్లబ్ కోదాడ ఆధ్వర్యంలో శనివారం మునగాల మండలం ముకుందాపురం గ్రామంలోని ఇందిరా అనాధ వృధాశ్రమం నందు రుచి ఫ్యామిలీ రెస్టారెంట్ వారి సహకారంతో అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్ అధ్యక్షులు యస్ యస్ రావు మాట్లాడుతూ జల్లా నాగేశ్వరరావు హేమలత ల దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ విధంగా ప్రతి ఒక్కరూ వేడుకలను ఆశ్రమాల నందు జరుపుకోవడం వల్ల వాళ్ల సంతోషమే మన సంతోషంగా భావిస్తూ ఈ విధంగా ప్రతి ఒక్కరు వేడుకలను నిర్వహించి ఆశ్రమాల్లో ఉన్న అనాధలకు వారికంటూ మనం ఉన్నామంటూ కడుపునిండా అన్నం పెట్టి వారి వారి ఆశీస్సులతో సుఖ సంతోషాలతో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ కోదాడ అధ్యక్షులు సేకు శ్రీనివాస రావు, సెక్రెటరీ పత్తి నరేందర్, కోశాధికారి వెంపటి ప్రసాద్, డిస్టిక్ ఇంచార్జ్ చల్లా లక్ష్మీ నరసయ్య, డిస్టిక్ట్ ప్రోగ్రాం ఆఫీసర్ ఇమ్మడి సతీష్ బాబు, వృద్ధాశ్రమ నిర్వాహకురాలు నాగిరెడ్డి విజయమ్మ, అనాధాశ్రమం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పులిపలుపుల రాములు గౌడ్ వారి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం డబ్బు కళాకారులకు 30 డప్పులు అందజేత

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం మే 17.యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని మొగిలిపాక గ్రామంలో పారిశ్రామికవేత్త పులిపలుపులా, రాములు గౌడ్ అరుణ కుటుంబ సభ్యుల సమక్షంలో వారి సొంత నిధులతో వారి తల్లిదండ్రులు కీర్తిశేషులు పులిపాలుపుల సోమయ్య యాదమ్మ జాపకార్థం గ్రామములోని డప్పు కళాకారులకు 32 డప్పులు అందజేసినారు. మరియు బజరంగ యూత్ సభ్యులకు డిజె సౌండ్ బాక్సులు అందజేసినారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మామిడి సత్తిరెడ్డి సమక్షంలో ఈ కార్యక్రమం నిర్వహించినారు. ఇందులో పాల్గొన్నవారు గ్రామ పెద్దలు యూత్ సభ్యులు పులిపలుపుల రాములు గౌడ్ కుమారులు సుధీర్,సాయి, కూతురు శిరీష, అల్లుండ్లు,మరియు వారి కుటుంబ సభ్యులు బంధువులు అక్క చెల్లెలు బావలు, మనువలు మనవరాలు, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఖమ్మంలో మాల మహానాడు మహాసభ స్థల పరిశీలన చేసిన జాతీయ మాల మహానాడు అధ్యక్షులు తాళ్లపల్లి రవి





(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా మే 17): మాల మహానాడు వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో ఈనెల చివరలో ఒక బహిరంగ సభ పెట్టాలని జాతీయ అధ్యక్షులు తల్లపల్లి రవి నిర్ణయించారు అందు విషయమై ఖమ్మం జిల్లాలో రెండు రోజులు సుడిగాలి పర్యటన చేశారు మాల మహానాడు సీనియర్ నాయకులు గుంతెటి వీరభద్రం ని మర్యాదపూర్వకంగా కలిసి చర్చించడం జరిగింది మరియు జిల్లాలో ఉన్న అన్ని సంఘాలను కలుపుకొని త్వరలో నిర్ణయించారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కొర్లపాటి చిరంజీవి జిల్లా ప్రధాన కార్యదర్శి పేరం మల్లయ్య జిల్లా ఉపాధ్యక్షుడు కరాటే వేణు ఊళ్లోజు రమేష్ కొట్టే సుధాకర్ తదితరులు పాల్గొన్నారు

## ఇందూర్లో తిరంగా ర్యాలీని విజయవంతం చేయండి:అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ...




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) మే 17 ఇందూర్ లో తిరంగా ర్యాలీని విజయవంతం చేయాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ పిలుపునిచ్చారు. భారత సైనికుల ఘన విజయం “ఆపరేషన్ సిందూర్”కు అద్దంపట్టేలా దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న “తిరంగా ర్యాలీ” కోసం ఇక్కడ ఇందూర్ నగరంలో ఏర్పాట్లు పూర్తయ్యాయి. సిటిజన్స్ ఫర్ నేషనల్ సెక్యూరిటీ కన్వీనర్ జి.వి. కృపాకర్ రెడ్డి అధ్యక్షతన సుభాష్ నగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఇందూర్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పహల్గాం ఘటనలో ఉగ్రవాదులు భారతీయులపై చేసిన దారుణ హత్యలను దేశం మరచిపోదని పేర్కొన్నారు. ఆ ఘటనకు బదులుగా మోదీ ఆదేశాలతో భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సిందూర్లో, కేవలం ఉగ్రవాద స్థావరా లపైనే దాడులు జరిపి 100 మందికి పైగా ఉగ్రవాదులను మట్టుబెట్టడం గర్వకారణమన్నారు. కాందహార్ హైజాకింగ్, పుల్వామా దాడుల్లో కీలక పాత్ర పోషించిన వ్యక్తుల హతమర్చడం ప్రత్యేకమన్నారు.పాకిస్థాన్ సామాన్యులపై కాకుండా టార్గెట్ చేసిన విధానం భారత సైనిక నీతికి నిదర్శనమన్నారు.ఆకాశ్ తీర్, బ్రహ్మోస్,సుదర్శన్ %ూ%-400 వంటి ఆధునిక రక్షణ వ్యవస్థలతో పాకిస్తాన్ డ్రోన్లను గాలిలోనే తరిమికొట్టిన తీరు ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచిందన్నారు. ఇది ప్రధాని మోదీ నాయకత్వం లో దేశ రక్షణ రంగానికి లభించిన ప్రోత్సాహానికి చక్కని ఉదాహరణ అన్నారు.మేక్ ఇన్ ఇండియా ద్వారా స్వదేశీయంగా యుద్ధ పరికరాల తయారీ అభివృద్ధి చెందుతోందన్నారు. ఈ విజయానికి గుర్తుగా, జాతీయ గౌరవానికి సంకేతంగా,'మనమూ దేశం'కోసం' నినాదంతో ఇందూర్ నగరంలో భారీ తిరంగా ర్యాలీని మే 19, సాయంత్రం 4:00 గంటలకు రాజరాజేంద్ర చౌరస్తా చౌరస్తా నుండి గాంధీ చౌక్ వరకు నిర్వహించ నున్నట్లు తెలిపారు. ఈ ర్యాలీని ప్రజలందరూ సంఘీభావంతో పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే ధన్ పాల్ పిలుపునిచ్చారు. ఈసమా వేశంలో ఓంప్రకాశ్ దైమా,డాక్టర్:వెంకటరమణ, యాదగిరి, నరసింహ, గజం ఎల్లప్ప, బుస్సాపూర్ శంకర్, పంచారెడ్డి ఎర్రన్న తదితరులు పాల్గొన్నారు.

## హిందూ ఏక్తా యాత్రను విజయవంతం చేయండి :బిజెపి



సిరిసిల్ల టౌన్ మే 17 (తెలంగాణ పత్రిక) ఈనెల 22న ఎంపీ, బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఈనెల 22న నిర్వహించే హిందూ ఏక్తా యాత్రను విజయవంతం చేయాలని బిజెపి సిరిసిల్ల పట్టణ అధ్యక్షులు రెడ్డబోయిన గోపి పిలుపు ఇచ్చారు. బిజెపి సిరిసిల్ల పట్టణ అధ్యక్షులు దుమాల శ్రీకాంత్ అధ్యక్షతన హిందూ ఏక్తా యాత్ర సన్నాహక సమావేశం శనివారం జరగగా జిల్లా శాఖ అధ్యక్షులు గోపి మాట్లాడారు. ఈ కార్యక్రమానికి గోపి తో పాటు సిరిసిల్ల పట్టణ బీజేవైఎం జిల్లా అధ్యక్షులు రావుల రాజిరెడ్డి, కరీంనగర్ పార్లమెంట్ కో కన్వీనర్ ఆడపు రవీందర్, స్టేట్ కౌన్సిల్ మెంబర్ మ్యాన రాంప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు గూడూరు భాస్కర్, జిల్లా అధికార ప్రతినిధి బర్కం నవీన్ యాదవ్, రాజాసింగ్, జిల్లా కౌన్సిల్ మెంబర్ నాగుల శ్రీనివాస్, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు పండుగ మాధవి, మహిళా మోర్చా పట్టణ అధ్యక్షురాలు వైశాలి, కర్నే హరీష్, బిజెపి సీనియర్ నాయకులు, బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్రాల ఇన్చార్జులు, మహిళలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జాబ్ మేళా ను సద్వినియోగం చేసుకోండి :డిప్యూటీ సీఎం,



తెలంగాణ పత్రిక ఖమ్మం స్టాఫర్/వైరా (మే 17) ఈనెల 24న వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళాను నియోజకవర్గ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కోరారు. శనివారం వైరాలోని అఖిలాండ నిలయంలో ఎమ్మెల్యే రాందాస్ నాయక్ తో కలిసి పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యువతి యువకులకు ప్రైవేటు సెక్టార్లో ఉద్యోగ అవకాశాలు కల్పించటానికి సన్నాహాలు చేస్తుందని అందులో భాగంగా వైరా నియోజకవర్గ స్థాయిలో యువతీ యువకుల కోసం మెగా జాబ్ మేళాలను నిర్వహిస్తున్నామని ఆయన అన్నారు . ఈ అవకాశాన్ని వైరా నియోజకవర్గ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు , జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, పిసిసి కార్యదర్శి నూతి సత్యనారాయణ, వైరా మండల పార్టీ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, కొనిజర్ల మండల పార్టీ అధ్యక్షులు వద్దే నారాయణరావు, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు పమ్మి అశోక్, కన్నెగంటి నగేష్, పణితి శ్రీను, నాయకులు జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మొక్క శేఖర్ గౌడ్, యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజని, నల్లపు దుర్గాప్రసాద్, డాక్టర్ రవి, తదితర పాల్గొన్నారు.

## అక్రమంగా పశువులను తరలిస్తున్న కంటైనర్ ను పట్టుకున్న పోలీసులు



బోథ్,మే 17,తెలంగాణ పత్రిక: అదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజాన్ ఆదేశాలతో ఘన్పూర్ చెక్పోస్ట్ వద్ద శనివారం పోలీసులు వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా కంటైనర్ లో అక్రమంగా తరలిస్తున్న ఆవులు,కంకలు ఉండడం చూసి పట్టుకున్నామని సి.ఐ. బోథ్ వెంకటేశ్వర రావు, యస్.ఐ. ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏటువంటి అనుమతులు లేకుండా గ్వాలియర్ నుండి హైదరాబాద్ వెళుతున్న కంటైనర్ లో 30 కంకలు, నాలుగు మగ దూడలు, మూడు ఆవులు, మొత్తం ముప్పైఏడు ఉన్నాయని అన్నారు. కంటైనర్ లో తెచ్చిన పశువులను ఇచ్చోడా గోషాల కు తరలించామని, కంటైనర్ ను బోథ్ పోలీస్ స్టేషన్ కు తరలించామన్నారు. అక్రమంగా పశువులను తరలిస్తున్న ముగ్గురు వ్యక్తుల పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## బీడీల దావఖానా లో మెడికల్ ఆఫీసర్,డాక్టర్ను త్వరగా నియమాకం చేయాలి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) మే 17 :కేంద్ర ప్రభుత్వం,లేబర్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో కోట గల్లీలో గల బీడీల దావకానాలో గత సంవత్సర కాలంగా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ లు సిబ్బంది లేని కారణంగా బీడీ కార్మికులు అనారోగ్య సమస్యల తో ఇబ్బందులకు గురవుతున్నారని వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు రాపల్లి శ్రీనివాస్ వెల్ఫేర్ కమిషనర్ కి లేఖ రాశారు. పేద తరగతికి చెందిన బీడీ కార్మికులకు ఉచిత వైద్యం అందించాలని కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకించి నిర్వహిస్తున్న బీడీల దావఖానాలో డాక్టర్లు లేని కారణంగా అందుబాటులో చికిత్స అందడం లేదు. డైరెక్టర్ జనరల్ లేబర్ వెల్ఫేర్ వెల్ఫేర్ కమిషనర్ తక్షణమే చొరవ తీసుకొని కోట గల్లీలో గల బీడీ వెల్ఫేర్ హాస్పటల్లో డాక్టర్ తో పాటు సిబ్బందిని కూడా నియమించాలని 15బి05బి2025 రోజున సంబంధిత శాఖ అధికారి గారికి రాపల్లి శ్రీనివాస్ గారు లేఖ సమర్పించడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలోని బీడీ కార్మికుల కుటుంబాలకు వైద్య, విద్య పథకాలు టీబీ ,క్యాన్సర్, గుండె జబ్బులు, నరాల వ్యాధులు కు ప్రత్యేక డాక్టర్లను నియమించాల్సిందిగా కోరారు

## గ్రామాలలో సబ్ సెంటర్ లకు బిపి మందులు వెంటనే పంపిణీ చేయాలి-సిపిఎం

### సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు ఆలేటి యాదగిరి



చేర్యాల ప్రతినిధి, మే 17(తెలంగాణ పత్రిక) గ్రామాలలో సబ్ సెంటర్ల కు బీపీ మందులు వెంటనే సప్లై చేయాలని సిపిఎం సిద్దిపేట జిల్లా కమిటీ సభ్యుడు ఆలేటి యాదగిరి జిల్లా వైద్య అధికారులను డిమాండ్ చేశారు. శనివారం రోజున సిపిఎం మద్దూరు మండల కమిటీ ఆధ్వర్యంలో మద్దూరు మండలంలోని మద్దూరు , లద్నూరు ఉప కేంద్రాలను సందర్శించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్య ఉప కేంద్రాలలో టెల్మా ,ఆమ్లా బీపీ మాత్రలు మరియు డి పి టి మరియు ఇతరత్రా మందులు గత కొన్ని నెలలుగా గ్రామాలలోని సబ్ సెంటర్లకు సప్లై చేయకపోవడంతో బీపీ మాత్రలు లేక పేద ప్రజలు ఇబ్బందులు పడుతూ పక్షవాతానికి లోనవుతున్నారని దీనితో వారి జీవితాలు నాశనం అవుతున్నాయని వీటిని పట్టించుకోకుండా వైద్యాధికారులు నిర్లక్ష్యం చేస్తూ చోద్యం చూస్తూ వైద్యాధికారులు ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం స్పందించి బీపీ మరియు షుగర్ ఇతర మందులను వెంటనే గ్రామాలలోని సబ్ సెంటర్లకు సప్లై చేసి ప్రజలకు అందుబాటులో ఉంచాలని లేనిపక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు పిట్టల నరేష్ ఇట్టమైన పరమేష్, అల్ల కిష్టయ్య, ఆల్ల శివశంకర్ ,పుల్లూరి సురేష్ ,తాటి బాబు ,బోయిని నర్సింలు ,మిట్టపల్లి రాజు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి:-సీఐ సంతోష్ కుమార్



ఎల్లారెడ్డి, మే17(తెలంగాణ పత్రిక):సైబర్ నేరాల పట్ల ప్రజలు,ఉపాధ్యాయులు,విద్యార్థులు,యువత పూర్తిగా అవగాహన కలిగి ఉండి,తగు జాగ్రత్తలు తీసుకోవాలని సదాశివనగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సంతోష్ కుమార్ అన్నారు.శనివారం మండలంలోని ఆదర్శ పాఠశాలలో ఇంగ్లీషు ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా సైబర్ నేరాలు,లైంగిక వేధింపులపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ. ప్రజలు తమ వ్యక్తిగత,బ్యాంకింగ్ వివరాలు అపరిచితులతో పంచుకోవద్దని సూచించారు. ఫోన్లలో ఓటీపీ,ఓఎల్ఎక్స్,పేటీఎం,గూగుల్ పే,ఫోన్ పే,కేవైసీలను అప్డేట్ చేయమని వచ్చే మెసేజ్లకు స్పందించకూడదన్నారు.సైబర్ నేరాలకు గురైనప్పుడు 1930 టోల్ఫ్రీ నం బర్కు డయల్ చేయాలన్నారు.ఇటీవల కాలంలో మహిళలు,పిల్లలను టార్గెట్ చేసుకుని సైబర్ నేరాలు పెరుగుతున్నాయన్నారు.సైబర్ క్రైమ్కు గురైన వెంటనే ఫిర్యాదు చేస్తే డబ్బులు రికవరీ చేసే అవకాశం ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సై రంజిత్, మండల విద్యాధికారి యోసేఫ్,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నిజామాబాద్ లోని పోచమ్మ గుడి,గోల్ హనుమాన్ మందిరంలో టీపీసీసీ అధ్యక్షుడు ప్రత్యేక పూజలు...



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) మే 17:టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ నేడు పెళ్లిరోజు సంధర్భంగా నగరంలోని పోచమ్మ గుడి, గోల్ హనుమాన్ మందిరంలో మహేష్ కుమార్ గౌడ్ దంపతులు ప్రత్యేక పూజ లు నిర్వహించారు. మొదట ఆలయానికి చేరుకున్న మహేష్ కుమార్ గౌడ్కు ఆలయ అర్చకులు స్వాగతం పలికారు. అనంతరం తీర్థప్రసాదాలు అందజేశారు

## పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి వినతి



మే 17 (తెలంగాణ పత్రిక) జగిత్యాల పట్టణం పెన్షనర్ల సమస్యలు సత్వరం పరిష్కరించాలని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో సంఘ ప్రతినిధులు రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి వినతిపత్రం సమర్పించారు.శనివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ అతిథి గృహంలో భూభారతి సదస్సుకు వచ్చిన రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో సంఘ ప్రతినిధులు పుష్పగుచ్చం అందించి,పట్టు శాలువాలతో సన్మానించి పెన్షనర్స్ సమస్యలను విన్నవించారు.పెండింగ్ డి.ఏ.లు,పెన్షనర్స్ కు రిటైర్మెంట్ ప్రయోజనాలు,ఈ.హెచ్.ఎస్.అమలు, సీ.పి.ఎస్.రద్దు,పెండింగ్ బిల్లుల చెల్లింపులు తదితర సమస్యలను సత్వరం పరిష్కరించాలని కోరారు.మంత్రి సానుకూలంగా స్పందిస్తూ ఉద్యోగుల, ఉపాధ్యాయుల,పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం ముగ్గురు ఐ.ఏ.ఎస్. అధికారులతో కూడిన కమిటీని ప్రభుత్వం నియమించిందన్నారు.ఈ కార్యక్రమంలో పెన్షనర్స్ టి.పి.సి.ఏ. రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్,గౌరవ సలహాదారు కే.కృష్ణా రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం విజయ్,కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం,తదితరులు పాల్గొన్నారు.

## డాగ్ స్క్వాడ్ తనిఖీ

నంగునూరు, మే 17 (తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలో శనివారం సాయంత్రం రాజగోపాలపేట పోలీసుల ఆధ్వర్యంలో నార్కోటిక్ డ్రగ్స్, గంజాయి నిర్మూలన లో భాగంగా డాగ్ స్క్వాడ్ టీంల తో తనిఖీలు నిర్వహించారు. రెండు డాగ్ స్క్వాడ్ టీములు నంగునూరులోని అన్ని కిరణా షాపులు, హెూటళ్ళు, దాబాలు, స్కూళ్లు, కాలేజీల పరిసర ప్రాంతాలను నంగునూరు చుట్టూ ఉన్న పరిసర ప్రాంతాలను జల్లెడ పట్టాయి. రాజగోపాల్ పేట ఎస్ఐ ఎం.డి.ఆసిఫ్, ప్రొబేషనరీ ఎస్సై బి.సౌజన్య ఇతర పోలీస్ సిబ్బంది కలిసి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాజగోపాలపేట ఎస్సై ఎం.డి.ఆసిఫ్ మాట్లాడుతూ డ్రగ్స్, గంజాయి, మత్తు పదార్థాలకు అలవాటు పడి యువకులు తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, దీనిని నివారించి యువతను సన్మార్గంలో నడిపేందుకు డ్రగ్స్ మత్తు పదార్థాలను ప్రభుత్వం నిషేధించిందన్నారు. ఎవరైనా డ్రగ్స్ మత్తు పదార్థాలు అమ్మవద్దని అలా అమ్మడం చట్ట రీత్యా నేరమని తెలిపారు. డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాలను కలిగి ఉన్నా, వాటిని అమ్మినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.



## నర్సరీల ను పరిశీలించిన డిప్యూటీ సిఈఓ

మునగాల – (ప్రతినిధి, మే 17, (తెలంగాణ పత్రిక)మండలంలో గల మునగాల, బరాఖత్ గూడెం, కృష్ణ నగర్ గ్రామాలలో గల నర్సరీలను మునగాల మండల ప్రత్యేక అధికారిని డిప్యూటి సిఈఓ శిరీష శనివారం పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ నర్సరీలలో మొక్కలకు రక్షణ కల్పించాలని, కాళీ సంచులలో విత్తనాలు వేసి పెంచాలన్నారు. పెరటి మొక్కలకు అధిక ప్రాధాన్యత ఇచ్చే విదంగా విత్తనాలు పెట్టాలని సూచించారు. నారుమళ్లు ఏర్పాటు చేసి వాటిలో విత్తనాలు పెట్టాలని సూచించారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయంలో నిర్మిస్తున్న మోడల్ ఇందిరమ్మ ఇంటిని పరిశీలించారు. కార్యక్రమంలో తహసిల్దార్ అనజనేయులు, ఏపిఓ శైలజ, టిఏ శేఖర్, శ్రీదర్, పంచాయతీ సెక్రెటరీ లు పాల్గొన్నారు.



# దేశ రక్షణ బీజేపీతోనే సాధ్యం

## మెదక్ లో జరిగే తిరంగాయాత్రను విజయవంతం చేయండి

### బిజెపి ఓబీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రమేష్ గౌడ్



వెల్దుర్తి, మే 17, (తెలంగాణ పత్రిక):యుద్ధంలో పాకిస్తాన్ వక్రబుద్ధికి మన దేశ సైనికులు దీటైన జవాబు ఇచ్చారని బిజెపి రాష్ట్ర ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు పాప గారి రమేష్ గౌడ్ అన్నారు శనివారం వెల్దుర్తి లో ఆయన విలేకరులతో మాట్లాడారు.ప్రధాని మోడీ నాయకత్వంలో దేశంలో శాంతి తో వాతావరణం నెలకొందని దేశ సంస్కృతి సాంప్రదాయాలు ఔనత్యాన్ని చాటి చెప్పేందుకే పార్టీ పిలుపుమేరకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో తిరంగా యాత్రను నిర్వహిస్తున్నట్లు తెలిపారుఈనెల20వ తేదీన మెదక్ లోని రామాలయం నుండి మున్సిపల్ భవనం వరకు చేపడుతున్న తిరంగా యాత్ర లో మెదక్ ఎంపీ రఘునందన్ రావు తో పాటు పార్టీలోని మరికొందరు పెద్దలు పాల్గొంటారని కార్యక్రమంలో బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు హిందూసంఘాల సభ్యులు పాల్గొని విజయవంతంచేయాలన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా నాయకులు శ్రీనివాస్ గౌడ్,శేఖర్ గౌడ్,మండల అధ్యక్షుడు పడిగె దాసు వెల్దుర్తి మాజీ ఉపసర్పంచ్ కర్రే వెంకటేశం,జిఎస్ మల్లేష్ గౌడ్,ఉపాధ్యక్షులు బాలకిషన్,నర్సింలు, లుపాల్గొన్నారు.

# ప్రతివారం గ్రామాలను సందర్శించి సమాచార వ్యవస్థను పటిష్ఠం చేయాలి

**- గంజాయి, మట్కా, గుడుంబా లాంటివి పూర్తిగా అరికట్టాలి.**
**- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్**

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ -మే 17 :-ఆదిలాబాద్ జిల్లాలోని మండల పరిధిలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా పర్యవేక్షించాలి...బేల పోలీస్ స్టేషన్ ను పరిశీలించిన జిల్లా ఎస్పీ.విలేజ్ పోలీస్ ఆఫీసర్ వ్యవస్థను సక్రమంగా అమలు చేయాలి.ప్రతివారం గ్రామాలను సందర్శిస్తూ ప్రజలతో మంచి సత్సంబంధాలను ఏర్పరచుకొని సమాచార వ్యవస్థను పటిష్టంగా నిర్మించాలని ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలియజేశారు. శుక్రవారం స్థానిక బేల మండల పోలీస్ స్టేషన్ ను సాయంత్రం సమయంలో జిల్లా ఎస్పీ పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బందితో మాట్లాడుతూ విలేజ్ పోలీస్ ఆఫీసర్ వ్యవస్థను సక్రమంగా అమలు చేయాలని తెలియజేశారు. పోలీస్ స్టేషన్కు వచ్చే ఫిర్యాదులను విలేజ్ పోలీసు ఆఫీసర్ విచారణ జరిపి సరైన రిపోర్టును పోలీస్ స్టేషన్ నందు అందజేయాలని సూచించారు. ప్రతివారం కేటాయించిన గ్రామాలను విలేజ్ పోలీస్ ఆఫీసర్ సందర్శిస్తూ సమాచార వ్యవస్థను పటిష్టం చేసుకోవాలన్నారు అదేవిధంగా గ్రామాల పరిధిలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు గంజాయి, గుడుంబా, మట్కా లాంటివి నిర్వహించకుండా నిఘా ఏర్పాటు చేయాలన్నారు. మహారాష్ట్రతో సరిహద్దుతో ఉన్న కారణంగా అసాంఘిక కార్యకలాపాలకు తావునివ్వకుండా గట్టిగా పటిష్టంగా గస్తీ నిర్వహిస్తూ ఉండాలని సూచించారు. మండల పరిధిలో ఓపెన్ డ్రింకింగ్ జరగకుండా, డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహిస్తూ ప్రమాదాలను అరికట్టాలని సూచించారు. పోలీసు సిబ్బంది విధులలో ఎలాంటి నిర్లక్ష్యం వహించకుండా ఉండాలని తెలిపారు. స్టేషన్లో నమోదైన కేసుల వివరాలను పరిశీలించి ఎప్పటికప్పుడు రికార్డులను నవీకరిస్తూ ఉండాలని ఇలాంటి పెండెన్సీ లేకుండా చూడాలన్నారు. రిసెప్షన్ నందు ఫిర్యాదుదారుల పట్ల గౌరవంగా వ్యవహరిస్తూ వచ్చిన ఫిర్యాదులను వెంటనే సిబ్బందిని కేటాయించి సమస్య పరిష్కరించిన కృషి చేయాలన్నారు. సిబ్బంది ఎలాంటి ఇబ్బందులు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని సమస్యలను పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, జైనథ్ సిఐ డి సాయినాథ్, బేల ఎస్ఐ ఎన్ నాగనాథ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## పిల్లలు బాగా చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలి



**- బాల సదన్ శిశు గృహాలను సందర్శించిన సీనియర్ సివిల్ జడ్జ్**

మే 17 (తెలంగాణ పత్రిక) జగిత్యాల పట్టణం జగిత్యాల పట్టణ కేంద్రంలోని బాల సదన్ శిశు గృహాలను శనివారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రెటరీ సీనియర్ సివిల్ జడ్జ్ కె.వెంకట మల్లిక్ సుబ్రహ్మణ్య శర్మ సందర్శించారు.న్యాయ విజ్ఞాన సదస్సులో బాలసదన్ లోని సిబ్బందితో కలిసి ముచ్చటించారు.పిల్లలు బాల్యం నుండే మంచి నడవడికను అలవర్చుకోవాలని పిల్లలు మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు.అలాగే వివిధ సౌకర్యాలను పరిశీలించారు. డార్మిటరీలు,మరుగుదొడ్లు, వంటశాలలు,స్టోర్ రూమ్‌లు, పరిశుభ్రత,పిల్లలకు అందించే ఆహారం నాణ్యతగా ఉండేలా చూడాలని,దోమల బెడద వంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సిబ్బందిని కోరారు.ఎలాంటి న్యాయ పరమైన సలహాలు అవసరమైన సంప్రదించాల్సిందిగా నిర్వాహకులను ఆదేశించారు.ఈ కార్యక్రమం లో లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్. కె.చంద్ర మోహన్ , డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పి. సతీష్, ఆర్.విజయ్ కృష్ణ, సిఎచ్.అనురాధ అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్,డిఎల్ఎస్ఎ సూపరిండెంట్ వెంకన్న పాల్గొన్నారు.

# ఇకనుండి పోలీసులకు నక్షత్ర హాస్పిటల్ లో ఆరోగ్య భద్రత సేవలు

**- ధ్రువీకరణ పత్రాన్ని నక్షత్ర హాస్పిటల్ యజమాని డాక్టర్ సందీప్ ఐత్వార్ కు అందజేసి వైద్య సేవలను ప్రారంభించినా**
**- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్.**

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ-మే 17 :-ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ ప్రత్యేక చొరవతో జిల్లాలో మొట్టమొదటి నక్షత్ర హాస్పిటల్ ఆరోగ్య భద్రత కింద పోలీసులకు సేవలందించనుంది. ఇన్ పేషంట్ విభాగం నందు ఉచిత వైద్య సేవలను పోలీసులు వారి కుటుంబ సభ్యులు పొందవచ్చును. న్యూరో సర్జరీ, జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ, గైనకాలజీ, పీడియాట్రిషన్, ఆర్థోపెడిక్, కిడ్నీ సమస్యలకు, ఇఎన్ టి విభాగాలలో వైద్య సేవలు మొదలు..పోలీసు సిబ్బందికి మరియు వారి కుటుంబ సభ్యులకు ఆరోగ్య భద్రత కింద వైద్య సేవలకు సుదూర ప్రాంతాలకు వెళ్లవలసిన సందర్భంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ ప్రత్యేక చొరవతో ఆదిలాబాద్ జిల్లాలోనే మొట్టమొదటిసారిగా ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని నక్షత్ర హాస్పిటల్ నందు పలు విభాగాలలో ఇన్ పేషెంట్ అయిన వారికి ఉచిత వైద్య సేవలను ఈరోజు నుండి ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. శనివారం ఉదయం స్థానిక నక్షత్ర హాస్పిటల్ ను సందర్శించిన జిల్లా ఎస్పీ హాస్పిటల్ పరిసరాలను, అందించే సేవలు హాస్పిటల్ నందు అందించబడే వైద్య సేవల పద్ధతిని పరిశీలించారు. ఐ సి యు, ఎన్ ఐ సి యు, జనరల్ విభాగం, ల్యాబ్, ఓపి, ఆపరేషన్ థియేటర్ లాంటివి పరిశీలించి సిబ్బందికి నాణ్యమైన సేవలు సకాలం లో అందించాలని సూచించారు. ఆరోగ్య భద్రత కింద పోలీసు సిబ్బందికి న్యూరో సర్జరీ, జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ, గైనకాలజీ, పీడియాట్రిషన్, ఆర్థోపెడిక్, కిడ్నీ సమస్యలకు, ఇఎన్ టి విభాగాలలో వైద్య సేవలు అందించనున్నట్లు తెలిపారు. ఆస్పత్రి డాక్టర్లు సందీప్ ఐత్వర్ మరియు శిల్ప అకిరా జిల్లా ఎస్పీకి పుష్పగుచ్ఛం, శాలువా తో సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పోలీస్ సిబ్బంది ఈ అవకాశాన్ని ఆపత్కాల సమయంలో వినియోగించుకోవాలని సూచించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని పోలీసు సిబ్బందికి సదూర ప్రాంతాలకు వెళ్లవలసిన అవసరం లేకుండా ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో ఆరోగ్య భద్రత కింద నక్షత్ర హాస్పటల్ లో తెలుపబడిన సేవలను ఇన్ పేషెంట్ విభాగం నందు పొందవచ్చునని సిబ్బందికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు సందీప్ ఐత్వర్, శిల్ప ఆకేరా, ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, ఒకటో పట్టణ సీఐ బి సునీల్ కుమార్, పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు పెంచాల వెంకటేశ్వర్లు, పోలీస్ సిబ్బంది డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.





## ఆల్ఫా జలం పట్టివేత



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మే:-17 బోధన్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని బెలాల్ గ్రామంలో ఎక్సైజ్ ఎన్ ఫోర్స్ మెంట్ సీఐ స్వప్న ఆధ్వర్యంలో పలువురి ఇళ్లలో సోదాలు నిర్వహించారు. ఇందులో భాగంగా ముస్తాబాద్ వీరాగౌడ్ ఇంటిలో 264 గ్రా. అల్ప్రాజోలం స్వాధీన పరుచుకొని, నిందితుడిని, నిషేధిత ఉత్ప్రేరకాన్ని తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం బోధన్ ఎక్సైజ్ స్టేషన్ కు అప్పగించినట్లు సీఐ స్వప్న తెలిపారు. ఈకార్యక్రమంలో ఎస్ ఐ లు నరసింహాచారి, బి. రామ్ కుమార్, రాజన్న, హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుల్స్ రామ్ బచ్చన్, గంగారాం మరియు సాయి కుమార్లు పాల్గొన్నారు.

# పశువుల అక్రమ రవాణా నిరోధానికి పకడ్బందీ చర్యలు

**- బక్రీద్ సందర్భంగా సమన్వయ కమిటీ సమావేశంలో కలెక్టర్, సీ.పీ**
**- సమన్వయంతో పని చేస్తూ సమస్యలు తలెత్తకుండా చూడాలి**



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) మే 17: పశువుల .అక్రమ రవాణాను నిరోధించేందుకు గట్టి నిఘా కొనసాగించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య అధికారులను ఆదేశించారు. బక్రీద్ వేడుకను పురస్కరించుకుని కలెక్టర్ అధ్యక్షతన శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో జంతు సంక్షేమం, గోవధ నిషేధంపై జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పశువుల అక్రమ రవాణా నిరోధం, జంతు సంక్షేమ నియమాల అమలుపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్, సీ.పీ సమీక్షించారు. బక్రీద్ పండుగను దృష్టిలో పెట్టుకుని ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో విధులు నిర్వర్తించాలని సూచించారు. జంతు సంక్షేమం కోసం ఉద్దేశించిన చట్టాల ఉల్లంఘన జరగకుండా చూడాలని అన్నారు. గోవధ నిషేధ చట్టం 1977 ప్రకారం గోవులను వధించడంపై నిషేధం ఉందని, తెలంగాణాలో ఒంటెలను కూడా వధించకుండా నిషేధం అమలులో ఉందని సూచించారు. ఈ విషయాలపై ప్రజలకు విస్తృతస్థాయిలో అవగాహన కల్పిస్తూ, ఎక్కడ కూడా గోవులు, ఒంటెలను వధించకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పశువులను స్లాటర్ హౌజ్ లలోనే వధించాలని, రోడ్లపై ఎక్కడబడితే అక్కడ వధించరాదని సూచించారు. పశువులను తరలించడానికి, వాటిని వధించడానికి ముందు తప్పనిసరిగా పశు వైద్యాధికారిచే ధ్రువీకరణ పొందాలని అన్నారు. బక్రీద్ పండుగ దృష్ట్యా వెటర్నరీ వైద్యులు అన్ని చోట్ల సరిపడా సంఖ్యలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని పశు సంవర్ధక శాఖ అధికారులను ఆదేశించారు. పశువుల అక్రమ రవాణాను నిరోధించేందుకు జిల్లాలోని కందకుర్తి, సాలూర, పొతంగల్, ఖండ్ గావ్ అంతర్రాష్ట్ర చెక్ పోస్టులతో పాటు, సాటాపూర్, యంచ, ఇందల్వాయి, ఉమ్మెడ, జన్నెపల్లి, మామిడిపల్లి తదితర ప్రాంతాల వద్ద ప్రత్యేకంగా అంతర్ జిల్లా చెక్ పోస్టులను ఏర్పాటు చేస్తున్నామని సీ.పీ తెలిపారు. రెవెన్యూ, పోలీస్, రవాణా శాఖలకు చెందిన అధికారులు నిరంతరం నిఘా ఉండేలా పర్యవేక్షణ జరపాలన్నారు. నిబంధనలకు విరుద్ధంగా పశువులను తరలిస్తే వెంటనే సీజ్ చేసి చట్టపరంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. పశువుల అక్రమ రవాణాకు సంబంధించి ఫిర్యాదులు వచ్చిన వెంటనే స్పందించాలని, క్షేత్రస్థాయికి వెళ్లి శాంతిభద్రతల సమస్య తలెత్తకుండా సంయమనంతో వ్యవహరిస్తూ అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు హితవు పలికారు. సీజ్ చేసిన పశువులకు తగిన షెల్టర్ కల్పిస్తూ, వాటికి పశుగ్రాసం, నీటి వసతి అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. సాటాపూర్, ఇందల్వాయి తదితర చోట్ల కొనసాగే పశువుల వారాంతపు సంతలలో నిబంధనలకు అనుగుణంగా, పశు సంరక్షణ చట్టానికి లోబడి క్రయవిక్రయాలు జరిగేలా చూడాలన్నారు. వ్యర్థాలను ఎక్కడబడితే అక్కడ పారవేయకుండా చూడాలని, వ్యర్థాలను వెంటదివెంట జనావాసాలకు దూరంగా తరలించేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని మున్సిపల్, పంచాయతీరాజ్ శాఖల అధికారులకు సూచించారు. సున్నితమైన, సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా శాంతియుత వాతావరణంలో బక్రీద్ వేడుక జరిగేలా కృషి చేయాలని హితవు పలికారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అంకిత్, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, జిల్లా రవాణా శాఖ అధికారి ఉమామహేశ్వర రావు, ట్రాన్స్కో ఎస్.ఈ రవీందర్, నిజామాబాద్, బోధన్, ఆర్మూర్ ఏ.సీ.పీలు రాజా వెంకట్ రెడ్డి, శ్రీనివాస్, వెంకటేశ్వర్ రెడ్డి, పోలీస్, రెవెన్యూ, పశు సంవర్ధక, పంచాయతీ, మున్సిపల్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.



## యువత అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం



**- ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

మల్యాల, మే 17: తెలంగాణ పత్రికయువత క్రీడల్లో రాణించాలని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. క్రీడా స్ఫూర్తి కోసం కాంగ్రెస్ సీనియర్ నాయకులు బత్తిని శ్రీనివాస్ ఆధ్వర్యంలో శనివారం మండలంలోని తక్కలపల్లి గ్రామానికి చెందిన యువకులు క్రికెట్, వాలీబాల్ నెట్లు, లైటింగ్ పరికరాల మౌలిక సదుపాయాల కల్పించాలని వినతిపత్రం అందించారు. యువత అభివృద్ధి నా ప్రథమ ప్రాధాన్యత. అవసరమైన క్రీడా పరికరాలు, మైదానంలో వెలుతురు వంటి సదుపాయాల కోసం త్వరితగతిన సౌకర్యం కల్పించినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో తక్కలపల్లి సింగిల్ విండో చైర్మన్ చంద్రశేఖర్ నాయకులు బండి రవి గౌడ్ సుదర్శన్ గ్రామ యువకులు పాల్గొన్నారు

## రాజారెడ్డి సేవలు మరవలేనివి: సీపీఐ జాతీయ నేత

కథలాపూర్ తెలంగాణ పత్రిక మే 17 కార్మిక సంఘం నేత గడ్డం రాజారెడ్డి సేవలు మరువలేనివని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి అన్నారు శనివారం కథలాపూర్ మండలం భూషణ్రావుపేట లో రాజారెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు రైతుల, కార్మికుల సంక్షేమానికి చేసిన సేవలను కొనియాడా రు ఈ కార్యక్రమంలో మార్క పేడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి, నాయకులు సురేష్, విశ్వనాథం, రాములు, చిన్నారెడ్డి తదితరులు ఉన్నారు



## కండక్టర్ కాలిపై నుంచి వెళ్లిన బస్సు...

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ-మే 17 :- ఇచ్చోడ మండలం లోని స్థానిక బస్టాండ్ లో ప్రమాదం చోటు చేసుకుంది. స్థానికుల వివరాలప్రకారం:భైంసా నుంచి ఆదిలాబాద్ వెళ్తున్న ఆర్టీసీ బస్సు ఇచ్చోడ బస్టాండ్ లో నుండి ఆదిలాబాద్ తిరుగు ప్రయాణం వెళ్లే క్రమంలో బస్ డ్రైవర్ వెనక్కి తీస్తుండగా.. బస్సు వెనక ఉన్న కండక్టర్ కాళ్లు జారీ కిందపడ్డాడు. అదే



సమయంలో బస్సు అతని కాళ్లపై నుంచి వెళ్లగా గాయాలయ్యాయి తీవ్రగాయాలయ్యాయి. గమనించిన స్థానికులు 108 కు కాల్ చేయగా శరవేగంతో సంఘటన స్థలానికి చేరుకొని 108 అంబులెన్సు లో రిమ్స్ కు తరలించారు.

# కార్పోరేట్ కళాశాలల యందు విద్యార్థినీ,విద్యార్థుల దరఖాస్తులకు ఆహ్వానము..

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మే 17యాదాద్రి భువనగిరి జిల్లాలో 2025, ఏప్రిల్ మాసములో 10వ, తరగతి ఉత్తీర్ణులై జి.పి.ఏ. 7 గ్రేడ్ / (400) మార్కులకు పైబడి లేదా సమానముగా ఉన్న యస్.సి., యస్.టి., బి.సి.,ఇ.బి.సి.,మైనారిటి మరియు వికలాంగుల విద్యార్థినీ / విద్యార్థుల నుండి 2025-26 సంవత్సరమునకు గాను కార్పొరేట్ కళాశాలల యందు అడ్మిషన్ కొరకు ఈ నెల తేది. 17.05.2025 నుండి చివరి తేది.31.05.2025 వరకు అవకాశం ఉన్నందున విద్యార్థులు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకొనగలరని జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి (ఇంచార్జ్) డి.కె. వసంత కుమారి తెలిపారు.విద్యార్థినీ,విద్యార్థులు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకొనేటప్పుడు అవసరమైన ధృవపత్రములను స్కాన్ చేసి ఆన్ లైన్ లో అప్ లోడ్ చేయవలెను.విద్యార్థినీ / విద్యార్థులు వారి ధరఖాస్తును ఆన్ లైన్ లో %ట్రజూం:ff/వశ్రీఖఅస్త్రుఖఝవజూఖం.ఎస్త్రస్త్ర.స్త్రశీఱ.ఱఅ% అను వెబ్ సైట్ నందు నమోదు చేసుకొనవలెను. అన్ని ధృవీకరణ పత్రములు తప్పని సరిగా కలిగి ఉండవలెను.ఏ ధృవీకరణ పత్రము లేకున్నాఅడ్మిషన్ ఇవ్వబడదు. వివరములకు జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి కార్యాలయము, కలెక్టర్ కాంప్లెక్స్, రూమ్.నెం.17,రాయగిరి నందు సంప్రదించగలరు.

# ఏఈఓ ప్రణీతను సస్పెన్షన్ చేయడం తగదు

**- సర్వాయి పాపన్న మోకు దెబ్బ జిల్లా కార్యదర్శి బైరి విశ్వనాథం గౌడ్**



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మే 17 :రాజాపేట మండల రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి ఉత్తమంగా విధులు నిర్వహించేఏఈఓ ప్రణీతను సస్పెన్షన్ చేయడం తగదని సర్వాయి పాపన్న మోకు దెబ్బ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి బైరి విశ్వనాథం గౌడ్ అన్నారు.శనివారం ఆలేరు లో ఏర్పాటు చేసిన విలేకరులమాట్లాడుతూ..సమావేశంలో ఆమె బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తున్న ఏఈఓ ను మండల ఉత్తమ ఏఈఓగా అవార్డు కూడా దక్కిందనిగుర్తు చేశారు.దూది వెంకటాపురం ఐకెపి కేంద్రంలో దళారుల ధాన్యం విక్రయిస్తున్నారని ఆమె ముందస్తుగానే గుర్తించి అలాంటి ధాన్యాన్నికొనుగోలు చేయనని తేల్చి చెప్పి,ఈ విషయం మండల అధికారులకు సైతం తెలిపారనిచెప్పారు.అలాంటిది ఉన్నతాధికారులు ఉత్తమ ఏఈఓను విధుల్లో నుంచితొలగించారన్నారు.వెంటనే ఆమెను విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# సరస్వతి నదిలో సంగారెడ్డి భక్తుల పుష్కర స్నానం

సంగారెడ్డి 17 మే (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.... స్త్రీ జ్యోతిర్వాస్తు విద్యాపీఠం నిర్వహణలో సంగారెడ్డికి చెందిన భక్తులు ఉత్తర□ండ్లోని బద్రీనాథ్ సమీపంలో సరస్వతి నదిలో పుష్కర స్నానాన్ని శనివారం ఆచరించారు. పుష్కర స్నానం గురించి భక్తులు శ్రీ విద్యాపీఠం వ్యవస్థాపకులు బ్రహ్మశ్రీ డాక్టర్ శ్రీ మహేశ్వర శర్మ సిద్ధాంతి వివరించారు. 250 మంది భక్తులు పుష్కర స్నానాన్ని చేశారు. జ్యోతి వాస్తు విద్యాపీఠం నందు పుష్కర స్నానాల గురించి తెలియజేస్తూ ఆయన పరివేక్షణలో విద్యాపీఠం భక్తులందరూ బద్రీనాథ్ వెళ్లే సమయంలో సరస్వతి సమీపంలోని సరస్సులో స్నానాలు చేయడం గర్వంగా ఉందని వారు తెలిపారు. ఇలాంటి పుష్కర స్నానాలు ఆచరించడం మానవాళికి అందరికీ



సంతోషకరమని భక్తులకు ఆయన తెలియజేయడం జరిగినది.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

ఆమనగల్లు మే 17 (తెలంగాణ పత్రిక) ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మృతురాలు నీలం లక్ష్మమ్మ కుటుంబానికి ఆర్థిక సహాయం బ చేయడం జరిగింది. రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం జంగారెడ్డి పల్లి గ్రామంలో నీలం లక్ష్మమ్మ అనారోగ్య కారణంగా మృతి చెందడం జరిగింది. ఈ విషయాన్ని మాజీ ఎంపీపీ నిర్మల శ్రీశైలం గౌడ్ ద్వారా తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, తెలంగాణ మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్%ు%బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్ మృతురాలి దాన సంస్కారాల నిమిత్తం తక్షణ ఆర్థిక సహాయాన్ని 3000 రూపాయలని సహాయం చేశాడు. ఎంపీపీ నిర్మల శ్రీశైలం గౌడ్ 2000 రూపాయలు రూపాయలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ విలేజ్ ప్రెసిడెంట్ మోహన్ రెడ్డి, తిరుపతి, మాజీ ఉపసర్పంచ్



మల్లేష్, మాజీ వార్డ్ మెంబర్ మల్లేష్, మధు, మహేష్, నీలం నరసింహ, మహేష్, మల్లేష్, నరసింహ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఖేలో ఇండియా సీనియర్ నేషనల్ గేమ్స్ ఎంపికైన గోలేటి క్రీడాకారినీలు..

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక )ఖేలో ఇండియా నేషనల్ గేమ్స్ సెపక్ తక్ర బీచ్ లెగ్ వాలీబాల్పోటీలు ఈనెల 19 నుండి 24 వరకు గుజరాత్ రాష్టం, దయ్యు ధమాన్ బీచ్ లో జరుగు నేషనల్ సీనియర్ జాతీయ స్థాయి పోటీలకు కొమురం భీమ్ జిల్లా, రెబ్బేనా మండలం, గోలేటి గ్రామం కు చెందిన కుమ్మరి. శ్రీ స్ఫూర్తి కారుణ్య, తోట అనూష లు ఎంపిక యారని తెలంగాణ రాష్ట్ర సెపక్ తక్రా ప్రధాన కార్యదర్శి ఆర్. శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఖేలో ఇండియా గేమ్స్ చెయ్యడం, శుభ పరిణామం,యూత్ క్రీడాకారులను వెలికి తియ్యడం, ఒలింపిక్ గేమ్స్ కు పంపడం, మెడల్ కు సిద్ధం చెయ్యడం గర్వకారణం, గతం లో కారుణ్య 2025 వరంగల్ లో జరిగిన సీనియర్ నేషనల్ జాతీయ స్థాయి పోటీలో పాల్గొన్నది. అనూష 2022 లో రాజస్థాన్ జూనియర్ జాతీయ స్థాయి పోటీలో పాల్గొన్నది. ఈ ఎంపిక అయినా క్రీడాకారినులను ఉమ్మడి ఆదిలాబాద్ ఒలింపిక్ వైస్ ప్రెసిడెంట్ ఆర్. నారాయణ రెడ్డి, తెలంగాణ బాల్ బాడ్మింటన్ సంయుక్త కార్యదర్శి.



ఎస్ తిరుపతి, తెలంగాణ రాష్ట్ర సెపక్ తక్రా సంయుక్త కార్యదర్శి పి. శిరీష, తెలంగాణ రాష్ట్ర సెపక్ తక్రా ఎగ్జిక్యూటివ్ మెంబర్స్, కె. భాస్కర్, ఆర్. రామకృష్ణ, కె. మల్లేష్, షార్ప్ స్టార్ బాల్ బాడ్మింటన్ అధ్యక్షులు. వి. మహేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి. ఎమ్. వెంకటేశ్వర్లు. యూ. శంకర్, రెడ్డి. సతీష్, సాంబయ్య, చందర్, హరిలాల్. మల్లేష్, అనిల్ గౌడ్, జి. శ్రీధర్ అభినందనలు తెలిపారు

# ఘనంగా నగర సంకీర్తన...

చిట్యాల , తెలంగాణ పత్రిక :మండల కేంద్రం లో వెంకట్రావుపల్లి సి గ్రామం లోని శ్రీ అభయాంజనేయ స్వామి దేవస్థానం లో హనుమాన్ మాలదారులు శనివారం గ్రామం లో నగర సంకీర్తన కార్యక్రమంని అంగరంగ వైభవం గా నిర్వహించారు. అనంతరం హనుమాన్ స్వాములు గ్రామం లోని అన్ని పురావిధుల గుండా హనుమాన్ వేశాధారణలో రామనామా స్మరణ చేస్తు డీజే చప్పుళ్లతో అంజన్న స్వామి ల గంతులు వేస్తూ హంగామా చేస్తూ రామ నమా స్మరణ తో జై హనుమాన్ జై శ్రీరామ్ నినాదాలు చేశారు.ఈ కార్యక్రమం లో దేవస్థానం గురుస్వాములు ఈగ కోటి, బ్రాహ్మం, మాసు రమేష్, చారి, అంకం రమేష్, కొక్కుల కరుణాకర్, చిలుకల సదానందం,జంగపల్లి సతీష్,అంకం సదానందం,కన్నె స్వాములు



సతీష్, ప్రవీణ్, నాగరాజు, నగేష్, సురేష్, బిట్టు దేవస్థాన హనుమాన్ స్వాములు,తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు

తెలంగాణ పత్రిక జుక్కల్ ప్రతినిధి: బిచ్కుంద మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల కోసం జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు శనివారం శంకుస్థాపన చేసి లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేశారు. ప్రజా ప్రభుత్వం ఇళ్లు లేని పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలనే ధృడ సంకల్పంతో పని చేస్తుందని, అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే గారు తెలిపారు..



# డాక్టరేట్ అవార్డు పొందిన బిజ్జి రవి...

**- తెలంగాణ సమగ్ర మత్స్య అభివృద్ధి మూల్యాంకనం అవగాహనపై**
**- ఉస్మానియా విశ్వవిద్యాలయం యూనివర్సిటీ ఆధ్వర్యంలో**





గంభీరావుపేట తెలంగాణ పత్రిక మే 17 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం దమ్మన్నపేట గ్రామ వాసి బిజ్జి బాలభూమయ్య ఎల్లవ్వల కుమారుడైన బిజ్జి రవి గారి అత్యున్నత విశ్వవిద్యాలయమైన ఉస్మానియా యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ అవార్డు ప్రదానం చేశారు తెలంగాణలో సమగ్ర మత్స్య అభివృద్ధి పథకం - మూల్యాంకనం అవగాహన అనే అంశంపై చేసిన పరిశోధనకు గాను వాణిజ్య శాస్త్ర విభాగము నుండి డాక్టరేట్ ప్రదానం చేశారు అనంతరం రవి మాట్లాడుతూ తాను ఒక వ్యవసాయ కుటుంబం నుండి వచ్చిన వ్యక్తినని సంవత్సరంలో నాలుగు ప్రభుత్వ ఉద్యోగాలతోపాటు డాక్టరేట్ పొందడం తనకు ఎంతో గర్వంగా ఉందన్నారు. ప్రస్తుతం ప్రభుత్వ కళాశాల కొండపాకలో జూనియర్ లెక్చరర్ గా కామర్స్ విభాగంలో పనిచేస్తున్నట్లు తెలిపారు ఈ విజయపథంలో నడవడానికి కారకులైన నాకు జన్మనిచ్చిన తల్లిదండ్రులు అక్కలు బావలు, అన్నయ్య వదిన చిన్ననాటి గురువులు అలాగే ఈ పరిశోధనలో సహకరించిన ఓయూ కామర్స్ విభాగ ప్రొఫెసర్లకు ముఖ్యంగా నన్ను వెన్నంటి ముందుకు నడిపించిన మా సూపర్వైజర్ ఎస్ వితాదేవి లకు నా ప్రత్యేక ధన్యవాదములు తెలుపుచున్నానని మైలురాయిలో నాకు సహకరించిన మిత్రులందరికీ పేరుపేరునా ధన్యవాదములు తెలుపుచున్నానని తెలిపారు

# రాజీవ్ యువ వికాస పథకం పై కసరత్తు...

**- రాజీవ్ యువ వికాస పథకం అమలుకు పట్టిష్టమైన చర్యలు తీసుకోవాలి**
**- అదనపు కలెక్టర్(రెవెన్యూ) వీరారెడ్డి**

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మే 17రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాస పథకం అమలుకు పట్టిష్టమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్(రెవెన్యూ) వీరారెడ్డి అన్నారు.శనివారం కలెక్టర్ కార్యాలయంలో రాజీవ్ యువ వికాస పథకం అమలు తీరుతెన్నులపై సంబంధిత అధికారులతో అదనపు కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ... జిల్లాలో రాజీవ్ యువ వికాస పథకం కింద లబ్ధిదారుల నుండి 39వేల దరఖాస్తులు స్వీకరించడం జరిగిందన్నారు.జూన్ రెండో తేదీ నుండి 9వ తేదీ వరకు మంజూరు ధ్రువ పత్రాలు లబ్ధిదారులకు అందజేయనున్నందున లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా చేపట్టేందుకు సంబంధిత యూనిట్లపై అవగాహన పొందాలన్నారు.అలాగే ఆయా ప్రాంతంలో యూనిట్ నెలకొల్పడంలో మార్కెటింగ్ ఆవశ్యకత ను గుర్తించాలన్నారు.యూనిట్ స్థాపనలో సామాగ్రికి, ఏర్పాటుకు అయ్యే ఖర్చులను అంచనా వేయాలన్నారు.నెలకొల్పే ప్రతి యూనిట్ ఆయా ప్రాంతంలో డిమాండ్ కలిగి ఉండటంతో పాటు లబ్ధిదారుని జీవన



ప్రగతి పెంచే విధంగా ఉండాలన్నారు. రాజీవ్ యువ వికాస పథకంతో ప్రతి నిరుపేద లబ్ధిదారుడు బలోపేతం కావాలన్నదే ప్రభుత్వ ఉద్దేశం అన్నారు.ఈ సమావేశంలో డి ఆర్ డి ఓ నాగిరెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్యాంసుందర్,బీసీ వెల్ఫేర్ యాదయ్య, పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ మోతిలాల్,చేనేత జౌళి శాఖ ఏడి శ్రీనివాసరావు ఉద్యాన శాఖ అధికారి సుభాషిని ఫిషరీస్ ఏడి రాజారాం వ్యవసాయ శాఖ ఏడి నీలిమ,లీడ్ బ్యాంకుమేనేజర్ శివరామకృష్ణ ఇండస్ట్రీస్ ఏడి విజయ్ కుమార్ రెడ్డి డిఎంహెచ్వో డాక్టర్ మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీ గురుకుల పోస్టర్ ఆవిష్కరించిన రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి..

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మే 17యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని మూడు మైనార్టీ గురుకుల పాఠశాల,కళాశాల లో ప్రవేశాలకు సంబంధించి గోడ పత్రిక ను రెవెన్యూ అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో ఉన్న మైనారిటీ గురుకుల పాఠశాల మరియు కళాశాల ఆలేరు (బాలికలు) భువనగిరి (బాలురు) చౌటుప్పల్ (బాలురు) లో ముస్లిం విద్యార్థులకు 5వ తరగతి నుంచి 9వ తరగతి వరకు అలాగే ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం లో ప్రవేశాలు జరుగుతున్నాయి అని మూడు సంస్థల్లో కూడా విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నారని కాబట్టి ముస్లిం విద్యార్థులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి



యాదయ్య,ఆర్.సి.ఓ గంధ్ర శ్రీకాంత్,వివిధ జిల్లా సంక్షేమ అధికారులు నాగిరెడ్డి,శ్యాంసుందర్ మరియు మాజీద్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి రిసోర్స్ పర్సన్ గా ఎంపికైన అభయ్ రాజ్ ను అభినందించిన జిల్లా విద్యాశాఖాధికారి

రాయికల్ మే17(తెలంగాణ ప్రతిక):తెలంగాణ రాష్ట్రంలోని ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయులకు బోధన పరమైన శిక్షణ అందించడం మరియు కరదీపికల రూపకల్పన కోసం రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణ సంస్థ సబ్జెక్టు వారీగా రాష్ట్ర స్థాయి రిసోర్స్ పర్సన్ లను ఇంటర్వ్యూల ద్వారా ఎంపిక చేయగా జగిత్యాల జిల్లా రాయికల్ మండలం లోని కుమ్మరి పల్లె పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కడకుంట్ల అభయ్ రాజ్ పరిసరాల విజ్ఞానం సబ్జెక్టులో ప్రథమ స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా వారు రాష్ట్ర స్థాయిలో జిల్లా స్థాయి రిసోర్స్ పర్సన్ లకు శిక్షణ అందించడం జరిగింది. అదే విధంగా ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమాల పరిశీలనకు గాను అభయ్ రాజ్ ను నిజామాబాద్, సిరిసిల్ల, జగిత్యాల జిల్లాలకు రాష్ట్ర స్థాయి పరిశీలకులుగా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా అభయ్ రాజ్ ను జిల్లా విద్యాశాఖాధికారి రాము అభినందించారు.ఈ కార్యక్రమంలో



జిల్లా సెక్టోరియల్ అధికారులు కొక్కు రాజేష్, చిప్ప సత్యనారాయణ, పీఆర్ టీయూ జిల్లా అధ్యక్షులు బోయినపల్లి ఆనందరావు, ప్రధాన కార్యదర్శి యాళ్ళ అమర్ నాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

PRIN
Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Edit : B.VENKATESHAM, Cell : 8341110 143

# ప్రతి ఒక్కరికీ చుట్టంల ఉండే చట్టం భూ భారతి చట్టం

### - భూ భారతి పైలెట్ ప్రాజెక్టు గ్రామంగా ఎంపికైన బుగ్గారంలో పర్యటించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

మే 17 (తెలంగాణ పత్రిక) జగిత్యాల రూరల్రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ భారతి నూతన రెవెన్యూ చట్టం అమలులో బాగంగా ధర్మపురి నియోజకవర్గంలోని బుగ్గారం మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసిన నేపథ్యంలో శనివారం రోజున బుగ్గారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో నిర్వహించిన భూ భారతి సదస్సు కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ తో కలిసి ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్,ఎమ్మెల్యే సంజయ్ కుమార్,జిల్లా కలెక్టర్,జిల్లా అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా రైతులు నుండి ఇట్టి చట్టం పైన ఉన్న సందేహాలను,సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకొని అట్టి ప్రశ్నలకు మంత్రి సమాధానం ఇచ్చారు.అనంతరం ఇట్టి చట్టం కింద పరిష్కరించిన పలు సమస్యలకు సంబంధిచిన ప్రొసీడింగ్స్ కాపీలను దరఖాస్తుదారుల అందజేసారు.ఈ సందర్భంగా విప్ లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ఖమ్మం గడ్డపైన అప్పటి ప్రభుత్వం మీద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి అధ్యక్షతన శ్రీనివాస్ రెడ్డి నిర్వహించిన సభ తర్వాత కాంగ్రెస్ పార్టీలో నూతన ఉత్సాహం రావడం జరిగిందనీ,ఎన్నికల్లో గెలిచిన ఓడిన నిరంతరం ప్రజల మధ్య ఉండటం జరిగిందని,ఒక దళిత వర్గం నుండి జిల్లా పరిషత్ అధ్యక్షుడిగా ఎస్సీ కార్పరేషన్ చైర్మన్ గా ఎమ్మెల్యేగా,విప్ గా ఈ హొదాలో కొనసాగడం జరుగుతుందని,ఇటీవల గోదావరిలో నీటి మట్టం తక్కువ ఉన్నందున గోదావరిలో నీటిని విడుదల చేయాలని సీఎం గారి దృష్టికి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లిన వెంటనే వారు స్పందించి ఇరిగేషన్ అధికారులతో కలిసి సమావేశం నిర్వహించి జీవన్ రెడ్డితో కలిసి వెళ్ళి నీటిని విడుదల చేయించడం జరిగిందని,లిఫ్ట్ ల మీద అధారపడి సాగు చేసుకునే రైతాంగానికి మేలు జరిగే విధానంగా వాటిని మరమ్మతులు చేయించి వాటి నిర్వహణ కూడా ప్రభుత్వమే నిర్వహించే బాధ్యత తీసుకోవాలని ఉత్తం కుమార్ రెడ్డిని కోరడం జరిగిందనీ,తలాపున గోదావరి ఉన్న ధర్మపురి ప్రాంతానికి నీటిని అందించకుండా అదనపు టీఎంసీ పేరిట వెల్గటూర్ మండలానికి చెందిన ఎంతో విలువ గల రైతుల భూములను లాక్కున్న అప్పటి మంత్రి కొప్పుల ఈశ్వర్ కనీసం పట్టించుకోలేదనీ,ధర్మపురి ప్రాంతానికి సంబంధించి 6 మండలాలు ఉంటాయని,ఇక్కడ రెవెన్యూ పరంగా కొంత ఇబ్బందులు ఉన్నాయని,కావున రెవెన్యూ డివిజన్ ఏర్పాటూ చేయాలని,అదే విధంగా సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని కూడా ధర్మపురిలో ఏర్పాటు చేయాలని కోరుతున్నట్లు తెలిపారు.మంత్రి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూచాలా సుదీర్ఘమైన కష్ట నష్టాలు ఎదుర్కొని ఎటువంటి ఇబ్బందులు ఉన్న కష్టాన్ని దిగమింగుకొని,మంత్రి హొదాలో కొప్పుల ఈశ్వర్ ఉన్న కూడా లక్ష్మణ్ కుమార్ నీ ప్రజలు గెలిపించుకోవడం జరిగిందనీ,దొర గారి మధ్య ఒక నలుగురు కలిసి రూపొందించింది ధరణి ఐతే ప్రజలతో,అధికారులతో చర్చించి అద్భుతంగా రూపొందించింది భూ భారతి చట్టం అని,ప్రతి ఒక్కరికీ చుట్టంల ఉండే చట్టం భూ భారతి చట్టమని,మొదటి సారిగా రెవెన్యూ అధికారులను ప్రజల వద్దకే పంపి భూ సమాస్యలను పరిష్కరించడం జరుగుతుందని,ఏ అధికారులైన ఉద్దేశ పూర్వకంగా తప్పు చేస్తే వారి పైన చట్ట పరంగా చర్యలు తీసుకునే విదంగా చట్టంలో పొందు పర్చడం జరిగిందని,గత ప్రభుత్వంలో సాదా బైనామలు ఉన్న వారు దరఖాస్తు చేసుకోవచ్చు అని ప్రచారం చేశారు కానీ,అది ఆచరణలో అమలు కాలేదని,ధరణి కారణంగా జరిగిన పొరపాట్లను తిరిగి పరిష్కరించే విధంగా ఈ పోర్టల్ను ఏర్పాటు చేయడం జరిగిందనీ,మీకు సంబంధించి ఏటువంటి తప్పు జరిగిన దాన్ని మీ పై అధికారికి దరఖాస్తు చేసుకొనే అవకాశం ఇవ్వడం జరిగిందనీ,ఏ రైతు అన్న స్వచ్ఛందగా సర్వే చేయించుకున్న అట్టి మ్యాప్ ను కూడా పాస్ బుక్కులో నమోదు చేయడం జరుగుతుందనీ,దీని గురించి ప్రత్యేకంగా 6 వేల మంది




సర్వేయర్లకు లైసెన్స్ ఇచ్చి నియమించడం జరుగుతుందనీ,గతంలో వంశ పారంపర్యంగా వచ్చిన భూమిని మ్యుటేషన్ చేసుకునేందుకు 30 రోజులు గడువును ఇచ్చి మ్యుటేషన్ ఇవ్వడం జరుగుతుందనీ,ప్రభుత్వ భూములను కబ్జాదారుల ఇవ్వకుండా అధికారులు పనిచేయాలని ఆదేశిస్తున్నామని,రైతులు ఏదైనా ఆవసరం కోసం వస్తే అధికారులు చీదరించుకోకుండా అట్టి సమస్యలను పరిష్కరించాలని,ఎండపెల్లి ఎమ్మార్వో ఆఫీస్ కు పక్కా భవనం లేదని నా దృష్టికి తీసుకురావడం జరిగిందని దాన్ని శాంక్షన్ చేస్తున్నామని,అందరి అభిప్రాయాలకు అనుగుణంగా ఒక్క రెవెన్యూ డివిజన్ ప్రభుత్వం నుండి మంజూరు చేస్తే అది ధర్మపురికి వచ్చే విధంగా నేను చూస్తానని,సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని కూడా ధర్మపురిలో ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని,రేవంత్ రెడ్డి సూచన మేరకు ఈ చట్టాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లలని,పేదవారికి ఇచ్చిన హామీలను ముందు నెరవేర్చే విధంగా ముందుకు వెళ్లడం జరుగుతుందనీ,డబ్బులు ఉన్న లేకున్న తల తాకట్టు పెట్టీ అయినా ఇల్లు కట్టుకుందాం అనే వారికి ఇళ్లు కట్టించే బాధ్యత కాంగ్రెస్ పార్టీ తీసుకుంటుందని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో అధికారులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



కోదాడ : మే 17 (తెలంగాణ పత్రిక ) కోదాడ పట్టణంలోని చైతన్య భారతి విద్యాలయంకు చెందిన 1997- 1998 కి చెందిన 10వ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని కోదాడ పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల భవన సమీపంలోని ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. పూర్వంలో తమకు విద్యను బోధించిన గురువులను ఘనంగా సన్మానించి పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## అకాల వర్షానికి తడిసిన ధాన్యం ఆవేదన చెందిన అన్నదాత



మే 17 (తెలంగాణ పత్రిక) జగిత్యాల పట్టణం జగిత్యాల లో నిన్న రాత్రి కురిసిన అకాల వర్షానికి చల్ గల్ వ్యవసాయ మార్కెట్లో ఉన్న కల్లాల్లో ధాన్యం తడిసి మొలకలు రావడం జరిగింది. ఆరుగాలం కష్టపడి పండించిన పంట వర్షపు నీటి పాలు కావడంతో అన్నదాత ఆవేదన చెందినాడు. ఈ సందర్భంగా రైతు మాట్లాడుతూ తడిచిన ధాన్యాన్ని ఎలాంటి షరతులు లేకుండా ప్రభుత్వం కొనుగోలు చేయాలని ధాన్యానికి తగిన మద్దతు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. కొనుగోలు వీలైనంత తొందరగా జరపాలని కొనుగోలు ఆలస్యం కావడం మూలంగానే కురిసిన అకాల వర్షానికి ధాన్యం నీటి పాలు కావడం జరిగింది అని అన్నదాతలు ఈ సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు.

## అత్యవసర సమయంలో రక్తదానం చేసిన యువకుడు



కథలాపూర్ తెలంగాణ పత్రిక మే 17 హైదరాబాదులోని బంజారాహిల్స్ ప్రైవేట్ హాస్పిటల్ లో రవి కుమార్ అనే యువకుడికి కిడ్నీ సంబంధ వ్యాది తొ బాధపడుతూ రక్తం అవసరం ఉండగా విషయాన్ని తెలుసుకున్న కథలాపూర్ మండలం పోతారం గ్రామానికి చెందిన బండ రాజశేఖర్ అనే యువకుడు వెల్లి రక్తదానం చేయడం జరిగింది యువకుడికి పేషంట్ బంధువులు కృతజ్ఞతలు తెలుపడం జరిగింది

# బీటీ రోడ్డు నిర్మాణం పనులు తక్షణమే చేపట్టాలి

**- బోల్గం నరేందర్ గౌడ్**

ఊరుకొండ మే 17 (తెలంగాణ పత్రిక) మంజూరై పది నెలలు కావోస్తున్న శంకుస్థాపనతో నిర్మాణానికి నోచుకోని బీటీ రోడ్డు పనులు, డి–59 సబ్ కెనాల్ నుండి రాచాలపల్లి గ్రామం వరకు బీటీ రోడ్డు నిర్మాణం పనులు తక్షణమే చేపట్టాలని నిరాహార దీక్ష చేపట్టారు.నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలంలో శనివారం రోజు మాధారం గ్రామం నుండి రాచలపల్లి గ్రామానికి సంబంధించిన 3 కిలోమీటర్ల బీటీ రోడ్డు నిర్మాణం కొరకై నిరాహార దీక్ష శిబిరం ఏర్పాటు చేసిన బీజేపీ సీనియర్ నాయకులు బొల్గం నరేందర్ గౌడ్.మాధారం మరియు గుడిగానిపల్లి గ్రామం మరియు పరిసర ప్రాంత ప్రజలకు ఊరుకోండ మండల ప్రాంతానికి నిత్యం రద్దీగా కొనసాగే ఈ రోడ్డు ను తెలంగాణ రాష్ట్ర ఏర్పడి 11సంవత్సరాలు అయిన ఊరుకొండ మండలం నూతనంగా ఏర్పడి 9 సంవత్సరాలు అయినప్పటికీ గ్రామాలోని ప్రజలు మండలంలోని పలు కార్యాలయాలకు వెళ్లి రహదారిగా ఉన్న రోడ్డుకు ఇబ్బంది కరంగా ఉన్నందున బస్ స్వాకర్యం మరియు ఎలాంటి రహణ సౌకర్యం ప్రజలకు లేకుండా పోయింది.ఈ 3 కిలోమీటర్ల రోడ్డు పనులను గతంలో ఉన్న టీఆర్ఎస్ ప్రభుత్వంలో 10 ఏళ్లు ఎంఎల్ఏ గా మరియు రాష్ట్ర మంత్రివర్గంలో పని చేసిన నాయకుడు ఉన్నపటికీ అప్పుడు నిర్మాణానికి నోచుకోలేదు మరి ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వానికి సిఎం పేషీలో పిర్యాదు చేయగా కూడా ప్రజా ప్రభుత్వం అని చెప్పుకొచ్చి కాంగ్రెస్ ప్రభుత్వంలో కూడా ఈ లింక్ రోడ్డుగా ఉన్న 3 కిలో మీటర్ల బీటీ రోడ్డు నీ పట్టించుకునే నాథుడే లేకుండా పోయారు అని నరేందర్ గౌడ్ తెలిపారు. ప్రభుత్వ యంత్రాంగం తక్షణమే దిగి వచ్చి మాకు ఈ రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభం చేయాలి అని మేము ఈ దీక్ష శిబిరం నుండి డిమాండ్ చేస్తున్నాం



అన్నారు. ఈ కార్యక్రమంలో మాధారం రాచాలపల్లి గుడిగానిపల్లి గ్రామాల ప్రజలు రైతులు నిరాహార దీక్షలో పాల్గొని సంఘీభావం తెలిపారు.

# మాడ్గుల మండలంలో అధ్వానంగా మారిన చంద్రయాన్ పల్లి బీటీ రహదారి...

ఆమనగల్లు మే 17 (తెలంగాణ పత్రిక):ఆమనగల్ మున్సిపాలిటీ పరిధిలోని జంగారెడ్డి పల్లి నుండి చంద్రయాన్ పల్లి బిటి రహదారి పూర్తిగా ధ్వంసమైనది, కంప్యూటర్ యుగంలో మనిషి పోటీపడి మేధాశక్తిని పెంపొంది అంతరిక్షంలో అడుగుపెడుతున్న ఈ రోజుల్లో రవాణా సౌకర్యం లేక మండల వాసులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పాలకులు, అధికారులు రవాణా సౌకర్యం పై శ్రద్ధ చూపకపోవడంతో మారుమూల ప్రాంతాల్లో రహదారులు అద్వానంగా మారాయి. ఆమనగల్ నుండి మాడ్గుల మండలంలోని చంద్రయాన్ పల్లి వరకు ప్రధాన రహదారి ప్రమాదకరంగా ఉన్న రోడ్లపై ప్రైవేటు వాహనాలలో ప్రజలంతా ప్రయాణం కొనసాగిస్తున్నారు. రోడ్డు సౌకర్యం లేకపోవడంతో ఆర్టీసీ బస్సు సేవలు కూడా ప్రజలకు అందడం లేదు. మరోవైపు ఆమనగల్ కేంద్రం నుండి జంగారెడ్డి పల్లి నుండి చంద్రయాన్ పల్లి వెళ్లే బిటి రహదారి కలకొండ సమీపం వరకు దాదాపు 9 కిలోమీటర్ల మేరకు



గుంతల మయంగా ఉండడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతూనే గమ్యస్థానాలను చేరుకుంటున్నారు. గతంలో రవాణా వ్యవస్థ లేక గర్భిణీ స్త్రీలు, బాలింతలు మార్గమధ్యలో చనిపోయిన అనేక సంఘటనలు ఉన్నాయి.అనేక రోడ్డు ప్రమాదాలు బారిన పడి



ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నాయి. ఎప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వెంటనే రోడ్డు మరమ్మతులు పనులు చేయించాలని ఆయా గ్రామస్తులు ప్రజా ప్రతినిధులు , అధికారులను కోరుతున్నారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన యువ నాయకుడు సండ్రుగు శ్రీకాంత్

మెదక్ జిల్లా చేగుంట మండల్ మే 17 (తెలంగాణ పత్రిక)మెదక్ జిల్లా చేగుంట మండలం రుక్మపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త బోయిని మురళి మరణించిన విషయం తెలుసుకున్న సంద్రుగు శ్రీకాంత్ దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు ఆర్థిక సహాయం మరియు 50కేజీ ల బియ్యం అందజేశారు .ఈ కార్యక్రమంలో రుక్మపూర్ గ్రామ అధ్యక్షుడు అంజ గౌడ్,మ్యాకల పరమేష్,అక్కానగారి సాయికుమార్ మ్యాకల నాగయ్య , మ్యాకల స్వామి,చాకలి రమేష్,చిట్టపొరం భిక్ష%శీ%,గజ్జల సాయిలు,సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.



## మానవత్వం మరిచి ఆడశిశువును వదిలించుకున్నారు

సంగారెడ్డి మే 17 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.... సంగారెడ్డి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో 20 రోజుల ఆడ శిశు వును గుర్తుతెలియని వ్యక్తులు శనివారం వదిలి వెళ్లారు. మానవత్వం మరిచి ఆడ శిశువు కేకలు వినిపించడంతో ఆసుపత్రి సిబ్బంది అక్కడికి వెళ్లారు. శిశువుకు సంబంధించిన బంధువుల ఆచూకీ లభించకపోవడంతో శిశు గృహకు తరలించినట్లు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ అనిల్ కుమార్ తెలిపారు. మానవత్వం లేని ఆడవాళ్లు జన్మనివ్వడం మర్చిపోవాలని సూపరిండెంట్ తెలిపారు.



## ఇళ్ల మంజూరు పత్రాల పంపిణీకి సన్నాహాలు

**- ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి**

కరీంనగర్ తెలంగాణ పత్రిక మే 17:మానకొండూర్ నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్ల పథకానికి ఎంపికైన లబ్ధిదారులకు ఇళ్ల మంజూరు పత్రాలు ఇచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నట్టు మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు. ఈ మేరకు శనివారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రారంభించిన ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద తొలి విడుతగా మండలానికో గ్రామాన్ని పైలెట్ గ్రామంగా ఎంపిక చేసి లబ్ధిదారులకు ఇళ్ల మంజూరు పత్రాలు ఇవ్వగా, ఆయా గ్రామాల్లో ఇళ్ల నిర్మాణ పనులు ప్రగతిలో ఉన్నాయని ఎమ్మెల్యే తెలిపారు. పైలట్ గ్రామాలుగా మానకొండూర్ మండలం లో ముంజంపల్లి, శంకరపట్నం మండలంలో ఇప్పలపల్లి, తిమ్మాపూర్ మండలంలో కొత్తపల్లి, గన్నేరువరం మండలంలో గుండ్లపల్లి, బెజ్జంకి మండలంలో వీరాపూర్,ఇల్లంతకుంట మండలంలో సిరికొండ



గ్రామాలు ఎంపికైనట్టు ఆయన వివరించారు. కాగా, పైలట్ గ్రామం మినహా మిగితా గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్లు మంజూరుకు చర్యలు వేగవంతం చేశామని, త్వరలోనే తేదీ ఖరారు చేసి ఇందిరమ్మ ఇళ్లకు ఎంపికైన లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేస్తామని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు.

## రేషన్ దుకాణాల్లో విజిలెన్స్ అధికారుల తనిఖీలు

మెదక్ జిల్లా చేగుంట మండల్ మే 17 (తెలంగాణ పత్రిక) మెదక్ జిల్లా చేగుంట మండల కేంద్రమైన చేగుంట తోపాటు వడియారం గ్రామంలోని రేషన్ దుకాణంలో విజిలెన్స్ ఎన్ ఫోర్స్ మెంట్స్ అధికారుల బృందం తనిఖీలు నిర్వహించి సన్న బియ్యం నాణ్యతను పరిశీలించారు రికార్డు లోని స్టాక్ లెక్కలు దుకాణంలో ఉన్న స్టాక్ తో సరిగా ఉన్నాయా లేదా అని చూశారు ఈ సందర్భంగా డీలర్లు కొన్ని దొడ్డు బియ్యం బస్తాలు వస్తున్నాయని తూకంలో తరుగు వస్తుందని అధికారులకు తెలిపారు గోదాంలో తూకం వేసుకొని నాణ్యమైన బియ్యం పంపిణీ చేయాలని అధికారులకు సూచించారు

## అమర జీవి సుందరయ్య విగ్రహా



**- ఆవిష్కరణ,అమరుల కుటుంబాల ఆత్మీయ సభ ను జయప్రదం చేయండి**
**- దూపటి వెంకటేష్ సిపిఎం మండల కార్యదర్శి,**

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మే 17మహా మనిషి దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత అమరజీవి పుచ్చలపల్లి సుందరయ్య గారి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం మే 19 న భువనగిరి సిపిఎం జిల్లా కార్యాలయం లో జరుగుతుంది.అమరుల కుటుంబాల ఆత్మీయ సభ ను జయప్రదం చేయండి అని సి పి ఎం మండల కార్య దర్శి దూపటి వెంకటేష్ పిలుపునిచ్చారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఉద్యమంలో వసూలు బాసర త్యాగదనులను స్మరించుకుందాం.వారి ఆశయాలకు పునరంకితమై ఎర్ర జెండవెలుగు నీడలో మహా ప్రస్థానాన్ని కొనసాగిద్దాము.ఈ నేపథ్యంలోనే వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట అమరవీరుల కుటుంబాలు,ఉద్యమ రణం లో శత్రు మూకల చేతిలో హత్యకు గురైన వీర యోధుల కుటుంబాలు,సమ కాలీన విప్లవ మార్గంలో జిల్లా,డివిజన్ స్థాయిలో పనిచేస్తూ భౌతికంగా దూరమైన కామ్రేడ్స్ కుటుంబాలతో ఆత్మీయ సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నాము అని అన్నారు.

# రైల్వే హమాలీల సమస్యలు పరిష్కరించాలని దక్షిణమధ్య రైల్వే జిఎం కు కొలగని శ్రీనివాస్ వినతి

కరీంనగర్ టౌన్,మే17(తెలంగాణ పత్రిక) కేంద్ర ప్రభుత్వం అమృత భారత స్టేషన్లో భాగంగా కరీంనగర్ రైల్వే స్టేషన్ లో 26 కోట్ల 60 లక్షల రూపాయల నిధులతో చేపట్టిన అభివృద్ధి , రైల్వే స్టేషన్ ఆధునీకరణ పనులు పూర్తయిన సందర్భంగా, ఈనెల 22వ తేదీన భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వర్చువల్ గా న్యూఢిల్లీ నుండి రైల్వే స్టేషన్ ప్రారంభిస్తున్న నేపథ్యంలో దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ కరీంనగర్ రైల్వే స్టేషన్ నుసందర్శించారు. ఈ సందర్భంగా స్థానిక బిజెపిమాజీ కార్పొరేటర్ కో లగని శ్రీనివాస్ రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్ నుమర్యాదపూర్వకంగా కలిసి, పలు సమస్యలపై వినతి పత్రం సమర్పించారు. ప్రధానంగా రైల్వే హమాలి కార్మిక సంఘం సభ్యుల సమస్యలను జిఎం దృష్టికి కోలగని శ్రీనివాస్ తీసుకువెళ్లారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైల్వే స్టేషన్ ఆధునీకరణ పనులు పూర్తిస్థాయిలో పూర్తయ్యాయని , ఈనెల 22న ప్రధాని మోదీ వర్చువల్ గా ప్రారంభించే అమృత్ భారత రైల్వే స్టేషన్ లలో కరీంనగర్ రైల్వే స్టేషన్ ను కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రారంభిస్తారని తెలిపారు. రైల్వే జీఎం దృష్టికి తీసుకు వెళ్లిన సమస్యలపై సానుకూలంగా స్పందించారని, పరిష్కరించడానికి తగిన కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు కోలగని శ్రీనివాస్ తెలిపారు. ముఖ్యంగా రైల్వే స్టేషన్ వద్ద డ్రైనేజీ సమస్య పరిష్కారం కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కోసం చొరవ తీసుకొని , రెండు కోట్ల నిధులు మంజూరు చేయించి నూతన డ్రైనేజీ నిర్మాణం చేపట్టినందుకు, 35 ఏళ్లుగా పరిష్కారం కానీ డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపెట్టిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కి తీగలగుట్టపల్లి డివిజన్ పక్షాన, చంద్రపూర్ కాలనీ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు చెప్పారు.



# బెల్ట్ షాపులపై చర్యలు తీసుకోవాలి.!

**- గ్రామాలలో విచ్చలవిడిగా బెల్ట్ షాపుల నిర్వహణ..!!**
**- ఎక్సైజ్ అధికారుల పర్యవేక్షణ లోపం.**
**- బెల్ట్ షాపులపై చర్యలు తీసుకోవాలని బీఎస్పీ పార్టీ ఆధ్వర్యంలో ఎక్సైజ్ సిఐకి వినతి.**

హుస్నాబాద్ ప్రతినిధి మే 17 (తెలంగాణ పత్రిక)హుస్నాబాద్ మండలంలోని అన్ని గ్రామాలలో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు నిర్వహిస్తూ అమాయకపు ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని అదేవిధంగా మద్యాన్ని కల్తీ చేస్తూ అమ్ముతున్నారని బిఎస్పి నియోజకవర్గ ఇన్చార్జి వచ్చిమట్ల రవీందర్ గౌడ్ ఆరోపించారు. శనివారం స్థానిక ఎక్సైజ్ కార్యాలయంలో ఎక్సైజ్ సిఐకి బిఎస్పీ పార్టీ తరపున వినతిపత్రం అందించారు.ప్రజల ఆరోగ్యంపై ప్రభుత్వానికి ఏ మాత్రం శ్రద్ధ లేదని , కాంగ్రెస్ పార్టీ తమ మేనిఫెస్టోలో అధికారంలోకి వస్తే బెల్టు షాపులను మూసివేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని,కానీ దానికి విరుద్ధంగా ఉందని ఆయన తెలిపారు హుస్నాబాద్ పట్టణం మరియు మండలంలోని గ్రామాల్లో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నారని,ఎక్సైజ్ శాఖ, బెల్ట్ షాపులను నియంత్రణ చేయకపోవడం వలన 24 గంటలు మద్యం సప్లైజరుగుతుందని అన్నారు. దిని వలన పేద, మధ్యతరగతి కుటుంబాలు మద్యానికి బానిసై ఆర్థికంగా చితికిపోతున్నారని. నిరుద్యోగం,వివిధ కారణాలవల్ల యువత మత్తుకు బానిసలుగా మారుతున్నారని,బెల్ట్ షాపులలో పర్మిట్ రూములలో యువత తప్పుడు ఆలోచనలు చేస్తూ దొంగతనాలు, అత్యాచారాలకు, హత్యలు చేయడానికి వివిధ రకాల పన్నాగాలు చేయడానికి ఇవి ఒక అడ్డగా మారాయని ఆరోపించారు.బెల్ట్ షాపుల వల్ల యువత మద్యం సేవిస్తూ తరచూ ప్రమాదాలకు గురవుతున్నారని అన్నారు. నేరాలు తగ్గాలంటే పోలీస్ మరియు ఎక్సైజ్ శాఖ వెంటనే బెల్టు షాపులను నియంత్రించాలని హుస్నాబాద్ ఎమ్మెల్యే మంత్రి పొన్నం ప్రభాకర్ కు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బిఎస్పీ జిల్లా నాయకులు ఎలగందుల శంకర్, మారపెల్లి సుధాకర్, బిఎస్పి పట్టణ అధ్యక్షులు గొర్ల సాంబరాజు, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.



## రెండవ రోజు కొనసాగిన మామిడి పండ్ల ప్రదర్శన





సంగారెడ్డి మే 17 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.... సంగారెడ్డి పట్టణంలోని ప్రొఫెసర్ జయశంకర్ వల్ల పరిశోధన కేంద్రంలో రెండవ రోజు మామిడిపండ్ల ప్రదర్శన శనివారం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన రైతులు 260 రకాల మామిడి పండ్లను తిలకించారు. జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి, మరియు అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ ఫలపరిశోధన కేంద్రాన్ని సందర్శించి రైతులకు మంచి దిగుబడి వచ్చే పళ్ళ రసాలను పండ్లను సూచించాలని ఆమె తెలుసుకొని సూచించడం జరిగినది ఫలపరిశోధన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త సుచిత్ర, మామిడి పండ్ల రకాల గురించి రైతులకు అవగాహన కల్పించారు. చిన్న చెట్లతో పెద్ద రసాల పనులను సాగు చేయవచ్చు అని ఆమె సూచించారు రైతులందరూ పండ్లను తిలకించి ఏ రకాలు వేస్తే బాగుంటాయని అడిగి తెలుసుకున్నారు.

# నిర్మల్ పట్టణంలోని జిఎన్ఆర్ కాలనీలో వర్షాకాలంలో ఏర్పడే వరద ముప్పును నివారించేందుకు ముందస్తు కార్యాచరణ

**- శాశ్వత పరిష్కార చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ హామీ**

నిర్మల్ జిల్లా:- ప్రతినిధిమే 17 తెలంగాణ పత్రిక నిర్మల్ పట్టణంలోని జిఎన్ఆర్ కాలనీలో వర్షాకాలంలో ఏర్పడే వరద ముప్పును నివారించేందుకు శాశ్వత పరిష్కార చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. శనివారం ఆమె రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి అర్వింద్ కుమార్, విపత్తు నిర్వహణ విభాగం డిప్యూటీ కమాండెంట్ దామోదర్ సింగ్ లతో కలిసి కాలనీలో పర్యటించారు. కాలనీవాసులతో ముఖాముఖీగా మాట్లాడి వరదల వల్ల ఎదుర్కొంటున్న ఇబ్బందుల గురించి వివరంగా అధికారులు తెలుసుకున్నారు. గత కొంతకాలంగా ప్రతి ఏటా వర్షాకాలంలో తీవ్రంగా వరదలు సంభవిస్తున్నాయని, దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని నివాసితులు పేర్కొన్నారు.హౌఅధిక వర్షపాతం కారణంగా వరద ముప్పు తలెత్తుతుందని, పరివాహక ప్రాంతాల్లో నిర్మించిన చెక్డ్యామ్ వల్ల నీటి ప్రవాహం వరదనీరు కాలనిలో చేరుతుందని కలెక్టర్ తెలిపారు. చెక్డ్యామ్ ఎత్తు తగ్గించేందుకు అనుమతులు లభించాయని, తగిన చర్యలు తీసుకుని సమస్యను పరిష్కరిస్తామని హామీ చ్చారు.అనంతరం గతంలో సంభవించిన వరదల ఫోటో ఎగ్జిబిషన్ ద్వారా వాటి తీవ్రతను అధికారులకు వివరించారు.





అంతకుముందు జిల్లా పర్యటన కు వచ్చిన ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కి స్థానిక ఫారెస్ట్ గెస్ట్ హౌస్ లో కలెక్టర్ పూలమొక్క ను అందించి స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, తహసిల్దార్ రాజు, రెవెన్యూ, మున్సిపల్ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బైంసా పట్టణంలో సిసి రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు...

**- శివాలయానికి వెళ్లే మార్గంలో సిసి రోడ్డు నిర్మాణానికి 65 లక్షలు నిధులు మంజూరు చేసిన ప్రభుత్వం**
**- మంజూరు పత్రాన్ని ఆలయ కమిటీ సభ్యులకు అందజేసిన మాజీ ఎమ్మెల్యే పటేల్**

నిర్మల్ జిల్లా బైంసా (లోకేశ్వరం) మే 17 (తెలంగాణ పత్రిక): బైంసా పట్టణంలోని సుద్ద వాగు సమీపంలో గల శివాలయానికి వెళ్లే మార్గంలో సిసి రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వం 65 లక్షల రూపాయల నిధులు మంజూరు చేసిందని మాజీ ఎమ్మెల్యే ముధోల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బోస్లే నారాయణరావు పటేల్ తెలిపారు. శనివారం ఆయన కార్యాలయంలో మంజూరు పత్రాన్ని ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో పట్టణాలు,గ్రామాల అభివృద్ధికి చిత్తశుద్ధితో పనిచేస్తుందని అన్నారు. గతంలో ఆలయ కమిటీ సభ్యుల విన్నపం మేరకు తాను ఆలయ సమీపంలో సిసి రోడ్డు నిర్మాణం కోసం ఆర్ అండ్ బి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని దీంతో స్పందించిన మంత్రి నిధులు విడుదల చేయడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా నిధులు మంజూరు చేసిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి అదేవిధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకు, ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్కకు నియోజకవర్గ ప్రజల తరపున ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు. అనంతరం నిదుల మంజూరుకు కృషి చేసిన నారాయణరావు పటేల్ ను ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బైంసా పట్టణ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శంకర్ చంద్రే, బెజ్జంకి ముత్యం రెడ్డి, మాజీ ఎంపీపీ భోజరాం పటేల్, నాయకులు విట్టల్, సాయినాథ్, నాగేష్, గోపి, అట్టల్ దేవిదాస్ మరియు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## అమెరికా జైలు నుంచి ఖైదీలు పరారీ

అమెరికాలోని న్యూ ఓర్లాన్స్ నగరంలో ఉన్న ఓ జైలు నుంచి అత్యంత చాకచక్యంగా పది మంది ఖైదీలు తప్పించుకున్న ఘటన సంచలనం సృష్టిస్తోంది. వీరిలో కొందరు హంతకులు కూడా ఉండటంతో స్థానికంగా తీవ్ర కలకలం రేగింది. జైలులోని ఓ సెల్లో ఉన్న టాయిలెట్ వెనుక భాగంలో భారీ రంధ్రం చేసి, దాని ద్వారా ఖైదీలు బయటకు వెళ్లినట్లు అధికారులు గుర్తించారు. ఈ ఘటన నిన్న రాత్రి సుమారు ఒంటి గంట సమయంలో జరిగినట్లు తెలుస్తోంది.వివరాల్లోకి వెళితే, న్యూ ఓర్లాన్స్లోని ఓర్లాన్స్ పారిష్

# ఉపాధి హామీ పథకంలో గందరగోళం..





ఉపాధి హామీ పథకంలో గందరగోళం ఫీల్డ్ అసిస్టెంట్ నిర్లక్ష్యం వల్ల వెనక్కి తిరిగిన వెళ్లిన ఉపాధి హామీ కూలీలు వివరాల్లోకి వెళితే వెంకటాపూర్ గ్రామంలో సుమారు 150 మంది కూలీలు ప్రతిరోజు పనిచేయడం జరుగుతుంది ఉదయం 7 గంటలకు వెళ్లి 11 గంటల వరకు పనిచేసుకొని హాజరు కోసం వేచి ఉండాలి హాజరు తీసుకోమని అడగ్గా ఇంకా టైం కాలేదని కాలక్షేపం చేస్తుంది కూలీలను పని దగ్గర్నే ఉంచడం జరుగుతుంది కూలీలుకు ఉదయం నుంచి పని దగ్గర కనీసం మంచినీళ్లు గ్లూకోస్ పౌడర్ లేవు కనీస సౌకర్యాలు లేక ఉపాధి హామీలు కూలీలు ఇబ్బందులు పడుతున్నారు పనిచేసిన పనికి తగిన వేతనం రావడంలేదని కూలీలు ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా పై అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కూలీలు కోరుతున్నారు

# “ ఇందిరమ్మ మోడల్ హౌస్ పరిశీలన”...

**- 15 రోజుల్లోనే ఇందిరమ్మ ఇల్లు రెడీ**
**- షేర్ వెల్ టెక్నాలజీతో ఇంటి నిర్మాణం**

ఎల్లారెడ్డి, మే17(తెలంగాణ పత్రిక):రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ప్రతి మండలానికి ఒక మోడల్ హౌస్ నిర్మాణ ప నులు చేపడుతున్నట్లు హౌసింగ్ పీడీ విజయపాల్ రెడ్డి అన్నారు.శనివారం సదాశివనగర్ మండలంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ మాడల్ హౌస్ ను డివిజన్ సుభాష్,ఎంపీడీఓ సంతోష్ కుమార్ తో కలసి పరిశీలించడం జరిగింది.ఇంటి లోపల డిజైన్, సౌకర్యాలపై అధికారులకు కీలక సూచనలు చేశారు.పనులు గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు.షేర్ వెల్ టెక్నాలజీని ఉపయోగించి ఇటుకలు లేకుండా,కేవలం అల్యూమినియం ఫ్రేమ్ వర్క్ కాంక్రీట్ గోడలతో పక్కా గృహాన్ని లబ్ధిదారులు నిర్మించుకోవచ్చని సూచించారు.సిమెంట్ ఇటుకల అవసరం లేకుండా రూ. 5 లక్షల బడ్జెట్లోనే మోడల్ హౌస్ నిర్మాణం మండల కేంద్రంలో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.



# 19న ప్రజావాణి కార్యక్రమం జిల్లా కలెక్టర్



సంగారెడ్డి 17 మే (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి....... సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో 19వ తేదీన ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం 1.30గంటల వరకు అధికారులు అందుబాటులో ఉంటారని తెలిపారు. ప్రజల సమస్యలు అక్కడికి అక్కడే పరిష్కరించే రా చర్యలు తీసుకుంటారని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# రైతుల సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించిన ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) మే 17:
ఈరోజు నిజామాబాద్ కలెక్టరేట్ నందు వరి కొనుగోలు పై కలెక్టర్ ,డిఎం సివిల్ సప్లై అధికారులు, జిల్లా సిపి సాయి చైతన్య ,మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ దిలీప్ కుమార్ ,వివిధ రైస్ మిల్లుల యజమానులు,సంబంధిత అధికారులతో ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమీక్ష సమావేశంలో వరి కొనుగోలులో జరుగుతున్న జాప్యం, లారీల కొరత, హమాలీల కొరత,రైస్ మిల్లు వద్ద ధాన్యం కలిచేయడం వంటి పలు అంశాలపై మహేష్ కుమార్ గౌడ్ రెండు గంటలు సుదీర్ఘ చర్చ జరిపారు. వెంటనే ఈ సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు.ఆకాల వర్షాల వల్ల తడిసిన ధాన్యం,రైతుల ఇబ్బందులను తెలుసున్న మహేష్ కుమార్ గౌడ్ వెంటనే రైతుల సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచించారు.పారాబాయిల్డ్ రైస్ శాతాన్ని పెంచే విధంగా పౌరసరఫరాల మంత్రి ఉత్తం కుమార్ రెడ్డితో మాట్లాడడం జరిగింది.ఈ కార్యక్రమంలో రైతు కమిషన్ సభ్యులు గడుగు గంగాధర్ , నుడా చైర్మన్ కేశ వేణు పాల్గొన్నారు.

# నెలాఖరున లేదా మొదటి వారంలో మంత్రివర్గ విస్తరణ

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) మే 17:
ఈ నెలాఖరున లేదాజూన్ మొదటి వారంలో మంత్రి వర్గ విస్తరణ ఉండే అవకాశం ఉంటుందని, వివిధ సమీకరణాల కారణంగానే జాప్యం జరుగుతోందని పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. నగరంలో శనివారం ఆయన పర్యటించి పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా పలు హాట్ కామెంట్స్ చేశారు. ఈనెల 26 లేదా 27 తేదీల్లో పీసీసీ కార్యవర్గం ఖరారయ్యే అవకాశం ఉందని తెలిపారు. మహిళా కాంగ్రెస్ ఆందోళన సాధారణమైందేనని, కాంగ్రెస్ లో మహిళలకు ఉన్నంత ప్రాధాన్యత మరే పార్టీల్లో లేదన్నారు. మంత్రులందరూ కలిసే ఉన్నారని, కొందరు కావాలనే తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యలను వక్రీకరించారని, సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేసిన వారిపై సైబర్ క్రైమ్ కు ఫిర్యాదు చేస్తామన్నారు. సోషల్ మీడియాలో అసత్య ప్రచారాన్ని అరికట్టేందుకు మధ్యప్రదేశ్ తరహా విధానాన్ని అమలు చేస్తామని పేర్కొన్నారు. బీఆర్ఎస్ లో మూడు ముక్కలాట నడుస్తోందని

# ఉద్యమాలే ఊపిరిగా... పోరాటమే ప్రాణంగా సిపిఐ ప్రయాణం

## - సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ వ్యాఖ్య

గరిడేపల్లి: మే17 (తెలంగాణ పత్రిక) ప్రజా ఉద్యమాలే ఊపిరిగా... ప్రజా పోరాటాలే ప్రాణంగా గత వంద సంవత్సరాలుగా సిపిఐ ప్రయాణిస్తుందని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ అన్నారు.సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల సిపిఐ మహాసభ గానుగబండ గ్రామంలో జరిగిన సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ... ఓట్లు సీట్లతో సంబంధం లేకుండా, ప్రజా సమస్యలే అజెండాగా నిత్యం ప్రజల మధ్య నిలబడి పోరాడే పార్టీ సిపిఐ అని, శ్రమకు తగ్గ ఫలితం దక్కాలని దున్నేవాడికి భూమి దక్కాలని శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా బడుగు బలహీన వర్గాలను ఏకం చేసి ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి నాయకత్వం వహించినపార్టీ సిపిఐ అని ఆయన సగర్వంగా ప్రకటించారు. సూర్యాపేట జిల్లా సిపిఐ కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. గరిడేపల్లి మండలంలో ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పట్ల ఎప్పటికప్పుడు సిపిఐ పార్టీ స్పందించి పోరాటలు చేయడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యంగా రైతానికి గిట్టుబాటు ధర కోసం, ఎరువులు విత్తనాలు సబ్సిడీ కొరకు చివరి భూములకు సాగునీరు అందించేందుకు సిపిఐ పార్టీ చేస్తున్న పోరాటం ప్రశంసనీయమని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇళ్లలో రాజకీయ జోక్యం లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి అందించాలని, ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్



పార్టీ ఇచ్చిన అన్ని హామీలను చిత్తశుద్ధితో అమలు చేయాలని ఆయన కోరారు. మహాసభకు త్రిపురం సుధాకర్ రెడ్డి, పోటు పూర్ణ చంద్రరావు, అధ్యక్షత వహించగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు, సిపిఐ రాష్ట్రసమితి సభ్యులు యల్లావుల రాములు,బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధనుంజయ నాయుడు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మండవ వెంకటేశ్వర్లు, గుండు వెంకటేశ్వర్లు, కడియాల అప్పయ్య, కుందూరు వెంకటరెడ్డి, పంగ గోవింద్ ప్రజా నాట్యమండలి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, గోపనబోయిన వెంకటేశ్వర్లు,యడ్ల అంజన్ రెడ్డి అమరారపు పున్నయ్య, రేమిడాల రాజు, బిళ్ల కనకయ్య తదితరులు



పాల్గొన్నారు.

# శోభాయమానంగా శ్రీవారి వసంతోత్సవం...




## - అంగరంగ వైభవంగా జరిగిన శ్రీ వేంకటేశ్వర స్వామి వారి నిత్య కళ్యాణోత్సవం

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మే 17అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రాతః కాలంలో అర్చక స్వాములు సుప్రభాత సేవను విశేషంగా నిర్వహించడం జరిగింది.సుప్రభాతసేవ అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు, ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువుతీరినట్టి గోపృష్ట దర్శనాన్ని చేయించడం జరిగింది.5:45 నిమిషాలకు శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో సువర్ణ బిందె తీర్థమును బంగారుబావి నుండి తీసుకువచ్చారు.ఉదయం 6 గంటలకు అలంకార ప్రియుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి అర్చక స్వాములు మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య సుగంధ భరితమైన పుష్పమాలలతో తోమాల సేవను నయన మనోహరంగా నిర్వహించారు.ఉదయం 7 గంటలకు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో



శోభాయమానంగా అలంకరించి సహస్ర నామార్చన సేవను ఘనంగా నిర్వహించారు.ఉదయం స్వర్ణగిరి క్షేత్రంలో లోక కళ్యాణం కోసం అర్చక స్వాములు శ్రీ సుదర్శన నారసింహ హవనంను నిర్వహించారు.స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్యక్షేత్రం లో శ్రీ అష్టలక్ష్మి మండపంలో శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పంచామృతములు,పసుపు,సుగంధ ద్రవ్యాలతో వేదమంత్రోచ్చారణలతో వసంతోత్సవ సేవను శోభాయ మానంగా నిర్వహించడం జరిగింది. అనంతరం అర్చక స్వాములు కర్పూర మంగళహారతులు సమర్పించారు.ఉదయం 10:30 లకు విశ్వేశ్వరుడైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి మరియు సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి అర్చక స్వాములు స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు.భక్తులు శ్రీ స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని తిలకించి ఆనంద పరవశులైనారు.ప్రతిరోజు స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న



ప్రసాద వితరణలో భాగంగా ఈరోజు సుమారు 5000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు.సాయంత్రం 6:30 కు ఆదిమధ్యాంతరహితుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య శ్రీ స్వామివారి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు.తిరువీధి ఉత్సవ సేవ అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు.అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో శ్రీ స్వామివారిని అర్చించి కర్పూర మంగళహారతులు సమర్పించారు.భక్తులు నయనానందకరంగా శ్రీవారినీ దర్శించుకున్నారు.స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో శనివారం సందర్భంగా జల నారాయణ స్వామి వారికి మంగళహారతులు సమర్పించారు.స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు.

# కడెం పరివాహక ప్రాంతాల్లో ముంపు నివారణకు చర్యలు చేపడతాం

## - కడెం ప్రాజెక్టును పరిశీలించిన ప్రభుత్వ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి అర్వింద్ కుమార్, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.

నిర్మల్ జిల్లా :- ప్రతినిధిమే 17 తెలంగాణ పత్రికకడెం నది పరివాహక ప్రాంతాలు ముంపునకు గురికాకుండా అవసరమైన పటిష్ట చర్యలు చేపడతామని రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి అర్వింద్ కుమార్ అన్నారు. శనివారం జిల్లా పర్యటనలో భాగంగా ఆయన కడెం ప్రాజెక్టును సందర్శించి, గేట్ల పనితీరు, వరద నియంత్రణ ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సందర్భంగా ఎన్ డి ఆర్ ఎఫ్ డిప్యూటీ కమాండర్ దామోదర్ సింగ్, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తో కలిసి ప్రాజెక్టు వద్ద జరిగిన విస్తృత సమీక్షలో ప్రత్యేక కార్యదర్శి పాల్గొన్నారు. గతంలో ప్రాజెక్టులో నీటి మట్టం పెరిగిన సమయంలో గేట్లు ఎత్తే ప్రక్రియలో లోపాలు తలెత్తిన నేపథ్యంలో ప్రమాదకర పరిస్థితులు ఏర్పడినట్టు జిల్లా కలెక్టర్ వివరించారు. దీనిపై స్పందించిన అర్వింద్ కుమార్, అలాంటి పరిస్థితులు




పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కడెం, దస్తురాబాద్ మండలాల్లో వరద ముప్పుకు గురయ్యే 10 నుంచి 12 గ్రామాల్లో మెరుగైన అలారం వ్యవస్థ ఏర్పాటు చేస్తామని తెలిపారు. వర్షాలు అధికంగా కురిసినప్పుడు వరద నీటిని సమర్థవంతంగా నియంత్రించేందుకు నీటిపారుదల శాఖ ప్రత్యేక కార్యచరణ సిద్ధం చేయాలని సూచించారు. అనంతరం



ప్రాజెక్టు నిర్వహణ తీరును పరిశీలించిన ప్రత్యేక కార్యదర్శి ఇంజనీరింగ్ అధికారులకు పలు కీలక సూచనలు చేశారు.ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, ఆర్డీవో రత్న కళ్యాణి, ఎస్ ఈ రవీందర్, ఈఈ విట్టల్, తహసిల్దార్లు ప్రభాకర్, సర్పరాజ్, ఎం పి డి ఓ అరుణ, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులే సమాజ నిర్మాతలు: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.



నిర్మల్ జిల్లా:- ప్రతినిధి మే 17 తెలంగాణ పత్రికఉపాధ్యాయులే సమాజ నిర్మాణానికి మూలస్తంభాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. పట్టణంలోని నారాయణ ఒలంపియాడ్ పాఠశాలలో శనివారం నుంచి ప్రారంభమైన ఐదు రోజులపాటు ఉపాధ్యాయుల శిక్షణ తరగతుల్లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి ఉపాధ్యాయుడు ఉత్తమ బోధకుడిగా ఎదిగితేనే విద్యార్థులు విజేతలుగా మారగలరన్నారు. బోధనా నైపుణ్యాలు మెరుగుపడితే పఠన, లెక్కింపు, విశ్లేషణాత్మక ఆలోచనా సామర్థ్యాలు విద్యార్థుల్లో పెరుగుతాయన్నారు. పాఠశాల దశ నుండే విద్యార్థుల్లో లక్ష్య నిర్ధారణ అలవాటు చేయాలని, మారుతున్న కాలానికి



అనుగుణంగా నూతన బోధన పద్ధతులను అవలంబించాలన్నారు. ఉపాధ్యాయులు నిరంతరం కొత్త విషయాలు నేర్చుకుంటూ విద్యార్థులకు ఉత్తమ విద్య అందించాలని సూచించారు. ఐదు రోజుల శిక్షణ తరగతులను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ విద్యాశాఖ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డీఈఓ పి. రామారావు, విద్యాశాఖ అధికారులు వి. నర్సయ్య, లింబాద్రి, జిల్లా ఉపాధ్యాయ శిక్షణ నిపుణులు, తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవం



## - సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్సంగారెడ్డి కాంసెన్సీ

(తెలంగాణ పత్రిక) మే 17సదాశివపేట మండల పరిధిలోని వెంకటాపూర్ గ్రామంలోవెంకటేశ్వర స్వామి కళ్యాణంలో పాల్గొనడం సంతోషంగా ఉందని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అన్నారు... సదాశివపేట మండలం వెంకటాపూర్ గ్రామంలో వేంకటాచల దివ్యక్షేత్రంలో బ్రహ్మోత్సవాల్లో సంగారెడ్డి ఎమ్మెల్యే



చింతా ప్రభాకర్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు...ఆలయ ఆవరణంలో నిర్వహిస్తున్న శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణంలో పాల్గొన్నారు... స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు...అనంతరం ఆలయ అర్చకులు ప్రత్యేక ఆశీర్వచనం చేసి ప్రసాదం అందజేసారు...అందరి సహకారంతో ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పేర్కొన్నారు... స్వామి వారి ఆశీస్సులు అందరిపై ఉండాలని కోరారు... కార్యక్రమంలో శివరాజ్ పాటిల్, చింతా గోపాల్, కోడూరు ఆంజనేయులు, నాగేష్ ,నరేష్, ఆలయ కమిటీ సభ్యులు ఉన్నారు...